జన్మదిన సంచిక

# ఐక్యఉపాధ్యా

...టి 4 ★ సంచిక 1 జనవరి,





## సజీవసమాధి

అయ్యో విద్యాబిల్లా !
అప్పుడే అయిందా నీకు చీటీచెల్లు?
దెబ్బై లక్షలు ఖర్చుబెట్టి
జనం సొమ్ము జలసాచేసి
ఏదో తవ్వి తలకెత్తుతారని

చాతకాల్లా ఎదురుచూసిన
వేలాది టీచర్ల ఆశలు
అదిగో అంతిమయాత్ర చేస్తున్నాయ్

సజీవసమాధి చే...
ఈ పాలకులు...
వీళ్ళస్వార్...
చావుదె...

# 1978 సంవత్సర క్యాలెండర్

కూర్పు : శ్రీమక్కెన కోటయ్య, గుడ్లూరు. ఎం. ఎస్. రంగాచార్యులు. పొన్నమం
ఎ. వి. సుబ్బారావు, వాకపల్లి, ఏ. సత్యనారాయణ, పొ లంక.

| [illegible] | ఫి | మా | ఏ | మే | జూన్ | తారీఖులు | | | | | జులై | ఆ | సె | అ | [illegible] |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఆ | బు | బు | శ | సో | గు | 1 | 8 | 15 | 22 | 29 | శ | మం | శు | ఆ | బు |
| సో | గు | గు | ఆ* | మం | శు* | 2 | 9 | 16 | 23 | 30 | ఆ | బు | శ* | సో | గు |
| ం* | శు | శు* | సో | బు | శ | 3 | 10 | 17 | 24 | 31 | సో* | గు* | ఆ | మం* | శు |
| బు | శ | శ | మం | గు | ఆ | 4 | 11 | 18 | 25 | | మం | శు | సో | బు | శ |
| ు | ఆ | ఆ | బు | శు | సో | 5 | 12 | 19 | 26 | | బు | శ | మం | గు | [illegible] |
| శు | సో | సో | గు | శ | మం | 6 | 13 | 20 | 27 | | గు | ఆ | బు | శు | సో |
| శ | మం* | మం | శు | ఆ | బు | 7 | 14 | 21 | 28 | | శు | సో | గు | శ | మం |

ముగియును.

## 1978 - ప్రభుత్వ సెలవులు

గి
సంక్రాంతి
కనుమ
పబ్లిక్ దినం
మహాశివరాత్రి
గుడ్ ఫ్రైడే

16 ఆగస్టు స్వాతంత్ర్య దినం
25 ఆగస్టు కృష్ణ జయంతి
5 సెప్టెంబరు రంజాన్
2 అక్టోబరు గాంధి జయంతి
6 అక్టోబరు వినాయక చవితి
10 11 అక్టోబరు దసరా

30 అక్టోబరు నరక చతుర్దశి
34 అక్టోబరు దీపావళి
1 నవంబరు ఆంధ్రప్రదేశ్ అ
13 నవంబరు వైకుంఠ ఏకాదశి
11 డిశంబరు మొహరం
25 డిశంబరు క్రిస్టమస్

## పాఠకుల అభిప్రాయాలు

విఅయినాసరే విద్యాబోధనకుచెందిన వివిధవిషయాలు
కలో ప్రచురిస్తే అన్ని విధాలా ఉపయోగిస్తుంది.

— యం. రంగారెడ్డి. వోల్కంపల్లి.

ముఖచిత్రం, సంపాదకీయం, ఇతర వ్యాసాలు,
పెంచాయి.

— సి. పాండురంగారావు, అడ్డూరు.

ప్రతిబింబమైన మనపత్రికలో 'గైడ్స్'
కోరుతున్నాను.

— టి. కృష్ణారెడ్డి, మా ల.

గ్రంథంగా వెలువరచాలని కోరుతున్నాను.

— టి. సోమేశ్వరశర్మ, హై

సర్వాంగసుందరంగా పత్రిక రూపురేఖలుదిద్దుతూ, ఆదరాభిమానాన్ని చూరగొంటున్నందుకు సంపాదక వ
నూతన వత్సర శుభాకాంక్షలు.

— యం. యస్. రంగా

వివిధ శీర్షికలతో, జి ఓ లతో, అధికారుల బె
జదవక అందరి మన్ననలు పొందుతున్న పత్రికకు నా
దినోత్సవ సందర్భమున నా శుభాకాంక్షలు.

— యన్. సీతారామయ్య, ఆత్మకూరు, ప్రక

డిశంబరు సంచికలో విజ్ఞానవీధి శీర్షిక ఉపయు
ఉంది. ఇటువంటి శాస్త్రవిషయాన్ని తరచు ప్రచురిస్తూ వ
మూడుపూలు ఆరుకాయలుగా వర్థిల్లాలని నా ఆకాంక్ష

— వి. రమేష్‌బాబు,

శీర్షికలు కొన్ని రావటంలేదు. ప్రశ్నోత్తరాలు
యిచ్చుచున్నారు. మరింత వివరాలలో మొదటివారం

1UV01A133

...YA UPADHYAYA
...e Subscription 116-00
...arly „ 10-00
...le Copy 1-00
Ikya Upadhyaya
Akulavari Street,
Vijayawada-2

# ఐక్య ఉపాధ్యాయ

సంపాదక వర్గం.
మైనేని వెంకటరత్నం
(ప్రధాన సంపాదకుడు)
నాదెళ్ళ సీతారామాచారి
కోడూరు నారాయణరావు
అప్పారి వెంకటస్వామి
మోతుకూరు నరహరి

సంపుటి 4 జనవరి 1978 129 సంచిక 1

## మన పత్రిక

మనపత్రికకు మూడు వసంతాలు నిండి, నాల్గవ వత్సరంలో అడుగుపెట్టింది. బాల్యంలోనే ప్రౌఢత్వాన్ని అలవరచుకుని ఉపాధ్యాయ పాఠకుల ఆదరాభిమానాల్ని పొందింది. ఉన్న ...శాల మేరకు పత్రిక వాయిదా పడకుండా నెలనెలా ...చేతికి వెళ్తూ ఉద్యమకర దీపికగా వెలుగొందింది.

ప్రతి సందర్భంలోనూ సమ శీల ఉద్యమానికి సరయిన ...గా కోర్కెలకు అద్దంపట్టి పోరాటాలకు దివిటీ చూపింది. ...ల పరిష్కారానికి మార్గం జూపి విజయులకు జేజేలు ...డి.

అన్యాయం, అవినీతి, అధికార దురహంకారాలను రచ్చ ...బట్టబయలు చేసింది. అందుకు అడ్డునిలవాలనే వారు కోర్టు కూడా భంగపడ్డారు.

సందర్భానుసారంగా తీర్చిదిద్దిన సంపాదకీయాలు 'ఐక్య... ఆవశ్యకత, నిర్బంధ డిపాజిట్ పథకం రద్దు, ... టార్గెట్లు, ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి పెంపుదల, ...ధికుల రక్షణ మొదలుగునవి పత్రిక ఆశయాలకు ...నూ రూపొందించాయి.

...ఫోరంలో పరస్పర విమర్శలు కూడదని నిర్ణయం జరిగినా ...నుంచి అనేకులు బురద చల్లటానికి ప్రయత్నించినపుడు ...త వైఖరి-సక్రమ విధానం' ద్వారా సమైక్య ఉద్యమ ...స్వరూపాలు చాటి దానికి అక్షరాలా కట్టుబడి ఉన్న ... మనదే!

ఖమ్మంలో వైభవోన్నతంగా జరిగిన యు. టి. యఫ్ ...రు మహాసభలకు అద్దంపట్టి, స్వయంగా చూడనివారికి ... అట్టి అనుభూతి కల్గించి శాశ్వతత్వాన్ని కల్పించింది ...క.

...వకాశవాద విధానాలకు ఆలవాలమైన నేటి రోజుల్లో ...క్యాల యెడ సూత్రబద్ధ వైఖరికి కట్టుబడి మేరుపర్వతంలా ...ంది మనపత్రిక.

ఉపాధ్యాయులు తమ సమస్యలకు మాత్రమే పరిమిత ...రని సమాజాన్ని ఆందోళన పరుస్తున్న లోపభూయిష్ఠమైన ...త విద్యావిధానం స్థానే శాస్త్రీయ నూతన ప్రత్యామ్నాయ ...ర్గాన్ని ప్రజలముందు, ప్రభుత్వం ముందుపెట్టి సాంఘిక ...కర్తవ్యాన్ని ప్రదీప్తం చేసింది మనపత్రిక.

## సంపాదకీయం

పదునైన శీర్షికలు, పసందైన వ్యాఖ్యలు, ఆధునికమైన వివిధ సాహిత్య ప్రక్రియలద్వారా పాఠకుల్ని అలరించి పెంపొందిస్తున్నది మనపత్రిక.

పాలకవర్గ నగ్నస్వరూపాన్ని, విద్యావ్యవస్థ నిస్సహాయతను, అధ్యాపకవర్గ అసంతృప్తిని కార్టూనుల ద్వారా వెలికి తెచ్చి నిత్యనూతనంగా వెలుగొందుతున్నది మనపత్రిక

ఇదంతా సాధ్యపడింది అమూల్యమైన పాఠకుల ఆదరాభిమానాలవల్లనే!

అమోఘమైన కార్యకర్తల త్యాగాలవల్లనే!

అందుకు వారందరికి అవనత వదనంతో అంజలి ఘటిస్తున్నది మనపత్రికా పుత్రిక.

ఉన్నలోపాల్ని సరిజేసుకొని మరిన్ని వన్నెచిన్నెల్ని కూర్చుకొని ఉపాధ్యాయ వర్గానికి మరింత సేవచేయటానికి జన్మదినోత్సవ సందర్భంలో ప్రతిన చేస్తూ అందరికి అభివందనాలు తెల్పుకొనుచున్నాము.

## ఓ పత్రికా పుత్రికా!

శ్రీ కె. శేషంరాజు, ఖమ్మంజిల్లా

ఒక వైపున శ్లేషాలల
మొకవైపున వంచనలు, ఒక వైపుగసన్
తిరమక తంత్రాలకటా!
సుందరమైనట్టి దాం జొన్నవుపుత్రీ!

కేరళ మహారాష్ట్ర యు.పి. మొదలగు రాష్ట్రాల ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమ న్యాయమైన కోర్కెలకై సాగిస్తున్న పోరాటాలకు మా మద్దతును, సంఘీభావాన్ని తెల్పుతున్నాము. వారి కోర్కెల పట్ల రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల వైఖరికి మా నిరసన తెల్పుతున్నాము.

ఎ. పి. యు. టి. యఫ్.

## ఫిబ్రవరి 13న ధర్నా జయప్రదం చేయండి !

### ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్

అతులవారిపీఠ, విజయవాడ-2

### గౌరవనీయ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారికి

# ధర్నా నోటీసు

అయ్యా,

ఉపాధ్యాయులకు లోగడ ప్రభుత్వము యిచ్చిన అనేక హామీలు అమలు జరుపకపోవుట, విద్యారంగంపై అదనపు భారమును మోపుట, లోగడగల కొన్ని సౌకర్యములు రద్దు చేయుట, ప్రభుత్వోద్యోగులకు ఉన్న సౌకర్యములు స్థానిక సంస్థల మరియు ఎయిడెడ్ ఉపాధ్యాయులకు లేకపోవుట ఉత్తర్వుల మేరకైనా మేనేజిమెంట్లు సమస్యలు పరిష్కరించలేకపోవుట వలన ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు.

వాటిని పరిష్కరింపజేసుకోవాలని లోగడ తీర్మానములు రాయబారములు మహావిజ్ఞాపన పత్రములు కోర్కెలకార్డులు మొదలగు కార్యక్రమములు చేపట్టినా ప్రభుత్వము వాటిని పరిష్కరించియుండలేదు. ఈ క్రింద పేర్కొన్న సమస్యలు వెంటనే పరిష్కరింపకోరుచున్నాము లేనిచో దశలవారి ప్రత్యక్ష చర్యల కార్యక్రమము చేపట్టవలసి యుండునని తమకు తెల్ప కోరుచున్నాము

సమస్యలు ఫిబ్రవరి 10వ తేదీలోగా పరిష్కారంకానిచో ప్రథమ దశా కార్యక్రమంగా అన్ని జిల్లా కలెక్టరు కార్యాలయముల ముందు 13-2-78 తేదీన ధర్నా కార్యక్రమము చేపట్టుదుమని తెల్పుకొనుచున్నాము.

### పరిష్కరింపవలసిన సమస్యలు

1. ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ప్రతినెల మొదటి తేదీకి రెగ్యులరుగా జీతములు చెల్లించుటకు తగుచర్యలు గైకొనాలి.

2 ఉపాధ్యాయుల రిటైర్మెంటు వయసు 60 సంవత్సరాలుగా పెంపుదల చేయాలి.

3 ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి ఇటీవల పెంచిన దానిని వెంటనే తగ్గిస్తూ, ప్రాథమిక పాఠశాలలలో 1:20 గాను ఉన్నత పాఠశాలలలో 1:30 గాను ఏకోపాధ్యాయ పాఠశాలలలో 1:10 గాను ఉండునట్లు ఉత్తర్వులు యివ్వాలి.

4 నిర్బంధంగా రిటైరు చేసిన ఉద్యోగులందరి వెంటనే తిరిగి ఉద్యోగాలు యివ్వాలి.

5. 1968 పూర్వపు ఎరియర్సు వెంటనే విడుదలచేసి, ఉపాధ్యాయులకు బట్వాడా చేయించాలి.

6. అన్ట్రయిండు ఉపాధ్యాయులందరికి పూర్తిజీతములపై ట్రయినింగు అవకాశములు కల్పించాలి.

7. అన్ని కేడరు ఉపాధ్యాయులకు సెలక్షన్ గ్రేడు అమలు జరుపుతూ 1974 అతర్వాత రావలసిన పోస్టులు విడుదల చేయాలి.

8. గ్రామప్రాంతాలలో పనిచేయుచున్న అందరు ఉపాధ్యాయులకు ఇంటిఅద్దె రూరల్ అలవెన్సు యివ్వాలి. పట్టణము నకు 8 కి. మీ. దూరములో పనిచేయువారందరికి ఇంటి అద్దె, సి. ఎ. యివ్వాలి.

9 రిటైయిరయిన ఉపాధ్యాయులకు పెన్షన్ సకాలములో చెల్లించాలి. పెంచినడి ఎ ఇవ్వాలి. మినిమం పెన్షన్ రూ. 100/-గా నిర్ణయించి అమలు జరపాలి.

10 1969నుండి లిబరలైజ్డు పెన్షన్ అమలు జరిపించ కోరుచున్నాము.

11. ఇన్సర్వీసు ఉపాధ్యాయుల నందరిని అప్ గ్రేడుచేసి క్రాస్ కేటగిరీ పద్ధతిపై ప్రమోషనులు ఇప్పించ కోరుచున్నాము.

12. అదనపు ఇంక్రిమెంట్లు, అదనపు యింక్రిమెంట్లు అను సూత్రము అన్ని కేడరు ఉపాధ్యాయులకు అమలు జరపాలి.

13. నాన్ డి యన్ సి ఉపాధ్యాయులకు నియామకపు తేదీనుండి సర్వీసు రెగ్యులరైజేషన్ చేయించ గోరుచున్నాము.

14 ఉద్యోగుల పిల్లల విద్యా సౌకర్యములు ఆదాయ పరిమితి పదివేలకు పెంచాలి. లోగడ పెంచిన ఆరువేల సౌకర్యం అందరికి వర్తింపజేయాలి.

15. తెలంగాణాలో రు. 42-74 స్కేలులో పనిచేయుచున్న ఉపాధ్యాయులందరికి హైపవర్ కమిటీ సిఫార్సుల ప్రకారం రు 54-98 1/2కు ప్రమోషన్సు యిచ్చి జీతం నిర్ణయించాలి.

16. ప్రధానోపాధ్యాయులను, కాలేజి ప్రిన్సిపాల్సును, నాన్ వెకేషన్ డిపార్టుమెంటుగా గుర్తించి ఆ సౌకర్యాలను కల్పించాలి.

17. 10సంవత్సరముల నుండి గ్రేడు 1 పి. ఇ. టి లుగా పనిచేయుచున్న వారిని గ్రేడు 1గా ప్రమోటు చేయాలి

18. ఎయిడెడ్ మేనేజిమెంటు, స్థానిక సంస్థల నుండి పాఠశాలలను తప్పించి కొఠారి సూచించిన చట్టబద్ధమైనవిద్యా బోర్డులకు అప్పగించాలి.

19. ప్రభుత్వ ఉద్యోగులకున్న అనేక సౌకర్యములు ఉపాధ్యాయులకు లేవు పి యఫ్ లోనులులో వ్యత్యాసము గలదు ఎయిడెడ్ ఉపాధ్యాయులకు కుటుంబ క్షేమనిధికం, 1968 కోడిఫికేషన్, స్థానిక సంస్థల ఉపాధ్యాయులకు వాడదగు అడ్వాన్సు సెలవుపెన్షన్ కలపు జీతం, మెడికలు అలవెన్సులు, విద్యాకన్సెషనులు, పెన్షనుకు 25 సంవత్సరాల సర్వీసు 30గా పరిగణన మొదలగు వర్తింపజేయుటలేదు సదరు అన్ని ఉత్తర్వులు ప్రభుత్వోద్యోగులవలె అందరు ఉపాధ్యాయులకు వర్తింపజేయాలి.

20. జూనియర్ కాలేజి లెక్చరర్సు సర్వీసు క్రమబద్ధం చేయుట, వారికి యు జి సి స్కేలు అమలు జరుపుట, డిగ్రీ కాలేజిలెక్చరర్సు ప్రమోషన్సులో వారికి ప్రిఫరెన్సునిచ్చుట, సెకండరీ స్టాఫును ప్రభుత్వసర్వీసులోనికి విలీనము చేసుకొనుట మొదలగువాటికి వెంటనే ఉత్తర్వులు యివ్వాలి.

21 జిల్లాపరిషత్తు, జిల్లా విద్యాశాఖాధికారి, సమితి, మునిసిపల్ మొదలగు ప్రభుత్వ కార్యాలయములలో జి.వోలు వున్నా సమస్యలు పరిష్కరించుటలో విపరీత కాలయాపన జరుగుచున్నది. వెంటనే సమస్యల పరిష్కారమునకు తగు చర్యలు గైకొనాలని కోరుతున్నాము భవదీయులు,

మకాం, విజయవాడ కె. నారాయణరావు, అధ్యక్షులు

తేది : 15-1-78 ఎ. వెంకటస్వామి, ప్రధానకార్యదర్శి

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్

# కవితలు గేయాలు!

## జీ( - )తాల రోజు

శ్రీ డి. రతన్‌బాబు, కూనవరం

(భలే మంచిరోజు... లాగా)

భలే మంచిరోజు... పసందైన రోజు
జీతాలు వచ్చే ఫస్టు రోజు
ఆ... ఆ... జీతాలు వచ్చే ఫస్టురోజు!
అప్పులోళ్ళు అడిగిన రోజు
ఇంటివాడు ఇమ్మను రోజు
పాలవాడు తెమ్మన్న రోజు
పాతబాకీ దారులంతా
భూతాలై నిల్చిన రోజు ॥భలే॥
చుట్టాలు చేరిన రోజు
అర్ధాంగి అలిగిన రోజు
పంకులేమి లేని రోజు
కొట్టువాడు ఇవ్వని రోజు
అప్పులోళ్ళ అండదాటి
దొడ్డిదారి నడిచిన రోజు ॥భలే॥

## ఒక ప్రశ్న

శ్రీ యస్. ఆర్. దమ్మాలపాటి

ఉన్నతమైనది... ఉపాధ్యాయవృత్తి!
కాని ...
నవ్వటానికి శక్తి
రోజూ గడిచే భుక్తి
లేదంటే రక్తి
కలిసొస్తుందా యీ వృత్తి?

## పయనం

శ్రీ బి. సత్యనారాయణమూర్తి, రంగంపేట.

నీవూ... నేనూ... కలిసి మనం
అవుదాం అంటాము ఘనం... ఘనం!
అచంచల ఆత్మస్థైర్యం
సడలని దృఢ సంకల్పం
నీలో నాలో నిండుగా నిల్పుకొని
కష్టాల కారణ్యాల దాటి
నష్టాల అగడులు అతిక్రమించి
కలిసి సాధిద్దాం ప్రగతి... దినం దినం
స్వార్థపు భావాల జడత్వం నీలో నాలో నిల్చివున్నంతవరకు
సాటి సోదరుణ్ణి మనస్వార్థానికి
బలిచేస్తూ వున్నంతవరకు
లేదు మనకు ప్రగతి!
లేదు మనకు సుగతి!

## కక్ష - శిక్ష

(కథానిక)

—శ్రీ గుజ్జుల లక్ష్మారెడ్డి, కల్వకుర్తి

పగబట్టిన త్రాచు తనతోక తానె కొరుక్కుంటుందట!
అడ్డువచ్చిన గడ్డిపోచనల్లా కాటేస్తుందట!

— బిల్ క్లర్క్ భుజంగం సరిగ్గా అలాగే అయింది.

'ఆఫ్టరాల్ ... ఓ పంతులు ... ఓ బడిపంతులు .. తన మీద పిటీషన్ పెడతాడా?

లంచమిస్తే తప్ప బిల్స్ పాస్ కావంటాడా?

దొంగసంతకం చేసి ఫెస్టివల్ లోన్ కాజేశానంటాడా?

ఎంత గుండె ధైర్యం?

ఇంతవరకు ఏ ఆఫీసులో తన కెదురు లేదు.

తాను నందంటే నంది ... పందంటే పంది.

మాజీ సమితి ప్రెసిడెంటు తనకు వేలువిడిచిన మేనమామ.

పదవి పోయినా ఇప్పటికీ ఆయనదే ప్రభ

ఆయన అండ చూసుకొనేనట ... ఈ మాల్ ప్రాక్టీసు .. ఈ ఫ్రాడ్

పిల్లిలా ఉండేవాడికి ఎంతదమ్ములు వచ్చాయ్?

వీడికి తోడు ఈ పంతం మొకటి?

నిన్నగాక మొన్న పుట్టిందో లేదో ... మాటిమాటికి ఆఫీసుకు రావటం ... ఇంక్రిమెంట్స్ శాంక్షన్ కావటం లేదని... ఎరియర్ బిల్స్ పాస్ కాలేదని... శాంక్షన్‌లో గోల్‌మాల్ జరుగుతుందనీ... పిటీషను మీద పిటీషను!

చూస్తాను... వీణ్ణి... వీడి పనిని! హనుమంతుడి ముందా కుప్పిగంతులు?

ఒరేయ్... రాముడయ్య పంతులూ! నామీదే పిటీషన్ పెడతావ్‌రా!

చూపిస్తాను తడాఖా!
నిన్ను... నిన్ను... తొక్కిపారేస్తాను...! నొక్కిపారేస్తాను! తుక్కు తుక్కు చేస్తాను!

—కసిపోగ పటపట పళ్ళునూరేడు భుజంగం

ఆ ఆవేశంలో తన పెదవిని తానే కొరుక్కున్నాడు.

చురుక్కుమనేసరికి గాటుదగ్గర వ్రేలితో తడిమి చూసుకొన్నాడు

చూస్తే నెత్తురు... కసి నెత్తురు!

పెదవిపోటు ఎక్కువైనకొద్దీ క్రమంగా ఆవేశం తగ్గింది... ఆలోచన రేగింది.

జరిగిందంతా బుర్రలో గిర్రున తిరిగింది.

• • •

భుజంగం మొదట్లో మామూలు క్లర్కు.

చకచకా జాలీగా హుషారుగా తనపని తాను చేసుకు

పోయేవాడు.

సిన్సియర్ అని పేరుకూడా వచ్చింది.

రెండు నెలలు గడిచేసరికి కొన్ని ఘటనలు ఎదురైనాయ్ అతనికి.

ఎవరెవళ్ళోవచ్చి ఏవేవో ఆశలుచూపే వాళ్ళు.

తనుగాక పోతే... తనపై అధికారుల్తో పనులుచెయించుకు పోయే వాళ్ళు.

తను ప్యాస్ చేసినా కొన్నిబిల్లులు తిరిగి వచ్చేవి.... రిమార్కుల్తో.

రికమెండేషన్‌తో అలస్యంగావచ్చిన బిల్లులు ముందుగా ప్యాస్ చేయాల్సి వచ్చేది.

'ఇంత నిక్కచ్చి అయితే ఎలా బతుకుతావ్ నాయనా?' అంటూ తోటివాళ్ళు చెవుల కొరికేవాళ్ళు. మామూళ్ళు తీసుకోమని ప్రోత్సహించేవాళ్ళు! నువ్వొక్కడివే పవిత్రంగా వుంటే సరిపోతుందా అని ఎద్దేవా చేసేవాళ్ళు. లొంగని వాడికింద జమ కట్టేవాళ్ళు. క్రమంగా అవసరపడిలో తానూ పడ్డాడు.

పెరుగుతున్న సంసారం... అవసరాలు... దానికి ప్రోద్బల పరిచినయ్.

పరిపాలనా విషవలయంలో తానూ ఓ అంచు అయ్యాడు

నెత్తురు రుచిమరిగినపులి అంతటితో ఊరుకోంటుందా?

మళ్ళీ మళ్ళీ తాగాలని ప్రయత్నిస్తుంది.

భుజంగం పని అంతే అయ్యింది.

ఆ సందర్భంలో పరిచయమయ్యాడు గురవులు.

'ఏం గురూ!' ... అంటూ అందర్నీ పలకరిస్తూంటాడు.

అతనక్కడ ఉపాధ్యాయ సంఘ నాయకుడట!

పనలకోసం వొచ్చేవాడు ఆఫీసుకు.

హైరానే అతని తాత్పర్యం.

ఫీఫీ .. ఫీఫీ ... అని వేషం

వాళ్ళకి బిల్లకి తిప్పేవాడు తను.

క్రమంగా గాఢ మైత్రి కుదిరింది తమ మధ్య.

ఆఫీసు తరపున తాను ... పంతుళ్ళ తరపున అతనూ.

ఏ అడ్డూ లేకుండా సాగింది తమ వ్యాపారం మొన్న మొన్నటిదాకా గట్టుచప్పుడు గాకుండా పనులన్నీ జరిగి పోయేవి దొంగసంతకాలు చేసి స్పెషల్ లోన్స్ వాడుకోవటం అతనే అలవాటు చేశాడు. లగ్గాలు పెరిగే సరికి తడుకూ డబ్బు అడుగడుగునా అవసర మయ్యేది.

సంతకం అనుకరించటంలో అతనకు మించిన వాడు లేడు.

ఓ సారి చూస్తే చాలు అచ్చు గుద్దినట్టుదించేవాడు దాన్ని.

అబ్బ .. ఎంత 'అర్టు!' మెచ్చుకొనేవాడు గురవులు. రకరకాల సంతకాలు తెచ్చి చూపేవాడు ప్రతిపదక్కి ఎడ్వాన్సులోన్స్ పెట్టించేవాడు. వాటిల్లోనూ ఫిఫ్టీ .. ఫిఫ్టీ

ఇలా వుండగా ఓ ప్రళయం వచ్చిపడింది.

యు.టి.యఫ్. అట... కొత్తసంఘం మొలకెత్తింది.

ఓ గుంపు వెంటేసుకొస్తారు...అ ప్రెసిడెంటూ...సెక్రటరీ

పంతుళ్ళ బాధలన్నీ ఏకరువు పెడతారు.

ఫలానా తేదీలోగా పూర్తవ్వాలని డిమేండ్ చేస్తారు.

చెయ్యకపోతే ధర్నాలట ... రిలేనిరాహారదీక్షలట ... ఘోరావోలట ... సమ్మెలట ... నానాగొడవా చేస్తారు.

తమ సంగతులన్నిటినీ వాళ్ళే రచ్చకెక్కించారు.

ప్రశాంతంగా వుండే ఆఫీసను యుద్ధరంగం చేస్తున్నారు.

పంతుళ్ళంతా వాళ్ళచుట్టూ చేరుతున్నారు.

దానికితోడు కొత్తమేనేజర్... బి.డి.ఓ లు వచ్చారు.

రాఘవయ్య పంతులు ఇటీషన్ అధికారుల చేతికివచ్చింది.. సంఘంద్వారా.

మేనేజర్ తననుపిల్చినానామాటలూఅన్నాడు. ఆఫీసును బదనామ్ తెస్తున్నావన్నాడు. ఈ ఫోర్జరీ లేమిటని పరాయించాడు ... సంఘం వాళ్ళకు ఒడు.

తనకు తల కొట్టేసినట్టయింది.

అవమానాన్ని లోలోపల గరళం లామింగి ఊరుకున్నాడు.

ఇదివరకు పంతుళ్ళు చేతులు గట్టుకొని తన ముందు నిల్చొనే వారు.

ఇప్పుడు సమానస్థాయిలో ఆఫీసర్ల ముందే కూర్చొంటు న్నారు...

తనకు ముద్దాయిలా నిలబెడుతున్నారు.

ఏమిటీ మార్పు?

— జరిగిందంతా గురుకువచ్చి .. మాటా మాటి గురువులు ఇంటికి బయల్దేరేడు . . ఉపదేశం కోసం.

ఇద్దరూ అర్ధరాత్రిదాకా గుసగుసలాడేరు.

మెలికలన్నీ తమ చేతిలోనే .. తమ ఆఫీసులోనే.

"చూస్తాను ... ఈ రాఘవయ్య ఎత్తుల్ని ... సంఘం ఎలా రక్షిస్తుందో" — సమయం కోసం ఎదురుచూస్తూ కూర్చొన్నాడు ... బల్లిలా.

♦ ♦ ♦ ♦

అంతలో నేటిపితీ జి ఓ సదలింపు వచ్చింది. బదిలీలు చేయాల్సి వచ్చింది.

ఇదే సమయమనుకొన్నాడు భుజంగం.

ఓ లింకు పెట్టించి ... రాఘవయ్య పంతుల్ని పుట్ బాల్ లా ఒక్క తన్ను తన్నించాడు .. అంతదూరంలోకి ... మారుమూల పల్లెటూరికి.

కక్షతీరినంతకు ఆరాత్రి గాఢంగా నిద్రపట్టింది భుజంగానికి.

ప్రొద్దుకులేచి కాఫీ సిప్ చేస్తూ ఫ్రెష్‌గా కూర్చొన్నాడు.

అంతలో చెమటలు తుడ్చుకొంటూ వచ్చి గెత్తకొచ్చాడు గురవులు.

'ఏమి తేమిటి?' అన్నాడు అతని ఆందోళన చూసి భుజంగం.

'నాకు తెలిసిచావలేదు ముందు తెలిస్తే ఆ ఊరి పేరు చెప్పేవాణ్ణి కాదు. రాఘవయ్యపంతులు బదిలీ అయి దెక్కడికో తెలుసా? వాళ్ళ స్వంత ఊరికి! ... భూములూ పుట్టా ... ఇల్లూ వాకిలీ ఉన్న ఊరికి!

అంతేముంది నోరు తెరిచాడు భుజంగం ... తమ ప్లాను తమకే ఎదిరికొట్టినందుకు.

---

రాజోలులో : చిరకాల అపరిష్కృత సమస్యలు

పరిష్కరించాలని సమితిలో గల యు.టి.యఫ్. ఎ పి టి యఫ్. ఐక్య కార్యాచరణ సమితిగా ఏర్పడి ఊరేగింపుగా వెళ్ళి 21-12-77 న సమితి ఆఫీసు ముందు ధర్నా చేశారు జిల్లాలో వివిధ సంఘాల నాయకులు విచ్చేసి తమ సంఘీభావం తెలియజేశారు.



## జాతి వైతాళికులుగా లాటిన్ అమెరికా ఉపాధ్యాయుల ఉద్యమ పురోగతి

లాటిన్ అమెరికా దేశాల సామాజిక పురోగమనంలో ఉపాధ్యాయులు తమ ఉద్యమం ద్వారా గణనీయమైన పాత్ర వహించారు; వహిస్తున్నారు. అయితే ఆ దేశాలలో ఉపాధ్యాయులలో పలువురు రాజకీయ రహితమైన వైఖరిని ప్రదర్శించుతుండటం వల్ల పీడనకు గురి అవుతూనే వున్నారు. విద్యా సంస్థల యాజమాన్యాల పెత్తనంతోపాటు, మార్పుకు విముఖులయిన ప్రజాభిప్రాయం కిందకూడా వారు అణగారిపోతున్నారు. కార్మిక వర్గంలోని మిగతా విభాగాలతో సంఘీభావ పూర్వకమైన మైత్రీ సంబంధాల నేర్పరచుకొనేందుకు ఉపాధ్యాయులు, విద్యారంగంలో పనిచేస్తున్న ఇతరులు సంసిద్ధం కాకపోవడం కూడా ఉద్యమ పురోగతికి ప్రతిబంధకంగా వున్నది.

అయినప్పటికి మొత్తం మీద లాటిన్ అమెరికా దేశాల ఉపాధ్యాయ ఉద్యమం పురోగమిస్తూనే వుంది. దేశాల ఎల్లలు దాటి మొత్తం లాటిన్ అమెరికా ఖండంలోని ఉపాధ్యాయులంతా ఒకే వేదికపై సమీకృతమయ్యారు. ప్రజాస్వామ్యం అంతరించినా, ప్రజాస్వామ్య వ్యవస్థ సంక్షోభంలో పడినా కష్టజీవుల హక్కులకు ప్రమాదం ఏర్పడుతుందనే గుర్తింపు లాటిన్ అమెరికా దేశాల ఉపాధ్యాయులలో అంతకంతకూ అధికమవుతోంది.

విద్యా వ్యవస్థ నిర్వహణ వేరు వేరు సంస్థల అధీనంలో వున్న దేశాలలో ఉపాధ్యాయ ఉద్యమ పురోగతి మందకొడిగా వుంది.

లాటిన్ అమెరికాలో మొట్టమొదటి ఉపాధ్యాయుల సమ్మె 19 2లో బ్యూనస్, అయిర్స్ వంటి చోట్ల జరిగింది. ఆ తర్వాత 1918లో చిలీలో రెండవ సమ్మె జరిగింది. ఆ తరుపూర్వము ఉపాధ్యాయుల మైత్రీ సంఘాలు మాత్రమే వుండేవి. ఉపాధ్యాయులలో ట్రేడ్ యూనియన్ చైతన్యం పెంపొందనారంభించడంతో 1922లో చిలీలో ట్రేడ్ యూనియన్ స్వభావం కలిగిన ఉపాధ్యాయ సంఘం ఏర్పడింది.

1930 తర్వాత లాటిన్ అమెరికా దేశాలలో విద్యాభివృద్ధి విషయంలో ఉపాధ్యాయులు, కార్మిక సంఘాలవారు చరిత్రాత్మక కృషి సాగించారు. పలు దేశాలలో ప్రజా విశ్వవిద్యాలయాలను నెలకొల్పారు. చిలీ పెరూ, ఉరుగ్వే, ఈక్వెడార్, క్యూబా, కోస్టారికాలలో అలాంటి విశ్వవిద్యాలయాలు విద్యావ్యాప్తి విషయంలో సామాన్య ప్రజల చైతన్యాన్ని పెంపొందించడం విషయంలో అపూర్వమైన విజయాలు సాధించాయి.

ద్వితీయ ప్రపంచ యుద్ధంలో ఫాసిజం పరాజయం పొందటంతో లాటిన్ అమెరికా దేశాలలో సాంస్కృతిక, విద్యా రంగాలలో పురోగతికి అనుకూల పరిస్థితులేర్పడ్డాయి.

ఆర్థిక, సాంకేతిక రంగాలలో సంభవించిన పరిణామాల ఫలితంగా నిపుణులయిన పనివారి అవసరం పెరిగింది. దానితో ఆయా దేశాల పాలకులు నిర్బంధ విద్య ప్రవేశపెట్టుటవంటి కొన్ని చర్యలు తీసుకోవటం తప్పనిసరయింది. ప్రాథమిక విద్యకు గాక తర్వాత చదువుకు సంబంధించిన వివిధ తరహాల విద్యా బోధనకు ఏర్పాట్లు చేయవలసివచ్చింది.

1918లో అర్జెంటీనాలో వున్నత విద్యా సంస్థల విద్యార్థులు విద్యా సంస్కరణల కోసం ప్రారంభించిన ఉద్యమం లాటిన్ అమెరికా దేశాలన్నిటికీ దావానలంలాగా వ్యాపించింది. అక్టోబరు మహా విప్లవ ప్రభావం వల్ల లాటిన్ అమెరికాలో సామాజిక వ్యవస్థ కుదుపుకు గురయింది.

ఆయా దేశాలు వలస పాలన నుండి బయటపడి స్వదేశీ ప్రభుత్వాలు నెలకొన్న తర్వాత అభివృద్ధి నిరోధక చట్టాలను వ్యతిరేకించే ధోరణులు పెరిగాయి. ప్రజలను మేల్కొలపటంలో ఆయా దేశాల మేధావులు గణనీయమైన కృషిచేశారు. అభివృద్ధి నిరోధక ధోరణులకు వ్యతిరేకంగా నిలిచి ఎన్నో కష్టాల నెదుర్కొనటానికి పలువురు ఉపాధ్యాయులు ధైర్యంగా ముందుకొచ్చారు. వలస పాలన కాలంలో లాటిన్ అమెరికాలోని ఇతర దేశాలలోనూ ఉన్నత విద్యనైన మాత్రమే దృష్టిలో వుంచుకొని ప్రోత్సహించేవారు. ప్రాథమిక విద్య విషయంలో శ్రద్ధ తీసుకోవటం జరిగేదికాదు.

లాటిన్ అమెరికాలో మొట్టమొదటి యూనివర్శిటీ 1538లో శాంటో డొమింగోలో నెలకొల్పబడింది. ఆ తర్వాత 1551లో మెక్సికో యూనివర్శిటీ ఏర్పడటం. 1624లో బొలీవియాలో, 1676లో గ్వాటెమాలా 1725లో వెనిజులా, 1728లో హవానా, 1769లో ఈక్వెడర్ యూనివర్శిటీలు నెలకొన్నాయి. అయినా, దేశ ప్రజలలో అత్యల్ప సంఖ్యాకులకు మాత్రమే విద్య లభించేది. చెప్పే చదువులో మతబోధన పాలు కూడా వుండేది.

ఏ దేశంలోనైనా భౌతిక పురోభివృద్ధి ప్రజాజీవన ప్రమాణాలు పెంపొందించడం మీద విద్యా సాంస్కృతిక వికాసం కూడా ఆధారపడి వుంటుందనేది నిర్వివాదాంశం. అంతేగాక ఆర్థికాభివృద్ధితో నిమిత్తం లేకుండా సాంస్కృతిక అభివృద్ధి చరిత్రను అవగాహన చేసుకోజాలం

20వ శతాబ్దంలో ఆయా దేశాలలో సంభవించిన ఆర్థిక పరిణామాల కనుగుణంగానే, విద్యారంగంలోనూ మార్పులు సంభవించాయి. మారిన పద్ధతులలో సమాజపురోగతికి దోహదపడటంలో తమవంతు పాత్రలనిర్వహించుతూ లాటిన్ అమెరికా దేశాల ఉపాధ్యాయులు అనేక ఆటంకాలను అధిగమిస్తూ తమ ఉద్యమాల్ని నిర్మించుకుంటూ సమాజానికి వైతాళికులుగా గర్వకారణమైన పాత్ర నిర్వహిస్తున్నారు.

---

ప్రకాశం జిల్లా ఉలవపాడు సమితిలోను, మహబూబ్ నగర్ జిల్లా అచ్చంపేట సమితిలోను, వరంగల్ జిల్లా శాఖ ఆధ్వర్యాన వరంగల్లులోను వర్ధంతి సభలు జరిపి చెన్నుపాటి ఆశయసాధనకు పునరంకితం కావటానికి ప్రతిన బూనేరు.

# అమరజీవి చెన్నుపాటి వర్ధంతి సభలు

రాష్ట్ర కార్యాలయంలో : డిసెంబరు 9న విజయవాడ, రాష్ట్ర కార్యాలయంలో శ్రీ చెన్నుపాటి లక్ష్మయ్య 9వ వర్ధంతి సభ శ్రీ కె. నారాయణరావు అధ్యక్షతన జరిగింది. మొదట చెన్నుపాటి చిత్రపటానికి శ్రీ పి వి సుబ్బరాజు పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అధ్యక్షులు మాట్లాడుతూ 'చెన్నుపాటి ఆశయాల్ని సాధించడానికి విశాలైక్యత ప్రాతిపదికగా, పీడితోపాధ్యాయుల ఆశాజ్యోతిగా యు. టి. యఫ్ వర్ధిల్లుతున్న విషయం వివరించారు.

శ్రీ మోటూరు హనుమంతరావు (కార్యదర్శి, సి.పి యం) సభను ప్రారంభిస్తూ 'ఆంధ్రలో ఆదర్శవంతమైన ఉపాధ్యాయ ఉద్యమాన్ని నిర్మించి, అనేక పోరాటాలు నడిపి, ఎన్నో హక్కుల్ని సాధించి, ఉత్తమ ప్రజా సేవకుడిగా, సమతావాదిగా, శ్రీ లక్ష్మయ్య పంతులు కృషి చేశారని, ఉద్యమం కోసం ఆరోగ్యాన్ని కూడా లెక్కచేయకుండా పీడితోపాధ్యాయుల తరఫున నిలబడి పోరాడేవని, ఆయన నెలకొల్పిన ఆదర్శ మార్గంలో యు.టి.యఫ్. అచిరకాలంలో అద్వితీయ శక్తిగా రూపొందిందని' వివరించి జోహార్లు సమర్పించారు.

పిదప వివిధ ప్రజా సంఘాలకు చెందిన శ్రీ యుతులు పర్సా సత్యనారాయణ. ఎ. శ్రీమన్నారాయణ, ఎం. సూర్యావతి, రాజేంద్రప్రసాద్, దివాకర్, ఎం ఉదయంగార్లు చెన్నుపాటి విశిష్టతను వివరించి, ఉద్యమ నిర్మాణంలో ఆయన నెలకొల్పిన సుసాంప్రదాయాల్ని కొనియాడారు.

తరువాత శ్రీ ఎ వెంకటస్వామి మాట్లాడుతూ "చెన్నుపాటి కార్యకర్తలయెడ, నిర్మాణం యెడ అవలంభించిన పద్ధతులు పత్రికను, శాసనమండలి సభ్యత్వాన్ని ఉద్యమాభివృద్ధికి ఎలా వినియోగించిందీ చెప్పి, యు.టి.యఫ్ 30 వేల సభ్యత్వంతో, 6 వేల పత్రిక చందాలతో ఆంధ్రప్రదేశ్‌లో బలమైన శక్తిగా రూపొందుతున్న వివరాల్ని అందించి, అతిత్వరలో చెన్నుపాటి స్మారకభవన నిర్మాణం కూడా పూర్తికాగలదని వివరించి, సమావేశంలో పాల్గొన్న వారందరికి అభివందనలు తెల్పారు.

## కృష్ణా జిల్లాలో యు. టి. యఫ్. ఉద్యమానికి సమధిక ప్రోత్సాహం

### చెన్నుపాటి వర్ధంతి సందర్భాన సెకండరీ కార్యకర్తల దీక్షాస్వీకరణం

జిల్లా యు టి.యఫ్. శాఖ ఆధ్వర్యాన 7-1-78 న ఇంటుపల్లిలో జరిగిన వర్ధంతి సభకు జిల్లా నలుమూలల నుండి వచ్చిన పలువురు సెకండరీ కార్యకర్తలు ప్రత్యేక సమావేశం జరిపి యు.టి.యఫ్. ఉద్యమాన్ని సెకండరీ రంగంలో వ్యాపింపజేయటానికి కృతదీక్ష వహించారు. దీనితో ఐక్య ఉద్యమం నూతన మలుపుకు తిరిగి జిల్లా అంతటా వ్యాపించే ఉత్సాహకర పరిస్థితి ఏర్పడింది.

చెన్నుపాటి వర్ధంతిసభకు స్థానిక హైస్కూలు హెడ్మాష్టరు శ్రీ యస్. సత్యనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీ మైనేని సభను ప్రారంభిస్తూ చెన్నుపాటి ఆదర్శాలను అమలు జరగటానికి జరుగుతున్న కృషిని వివరించారు. తొలుత జిల్లా యు టి యఫ్ కార్యదర్శి ఉపన్యాసకుల్ని వేదికపైకి ఆహ్వానించారు.

సభలో యు.టి.యఫ్ అధ్యక్షులు శ్రీ కె నారాయణరావు, ఉపాధ్యక్షులు శ్రీ యన్ సీతారామాంజనేయులు, శ్రీ యస్. వెంకటేశ్వరరావు (హెడ్మాష్టర్, వెల్దిపాడు), శ్రీ వై. వెంకటేశ్వరరావు (మొగల్రాజపురం, ఇన్‌ఛార్జి హెడ్మాష్టరు), శ్రీ సి హెచ్. సుబ్బారావు (హిందీ పండిట్, పెదపారుపూడి), శ్రీ కె. సుబ్బారావు (రిటైర్డ్ టీచర్, ఇంటుపల్లి), శ్రీ యం. కోటేశ్వరరావు (సూరికొండ, జడ్ పి. హైస్కూలు) జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ యన్. రామకోటేశ్వరరావు చెన్నుపాటి ఆశయాల కనుగుణంగా ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవలసిన అవసరాన్ని వివరించారు.

అధ్యక్షులు మాట్లాడుతూ అమరజీవి అడుగు జాడల్లో నడుస్తున్న యు టి యఫ్ కృషి ప్రశంసించి, ఐక్య ఉద్యమానికి సెకండరీ స్కూళ్ళ ఉపాధ్యాయులందరు మద్దతునిచ్చి మరింత ముందుకు తీసుకుపోవాలని ఉద్బోధించారు. సభలో చెన్నుపాటి కృషిని ప్రశంసిస్తూ శ్రీ యన్. ఎ. అరన్ (కైకలూరు సమితి) శ్రీ యన్. రామకోటేశ్వరరావుగార్లు పద్యాలు చదివి ఉత్తేజపరిచారు.

ఈసభలో జిల్లాలోని విజయవాడ, గన్నవరం, ఉయ్యూరు, కైకలూరు, మండవల్లి, గుడివాడ, నూజివీడు విస్సన్నపేట. కంకిపాడు నందిగామలకు చెందిన సెకండరీ ఎలిమెంటరీ పాఠశాలల ఉపాధ్యాయులు 125 మంది పాల్గొన్నారు. వారిలో 60మంది సెకండరీ రంగానికి చెందినవారు ఇందుపల్లి టీచర్ల సహకారంతో ఉయ్యూరు సమితిశాఖవారు అతిధులకు ఉచిత భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. శ్రీ కె. జనార్ధనరావుగారి వందన సమర్పణతో సభ దిగ్విజయంగా ముగిసింది.

ఆ తర్వాత 12-1-77న విజయవాడలో జరిగిన సెకండరీ కార్యకర్తల సభలో జిల్లాఅంతటా పర్యటించి సభ్యత్వ క్యాంపెయిన్ దిగ్విజయం చేయటానికి నిర్ణయాలు తీసుకొన్నారు.

## రాష్ట్రమంతటా పలుచోట్ల వర్ధంతి సభలు

యు టి.యఫ్. పిలుపునందుకొని రాష్ట్రమంతటా జిల్లా, పట్టణ, సమితి శాఖల ఆధ్వర్యాన యీ క్రింది సెంటర్లలో వర్ధంతి సభలు జరిగాయి.

తూ గో. జిల్లాలో ముమ్మిడివరం, జగ్గంపేట, కోరుకొండ (కొత్తపల్లి, గోకవరం, నెల్లిపూడి సెంటర్లు) వి గన్నవరం, పత్తిపాడు, జగపతినగరం, రాజానగరం సమితుల్లో రాజమండ్రి పట్టణంలోను, సామర్లకోట సెంటర్‌లోను ఆయా శాఖల ఆధ్వర్యాన వర్ధంతి సభలు జరిగాయి.

గుంటూరుజిల్లాలో రాజుపాలెంలోను అమృతలూరు, తెనాలి, ఈమని సమితిశాఖల ఆధ్వర్యాన జంపని, చిలువూరు, అమృతలూరు, పెదరావూరు, కొల్లూరు, తెనాలి సెంటర్లలో వర్ధంతి సభలు జరిగాయి.

ప గో. జిల్లాలో పెనుగొండ, గణపవరం, ఆకివీడు సమితులలో వర్ధంతి సభలు జరిగాయి. (మిగతా 6వ పేజీలో)

మధుర పాలిక్స్
texcom
టెక్స్‌కాం టెక్స్‌టైల్స్

Phone :
77053 p. p.

అథరైజ్‌డ్ డీలరు ;

# వస్త్రసుందరి

కాశేశ్వరరావు రోడ్డు, గవర్నరు పేట, విజయవాడ-520 002.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

## సదవకాశము :

వాణిజ్య సంస్థలకు యూనిఫారాలు ప్రత్యేక తగ్గింపు ధరలకు లభించును.
మిల్లువారిచే సేల్సు అవార్డు పొందిన సంస్థ వస్త్రసుందరి.
ప్రభుత్వ ఇతర ఉద్యోగులకు మాసిక ధరల ప్రకారం వాయిదాలపద్ధతిన చెల్లించుసౌకర్యములు కల్పించబడును.
ఈ అవకాశము అందరూ వినియోగించుకొన ప్రార్థన
అన్నిరకముల మిల్లు చేనేత వస్త్రములు సరసమైన ధరలకు లభించును.

విధేయులు, **వస్త్రసుందరి** (Award winner)

---

*Subscribe*

## CHINESE PERIODICALS

at Reduced rate (Nov. 77-Jan. 15 1978)
Get a NICE 1978 CALENDAR from Peking

**CHINA RECONSTRUCTS**
(An illustrated monthly in English)
1 yr. : 7-50 3 yrs. : 15-00

**CHINA PICTORIAL**
(Monthly in Eng; Hindi, Urdu, Chinese, etc.)
1 yr. : 10-00 3 yrs. : 20-00

**CHINESE LITERATURE**
(Monthly in English)
1 yr. : 10-00 3 yrs. : 20-00

**CHINESE MEDICAL JOURNAL**
(Bi-Monthly in English)
1 yr. : 67-20 3 yrs. : 134-40

**CHINA'S FOREIGN TRADE**
(Quarterly in English)
1 yr. : 12-80 3 yrs. : 25-60

Subscriber will get thir copies from Peking

## NAVAYUGA BOOK HOUSE

SULTAN BAZAR, HYDERABAD
Phone : 50076

Phone : 7669 7. Res. 76243

## SREE VENKATESWARA AUTO & GENERAL ENTERPRISES

PRAKASAM ROAD, GOVERNORPET

VIJAYAWADA-520 002

Specialists In :
PERKINNS, AMBASSADOR, FIAT, PLYMOUTH, WILLYS JEEP & GENERAL SPARES

# ప్రశ్నోత్తరాలు

**శ్రీ పి. శ్రీనివాసరావు, కనపర్తి, నెల్లూరుజిల్లా.**

ప్రశ్న : నేను తేది 16-9-1952న ఒక ఎయిడెడ్ స్కూలు సర్వీసులో చేరిన సెకండరీగ్రేడ్ టీచరును ఆ పాఠశాలను తే 22-10-1956న ప్రభుత్వం స్వాధీన పర్చుకొని నెల్లూరుజిల్లా బోర్డుకు అప్పగించింది. నెల్లూరుజిల్లా పరిషత్ వారు సెకెండ్ గ్రేడ్ ప్రమోషన కొరకు తయారు చేసిన సీనియారిటీ లిష్టులో నేను ఎయిడెడ్ స్కూలు సర్వీసులో చేరిన తే 16-9-52ను వదలివేసి, ఆపాఠశాలనుస్వాధీనముచేసుకొన్న తే22-10-1956ను మాత్రమే పరిగణనలోనికి తీసుకొన్నట్లుగా నమోదు చేసియున్నారు. ఇది ప్రభుత్వ ఉత్తరువులకు అనుగుణ్యమైన చర్యయేనా ? నా మొత్తము సర్వీసును పరిగణనలోనికి తీసుకొనుటకు అవకాశమిచ్చు ప్రభుత్వ ఉత్తర్వువును తెలియ జేయుండి

జవాబు: కాదు ప్రభుత్వ ఉత్తరువు మేరకు మీకు ఎయిడెడ్ స్కూలులోయున్న మొత్తము సర్వీసును అనగా తే 16-9-1952 నుండి మీ సర్వీసు పరిగణనలోనికి తీసుకొని ఆ తేదీని మీ సీనియారిటీ లిష్టులో నమోదు చేయవలసియుంది. ప్రభుత్వ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు మెమొరాండం నెం. 1353 - హెచ్ 2-68-13 ఎడ్యుకేషన్ తే 5-5-70లో తే 26-12-1967 హైకోర్టు తీర్పు ఆధారముతో 'for drawing a common seniority for teachers in special schools and ordinary schools the special Elementary school teachers may be allowed to count for weightage their entire service under private management if there is a adequate proof of it' అని జారీ చేసిన ఆదేశమును పరిశీలించండి.

ప్రశ్న :- సర్వీసులోనున్న గ్రేడు II హిందీ పండితులు (అన్‌ట్రెయిండు) 1976 - 77 లో పండితశిక్షణకు వెళ్ళియుండి, వారి స్థానములో వేరొకరిని నియమించకయుండిన ఆట్టివారు శిక్షణా కాలమునకు పూర్తి జీతము గ్రాంటు చేయవచ్చునా ?

జవాబు : అవును గ్రాంటు చేయవచ్చును. జి.ఓ.ఎం.ఎస్. నెం.1110 ఎడ్యుకేషన్ (బి)డిపార్టుమెంటు తే13-12-1976లోని ఆఖరు పేరాలో "The Director of school Education is however requested to issue necessary instructions to the concerned for payment of salaries to the inservice teachers (Untrained) who are now under going traing during the academic year (re) 1976-77 subject to the condition that no substitutes are appoented in then places during the period if their training" అని జారీచేసిన ఆదేశమును పరిశీలించండి.

**శ్రీ బి. నాగేశ్వరరావు, బయ్యవరం, గుంటూరుజిల్లా.**

ప్రశ్న : సెకండరీగ్రేడు టీచరైననేను తే 1-8-69 న హయ్యరు గ్రేడు పోస్టులో టీచరుగా నియమించబడితిని. తే 12-8-71 న ఆ పోస్టు సెకండరీ గ్రేడు చేయబడినది. తే 1-8-69నుండి ఆపోస్టు అప్‌గ్రేడు చేయబడుటకు వీలున్నదా? వివరముగా తెలియజేయండి.

జవాబు : అవును వీలున్నది. ప్రదేశ్ ప్రభుత్వమెమో నెం. 3170 హెచ్. 1/71-1 తే 12-10-1971 ద్వారా మార్పు చేయబడిన వివరణ మేరకు సెకండరీ టీచరు, హైయ్యరు గ్రేడ్ పోస్టులో పోస్టుచేయబడినప్పటినుండి లేక ఆపోస్టులో పనిచేస్తూన్నప్పటినుండి ఆ పోస్టును సెకండరీ గ్రేడు పోస్టుగా అప్‌గ్రేడు చేయబడవలెనను ఆదేశము ప్రభుత్వ ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు మెమోరాండం నెం. 271 హెచ్ 1/72-4 తే 24-5-1972లో వుంది. పరిశీలించండి.

**శ్రీ బి. వీరరాఘవయ్య, బొల్లంపల్లి, యం. నగర్ జిల్లా**

ప్రశ్న నేను ఇ.జి.బి.టి. మరియు హిందీ విద్వాన్ అర్హతలు కలిగివున్నాను. గ్రేడు I పండిట్‌గా ప్రమోషను పొందు అర్హత వుందా ?

జవాబు : ఉంది. ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్ రూల్సు 74 (5) లో "Vidwan title in Hindi of the University of Madras", మరియు "Secondary grade Teacher Training Higher Elementary grade Teachers Training Qualification in respect of Higer Middle Schools" అని నమోదుచేయబడిన అర్హతమేరకు మీరు గ్రేడ్ I పండిట్‌గా ప్రమోషను పొందు అర్హత కలిగియున్నారు.

**శ్రీ కొప్పోలు రామారావు, నలదలపూరు, ప్రకాశంజిల్లా.**

ప్రశ్న : నేను 1970-71 విద్యా సంవత్సరములో ఒక ఎయిడెడ్ హైస్కూలులో గ్రేడు I తెలుగు పండిట్‌గా పని చేసితిని. 1971 సం॥ ఏప్రిల్ 12నుండి జరిగిన 53రోజుల సమ్మెలో పాల్గొంటిని. పాఠశాల తెరచిన రోజున పనిలోనికి తిని (12-6-71 సాయంకాలం సర్వీసునుండి టెర్మినేట్ చేసిరి) నేను ఆ పాఠశాలలో తిరిగి పనిచేయకుండుటవలన నాకు 'లీవునాట్‌డ్యూటు' అవకాశం లేకపోయినది. ఎరండు లీవులేదుగదా ! ఈ స్థితిలో జి.ఓ యం.యస్.నెం. 984 ఎడ్యుకేషన్ తే 26-5-72 ప్రకారం నాకు 12-4-71 నుండి 28-4-71 వరకును 'లాస్ ఆఫ్ పే' జేసి వేసవి శలవుల జీతమునకు నాకు అర్హతగలదని కొందరు లేదని కొందరు అనుచున్నారు. మీ అభిప్రాయమును తెలియపర్చండి.

జవాబు : జి. ఓ. యం. యస్. నెం. 984 ఎడ్యుకేషన్ తే 26-5-1972లో తే 12-4-1971 నుండి 28-4-1977 వరకును వెకేషన్‌కు ముందు సమ్మెలో పాల్గొన్న టెంపరరీ ఉపాధ్యాయుల సర్వీసు బ్రేకును, జి. ఓ. యం. యస్. నెం. 1459 ఎడ్యుకేషన్ తే 13-9-71 లోని ఆదేశముల మేరకు రెగ్యులరైజ్ చేయాలని, తే 24-4-1971 నుండి 12-6-1971 వరకును గల బ్రేకును సమ్మర్ వెకేషన్‌గా పరిగణించి రిలివెంటు రూల్సు మేరకు వెకేషను జీతము బట్వాడా చేయాలని ఆదేశించారు. అయితే జి.ఓ ఎం.ఎస్. నెం. 1459 ఎడ్యుకేషన్ తే 13-9-71లో వెకేషనుముందు ఏర్పడిన బ్రేకును ఎరండులీవు లేక లీవు నాట్ డ్యూగా పూర్తి జీతము మీద మంజూరు చేయాలని చెప్పియున్నప్పటికిని, మీ ప్రత్యేక పరిస్థితిలో జీతనష్టము శలవు

మంజూరు చేయించుకొని రిలెవెంటు రూల్సు మేరకు సమ్మర్ వెకేషను గ్రాంటు చేయుట అక్షేపణీయమైనది గాదు.

యస్. రాజగోపాలరాజు, పుచ్చిలి, తూ. గో. జిల్లా

ప్రశ్న : నేను 1960 ఆగస్టు 25న సర్వీసులో చేరితిని. 1977 ఆగస్టు 24కు 17 సంవత్సరములు పూర్తి అగును. నాకు ఎరండులీవు యెంత నిలువలో యున్నది? ఫార్ములా గూడ తెలుపండి.

జవాబు : వెకేషను డిపార్టుమెంటుకు చెందిన మీకు సంవత్సరమునకు $2\frac{8}{11}$ రోజులు ఎరండులీవు నిలువలో కి వస్తుంది. ఈ రోజులను 17తో హెచ్చించిన 17 సంవత్సరములలో ఎంత లీవు నిలువలో యుండునో తెలియగలదు.

ప్రశ్న : మా సెంటరు క్లాసులోని సభ్యులందరు ప్రతి సంవత్సరం రూ. 0-50 చొప్పున ప్రతివారు చెల్లిస్తున్నారు. చందానిల్వలు పేరుకొని పోయాయి. ఆ డబ్బు ఖర్చుచేయడానికి మాకు హక్కున్నదా? అధికారుల అనుమతికావాలా? ఏమే రకములుగా ఖర్చు చేయవచ్చును? అధికారులంటే యెవరు?

జవాబు : వాడుకలో "సెంటర్ క్లాసు" అని పిలువబడుచున్నను అది సెంటరు టీచర్సు అసోసియేషన్, మీ అందరి అసోసియేషను అగుటచేతనే దాని నిర్వహణకు చందాలిస్తున్న మీ అందరికే ఆ సొమ్మును ఖర్చుపెట్టు హక్కు కలిగియున్నారు. సెంటరు జనరల్ బాడీ ఆ సైకమును ఏ ప్రయోజనం ఖర్చుపెట్టవలెనో తీర్మానమును ఆమోదించిన యెడల కార్యదర్శి ఆ తీర్మానాన్ని అమలు జరపుతారు. ఉపాధ్యాయులకు ఉపయోగపడు రిఫరెన్సు పుస్తకములతో గూడిన సెంటరు లైబ్రరి, విద్యా విషయక మాస పత్రికలు, సమావేశాలకు నిపుణులు, ప్రముఖులు, విద్యావేత్తలను ఆహ్వానించి వారి అనుభవాలను స్వీకరించుట వగయిరాలకు ఆ సైకమును సభ్యుల సమ్మతిమీద ఖర్చు పెట్టవచ్చును తప్ప అధికారుల అనుమతి పొందవలసిన అవసరములేదు. అధికారులంటే సెంటరునకు ఎక్స్ అఫిషియో ప్రెసిడెంటుగామున్న డిప్యూటీ ఇన్‌స్పెక్టరు ఆఫ్ స్కూల్సు వగయిరాలు.

శ్రీ బి. కోటేశ్వరరావు, రాజుపాలెం, గుంటూరుజిల్లా.

ప్రశ్న : కొన్ని సంవత్సరాలనుండి సెంటర్ క్లాసు ఒక గ్రామములో జరుగుతుంది. అయితే ఆ గ్రామము, ఆ సెంటరు గ్రామాలకు చివర గ్రామం. అందువలన మెజారిటీ ఉపాధ్యాయులు అన్నిగ్రామాలకు మధ్యనున్న ఒకగ్రామాన్ని సెంటరు గ్రామముగా నిర్ణయించుకొన్నారు. దాన్ని డి. ఐ. గుర్తించక పాతసెంటరు గ్రామములోనే, ఆ సెంటరు సమావేశాలు, జరపాలని ఉత్తరువు పంపాడు. అలా ఉత్తరువు పంపుట ఉచితమేనా? తెలియపర్చండి.

జవాబు : ఉచితముగాదు. మెజారిటీ సభ్యులు తమకు అంతుబాటులోనున్న గ్రామాన్ని సెంటరు గ్రామముగా నిర్ణయించుకొనుట దోషముగాదు. సెంటరు అసోసియేషను మెజారిటీసభ్యుల నిర్ణయాన్ని గౌరవించి ప్రజాస్వామ్యపద్ధతిలో సెంటరు సమావేశములను నిర్వహించుకొనుటకు చేయూతనివ్వవలసిన మీ డి. ఐ. గారు చెప్పినట్లుగా ఉత్తరువు జారీ చేయుట విచారకరము. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొనివచ్చి న్యాయమును పొందగలరు.

# గుసగుసలు

## అవకతవకల పంచాయత్ రాజ్యం

మహబూబ్‌నగర్ జిల్లాపరిషత్‌లో జరిగే అవకతవకలు ఇన్నన్నిగావు. అవి తరగని భేతాళ కథలు. మచ్చుకు చూడండి.

ఈ సంవత్సరానికిగాను సైన్సు సామానులు అన్ని పాఠశాలలకు పంపేను. బాగానేవుంది. కాని అవన్నీ పనికిమాలిన పాత సరుకు. ఇక గ్రంథాలయాలకు పంపిన పుస్తకాలు విద్యార్థులకు ఉపయోగించేవి శూన్యం. ఎక్కువ భాగం ఎమర్జన్సీ వంది మాగధులు వ్రాసిన చెత్త. ఇక మేపులు తుపానుకు గురైనట్లు శిథిలమై చేరాయి.

ఆఫీసులకు కావలసిన రిజిష్టరు, తెల్లకాగితాలు పక్కకు పెట్టి తేనేలేని బ్లాక్‌పీన్ ముక్కల సప్లై కొన్ని పాఠశాలలకే చేశారు అవి మొద్దుముక్కలు. రామ రామా తన్నుకొని గిపెట్టిగా బ్లాక్ కలర్‌లో కలిసిపోతాయితప్ప వాటితో బోర్డులపై అక్షరాలుపడవు.

పేరిగాడి రాజ్యం ఎక్కడో ఎప్పుడో వింటుంటాము. కాని అది అధికారుల ఫరమానాలలో అడుగడుగునా కన్పిస్తూనే వుంటుంది. వెనుకబడ్డ కులాల విద్యార్థులలిస్టు ఇవి/3962/77 ప్రకారం 25-10-77 నుంచి తయారుచేసి 28-10-77 లోపల పంపాలని 30-10-77న ఆర్డరు!

ఫేమిలీ ప్లానింగ్ ఆపరేషన్లు చేయించిన లేక చేయించుకొన్న టీచర్ల ఇంక్రిమెంట్ల ప్రొసీడింగ్స్ 77 జూన్‌లో తయారు చేశారు. కానివాటినిపంపింది సెప్టెంబరులో. కాని అవి అందరికీ రాలేదు.

మరో విచిత్రమైన ఆర్డరు. ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ తెలుగులోనే జరపాలని ఇంగ్లీషులో ఆర్డర్ జారీ చేశారు. తమ ఆజ్ఞల్ని తామే అతిక్రమించే ఇలాంటి అడుగులో హంస పాదు లెన్నోవున్నాయ్. మరివెనుకబడినజిల్లాలో... ఇలాంటి దుస్థితిలో విద్యాభివృద్ధి ఎలా జరుగుతుంది?

## కోడలికి బుద్ధి చెప్పి అత్త....

మొగల్తూరు సమితిలో బి.డి ఓ.గారి వైఖరి పై సామెత గుర్తుకుతెస్తూవుంది. ముఖ్యంగా మొగల్తూరు సమితి అధికారులు, గుమాస్తాలు దాదాపు 15-18 కి. మీ. దూరంలోవున్న నర్సాపురంలో మకాములుంటున్నా, ఉపాధ్యాయులు మాత్రం పాఠశాల గ్రామంలోనే కాపురముండాలట! కనీసం భార్యాభర్తలు, అర్హులైన వారు కనీసం 5 కి. మీ లోపుగా ఉండవచ్చుననే అవకాశాన్ని సహితం చూడక కేవలం యు. టి. యఫ్. పై కక్షసాధింపు చర్యలుగా పాఠశాల వున్న గ్రామంలో కాపురం ఉండాలని నిర్బంధిస్తున్నారు. తన సిబ్బందికి లేని నిబంధన ఉపాధ్యాయులకు వర్తింప చేయదంచూస్తే కోడలికి బుద్ధి చెప్పి అత్త... అన్నట్లున్నది.

వ్యంగ్య రచన

# ఆంధ్రప్రదేశ్ 'అమ్యామ్యా' సంఘం వార్షిక నివేదిక

— శ్రీ యం. యస్.

సోదర సోదరీ మణులారా!

నేడు చాలా సుదినం... దానితోపాటు దుర్దినంకూడా. తుపాను, ఉప్పెనలు మన పంట పండించినయ్ పీనుగుల మీద కూడా సంపాదనకి వీలు కలిగించినయ్. అందుకని సుదినం.

మన ఆదిమ వారసులైన దూడబాతులు, గుంట నక్కలు ఈ తుపానులో అనేకం మరణించినయ్. అందుకని దుర్దినం

ఈ సందర్భంగా మన వారసులకి నా సంతాప సాను భూతుల్ని తెలియజేస్తున్నాను. మీ అందరికీ 'గ్లిజరిన్' సప్లై చేస్తున్నాం గనుక దాన్ని ఉపయోగించి ఓ అరగంట కన్నీళ్ళు కార్చండి.

(సభలో అంతా భోరుభోరున ఏడుస్తూ తలో బకెట్ కన్నీరు కారుస్తారు. 'ఇక ఏడుపు ఆపండి!' అధ్యక్షులు అంబోతయ్యగారి కాళీకుతో మళ్ళీ నివేదిక ప్రారంభమయింది.)

మన సంఘం ఇప్పటిది కాదు. 'దోపిడీ వ్యవస్థ' పుట్టినప్పటి నుండి నిత్య నూతనంగా వర్ధిల్లుతున్నది. ఇందు గలదందులేదని అంతటా వ్యాపించింది.

ప్రస్తుతం విద్యాశాఖలో మన కార్యకలాపాల్ని గురించి, మన అభివృద్ధిని గురించి వివరిస్తాను.

గత ఎమర్జన్సీ 20 నెలలూ మన పాలిటి సువర్ణ యుగం. ఎదురులేని యుగం. ఆ కాలంలో మన చాణిక్యం బహుముఖంగా విస్తరిల్లింది. మనవన్నీ చిన్న చిన్న చేరాలే. దానికి మనం సిగ్గుపడనక్కర్లేదు. పెద్ద పెద్దవాళ్ళు 'కోట్లు'గడిస్తూంటే మనం వేల వరకే ఎదిగాం. మనలో కొందరు నీతనీ, నిజాయితీ అని సూత్రాలు వల్లిస్తున్నారు. గొర్రెతోక జీతాల్తో ... అద్దె కొంపల్తో .... జబ్బుల్తో అలాగే అఘోరిస్తున్నారు. 'తక్కిన కూడు' మన కెందుకంటున్నారు. అనూయతో 'ఛాన్స్' దొరక్క అక్కను వెళ్ళబోసుకుంటున్నారు. కాని మనం అలా దిన దినం చస్తూ బ్రతకక్కర్లేదు. 'ఓపికున్న వాళ్ళు ఓపికున్నంత మహాదేవా!' మన సూత్రం. ఇవ్వటం పుచ్చుకోవటం అనాది ఆచారం. దాన్నే మనం అమల్లో పెడుతున్నాం. 'ఇదేం బ్రతుకు?' అని మనం కించపడ నక్కర్లేదు. ఛాన్స్ దొరికినపుడల్లా పిండటమే మన పని. దాని ప్రకారం రేట్లు పెంచాం.

ఫైల్ పుటప్‌కు పది
దాన్ని కదిలించటానికి ఇరవై
టేబుల్ మీదికిస్తే ఇరవైయైదు
అర్డరు ఇస్తే అర్ధ నూటపదహార్లు!

— పై రేట్లు ఎలా గుంజాలో... ఇవ్వని వాళ్ళని ఆఫీసుల చుట్టూ ఎలా బలాదూర్ తిప్పాలో వివిధపద్ధతుల్లో మిమల్ని ఎడ్యుకేట్ చేశాము.

ఫలితంగా మనపంట పండింది.

పాతఇళ్ళు రిపేర్ చేయించుకొన్నాం
కొత్తఇళ్ళు నిర్మించుకొన్నాం
ఆపైన ఆటోమేటిక్ వాచీలు... సూట్లు స్కూటర్లూ!
మన పైవాళ్ళకు ఫియట్ కార్లూ

ఆపైవాళ్ళకి అంబాసిడర్ లూ-కూర్చిపెట్టి పైనుండి కిందికి అందరి ఆదరణ పొందేం.

ఎవరైనా ఎదిరిస్తే కంపల్సరీరిటైర్ చేయిస్తాం 'మీసా' కింద బొక్కలో తోయిందాం. మన వ్యాపార సరళికి అడ్డు లేకుండా చేసుకొన్నాం

నేటివిటీ జి. ఓ. మనపాలిటి వరం. ఎడాపెడా అర్జనకి దానివల్ల వీలయింది. ఉదాహరణకి నా సంగతి చూడండి

నేను మొదట కేవలం యల్.డి.సి. ని
ఆఫీసర్‌ని కాకాపట్టి అలాఅలా యు.డి.సి. ని అయ్యాను
ఆయనకి బారూ బీరూ ఇష్టం. ఆయనకేది ఇష్టమో నాకూ అదే యిష్టం. దానితో నా ప్రతాపం చూపేను. తెలివి ఒకరి సొమ్ము కాదుగదా!

వాది స్లో పాయిజన్ సిద్ధాంతం.
గతకాలంలో వేగం పనికిరాదు.
మొదట ఇంక్రిమెంట్లమీద పడింది నా చూపు.
అడగంగానే ఇస్తే వాటి విలువ ఏముంటుంది? అందుకని ఓ ఆర్నెల్లు వాటిని వాయిదా వేశాను.

ఆ ఎరియర్స్‌కు ఓ రోజు వేతనం అని ఏజంట్లకు అందించాను.

ఏజంట్లంటే గుర్తుకు వచ్చింది.
పైరవీ సంఘం వాళ్ళు నా ప్రియమిత్రులు
వాళ్ళు గుంటకాడ నక్కలల్లే కాచుకొని ఉండే వాళ్ళు
ఎంగిలి మెతుకులు కాసిని వాళ్ళకు విదిలించే వాణ్ణి.
దానితో నా పనికి రాచబాట ఏర్పడేది.
అలా పెరిగేను నేను.

ఆదేదో సంఘం... బ్రతుకు తెరువు తెలవని సంఘం... యు.టి.యఫ్. అట లంచగొండినని ఆర్జీలు పెట్టింది.

పడించేవాళ్ళు మనవాళ్ళేగా! వాటన్నిటినీ తుంగలో తొక్కించాను.

మ్యూచువల్... రిక్వెస్ట్ బదిలీల సందర్భంలో ఆ కాకి గోలగాళ్ళ పనిపట్టించాను.

ఈ సందర్భంగా ఇదంతా ఎందుకు చెప్తున్నానో మీకు సరికి తెలిసే వుంటుంది.

ఎవరి సామర్థ్యం ఎటువంటిదో మీరు గ్రహించి తగిన వాళ్ళని... మళ్ళీ నూతన సంవత్సరానికి మీరెన్నుకోవాలి.

ఇక మనకోశాధికారిగారున్నారు.

యల్.యఫ్. అకౌంట్ ఆడిటర్‌గారాయన.

సి.డి. వాయిదాల చెల్లింపులో, గ్రాంట్లు రిలీజయ్యే సందర్భంలో వారి చాతుర్యం అమోఘం. బార్లు... బీర్లు... జాదంగీర్లు మీ అందరికీ అందిస్తున్నది వారిచలవల్లే. వారి సేవ కూడా మనకు గావాలి.

ఇక ఉపాధ్యక్ష, ఉపకార్యదర్శులిద్దరూ అపర వెంకటేశ్వర స్వాములు. కనుగందకుండా క్షవరం చేయటంలో ప్రసిద్ధులు. ఒకరు సమితి ఆఫీసులోనూ మరొకరు ఎకౌంటెంట్ ఆఫీసు

లోనూ కీలకమైన పదవుల్లో వున్నారు.

చెక్కులో ఇరవై శాతం
కంటింజెన్సీలో పాతిక శాతం!

వివిధ దినోత్సవాల సందర్భాల్లో ఏభై శాతం మెక్కటంలో వీరికి వీరేసాటి.

తమ ఆఫీసులో స్పెషల్ పేపర్లూ, స్టేషనరీ మనసంఘానికి అందిస్తున్నది వీరే!

ఇక ఇప్పుడున్న కార్యవర్గ సభ్యులు ఎవరికి కారేసాటి

తుపాను, ఉప్పెనల సందర్భంలో పీనుగులమీద కూడా సొమ్ము చేసుకొన్న ఘనులు మన కార్యవర్గంలో ఉన్నారు. కన్నీళ్ళమీద కానులు కూడబెట్టినవాళ్ళున్నారు. లారీడు కట్టెలిస్తే రెండేరెండు పీనుగులమీద వుంచాం. మందుల్ని మాయా బజార్లోకి పంపేం. బియ్యం బస్తాలు సగంతోనే సరిపెట్టేం. చీరలు... రగ్గులు... పాత్రసామాగ్రి ఎన్నో వాటావి జీర్ణం చేసుకున్నాం. అసలు ఎంతో కొంత నంజందే మాకు నిద్రపట్టదు.

నంజుడే మా జీవిత ధ్యేయం!
గుంజుడే మా జీవన వరమూర్గం!
— అందుకని మమ్మల్నే తిరిగి ఎన్నుకోమని మిమ్మల్ని అర్థిస్తూ

ఇంకా వరదలు రావాలి!
తుపానులు చెలరేగాలి!
ఉప్పెనలు ముంచాలి!
— అని ఆ దేవుణ్ణి ప్రార్థిస్తూ.

మరణించిన రాబందులన్నిటికి జోహార్లుచెప్తూ నా కార్యదర్శి నివేదిక ముగిస్తున్నాను' అంటూ అనర్గళంగా ఉపన్యసించి... కాసేపు రొప్పు ఆపుకొని కుంభోదరం నిమురుకొంటూ కూర్చున్నాడు కుంచాల లంకాలయ్య.

తర్వాత దగుల్బాజీ దానయ్య తీర్మానాలు ప్రవేశపెట్టేడు.

1) ఎమర్జన్సీని పునరుద్ధరించి, మీసా చట్టాన్ని అలాగే ఉంచాలి!

2. తుఫాను ప్రాంతాల్లో సస్పెండు చేసిన ఉద్యోగుల్ని తిరిగి నియమించి వెంటనే ప్రమోషన్ ఇవ్వాలి

3. వసూళ్ళ అవకాశాల్ని, పైరవీ సంఘం వాళ్ళ అండదండలతో ఇబ్బడిముబ్బడి చేయాలి.

4. మన ప్రతిభను గుర్తించి అన్ని స్థాయిల్లో ప్రత్యేక అవార్డులూ, బహుమతులూ ఇచ్చి ప్రోత్సహించాలి.

5 మనల్ని వ్యతిరేకిస్తున్న యు టి. యఫ్. వాళ్ళని ముప్పతిప్పలుపెట్టి మూడు చెరువుల నీళ్లు తాగించాలి!

6. ఇప్పుడున్న కార్యవర్గాన్నే ఉన్నది ఉన్నట్టుగా తిరిగి ఎన్నుకోవాలి.

—గుండనక్కల ఊళలో... పావురుపిల్లుల మేళంతో... గార్దభాల ఓండ్రలతో... సభంతా చప్పట్లుచరచి ఆమోద సూచకంగా తలో బ్రాందీ సీసా ఖాళీ చేయటంతో వార్షిక సభ జయప్రదంగా ముగిసింది.

***

# చందాదారులకు – కార్యకర్తలకు

1. పత్రిక మీకుచేరిన వెంటనే మీ అడ్రసు ప్రక్కగల చందా నెంబరు డైరీలో నోట్ చేసుకోండి.

2. అడ్రసు మార్పులుగాని, పత్రిక అందకపోవడం గురించిగాని వ్రాసేటప్పుడు విధిగా **చందా నెంబరు** తెలుపండి. లేనిచో పరిశీలించబడవు.

3. చందాదారులు అడ్రసు విడి అక్షరాలతో, పిన్ కోడ్‌తో వ్రాయండి.

4. కార్యకర్తలు డూప్లికేటులో అడ్రసుల లిష్టులు పంపిన, నంబర్లుయిచ్చి ఒకటి పంపగలం.

5. పత్రిక సొమ్ము యం. ఓ. చేయువారు, ఎడిటర్ ఐక్యఉపాధ్యాయ, ఆకులవారివీధి విజయవాడ-2 అడ్రసుకు పంపండి. యం. ఓ. కూపను క్రింద మీ పూర్తి అడ్రసు వ్రాయడం మరచిపోకండి.

6. సంఘంసొమ్ము యం.ఓ. చేయువారు ప్రధాన కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఆకులవారివీధి విజయవాడ-2 అడ్రసుకు పంపండి.

7. పత్రిక సొమ్ము బ్యాంకు డ్రాఫ్టుద్వారా పంపువారు **"IKYAUPADHYAYA"** పేర ఏ బ్యాంకు నుండి అయినా డ్రాసుచేసి పంపవచ్చు.

8. సంఘము సొమ్ము బ్యాంకు డ్రాఫ్టుద్వారా పంపువారు **"A. P. United teacher's federation"** పేరట ఏ బ్యాంకునుండి అయినా డ్రాసుచేసి పంపండి.

9. చెన్నుపాటి భవన నిధికి యం. ఓ చేయువారు ప్రధాన కార్యదర్శి పేరను, బ్యాంకు డ్రాఫ్టు ద్వారాఅయిన **"A. P. U. T. F. CHENNUPATI BUILDING FUND"** అను పేర ఏ బ్యాంకునుండి అయినా డ్రాసుచేసి పంపించండి

10. పత్రికకు గాని, సంఘమునకు గాని, భవన నిధికి గానిసొమ్ముపంపువారు ఎట్టి పరిస్థితులలోను వ్యక్తుల పేరపంపరాదు.

11. జీవిత చందాదారులు తమ ఫొటోలు పంపించినచాలు, నెగెటివ్‌లు అక్కరలేదు.


## ఐక్య ఉపాధ్యాయ ప్రకటన రేట్లు

| | |
|---|---|
| 4 వ కవరు పేజీ | రు. 300-00 |
| 2, 3 కవరు పేజీలు (ఒక్కొక్కటి) | రు. 250-00 |
| లోపలి పూర్తి పేజీ | రు. 200-00 |
| లోపలి (అర) ½ పేజీ | రు. 100-00 |
| లోపలి (పావు) ¼ పేజీ | రు. 50-00 |



# నియమ నిబంధనలు

## సర్వీసు రిజిష్టరు

—శ్రీ బి. నరసింహారావు

సర్వీసు రిజిష్టరు ప్రతిఉద్యోగికి చాల ముఖ్యమైనది. ఇందులో ఉద్యోగ జీవితంలోని ప్రతిఘట్టమూ నమోదు చేయబడుతుంది. ఉద్యోగంలో వున్నప్పుడు ఇంక్రిమెంట్లు మొదలైనవి ఉద్యోగ విరమణ తర్వాత పెన్షన్ మొదలైనవి ఈ రిజిష్టరు ఆధారంగానే మంజూరు చేయబడతాయి.

హెడ్ కానిస్టేబుల్ హోదాకు మించని పోలీసు ఉద్యోగులకు, ఆఖరుస్థాయి (లాస్ట్ గ్రేడ్) ఉద్యోగులకు తప్ప తక్కిన నాన్‌గెజిటెడ్ ఉద్యోగులందరికి సర్వీసురిజిష్టరు వుండాలి. దీనికి సంబంధించిన నియమాలు ఫండమెంటల్ రూల్స్‌లోని రెండవ అనుబంధం మూడవ భాగంలో ఇయ్యబడ్డాయి.

**నిర్వహణా బాధ్యత :** ఉద్యోగి సర్వీసు రిజిష్టర్ సక్రమంగా నిర్వహిస్తూ జాగ్రత్తచేసే బాధ్యత అతను పనిచేసే కార్యాలయాధిపతి (హెడ్ ఆఫ్ ది ఆఫీస్)దై వుంటుంది. ఆ రిజిష్టరు కొనే ఖర్చు మాత్రం ఉద్యోగే భరించాలి. సర్వీసు రిజిష్టరు కార్యాలయాధిపతి అదుపులో వుంటుంది. ఉద్యోగి బదిలీ అయితే అతని రిజిష్టర్ కూడా బదిలీయైన చోటుకు పంపబడుతుంది.

అవసరమైనప్పుడు తనసర్వీస్ రిజిష్టర్‌ను అందులో నమోదు చేయబడిన విషయాలను చూచుకొనే హక్కు ప్రతి ఉద్యోగికివుంటుంది. తనక్రింద పనిచేసే ఉద్యోగులందరి సర్వీస్ రిజిష్టర్లను ప్రతిసంవత్సరం వారికి చూపించి, అలా చూపినందుకుగుర్తుగా వారిసంతకాలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రతి కార్యాలయాధిపతికివుంది. ఆఫీసు ఇన్‌స్పెక్షన్ సమయంలో ఆ కార్యాలయంలో ప్రతిఉద్యోగి సర్వీస్ రిజిష్టరనూ; వాటి నిర్వహణనూ ప్రతిఅధికారి పరీక్షించాల్సి వుంటుంది.

**నిర్వహణా విధానం:** సర్వీస్ రిజిష్టర్‌లో ఉద్యోగ జీవితంలోని ప్రతిఘట్టమూ, దానికి ఆధారభూతమైన ఉత్తరువు వివరాలతో సహా నమోదు చేయబడాలి.

సర్వీస్ రిజిష్టర్ మొదటి పేజీలో ఉద్యోగిపేరు, తండ్రి పేరు, జాతి, పుట్టినతేదీ, విద్యార్హతలు, గుర్తులు మొదలైన వివరాలు నమోదు చేయబడతాయి. ఉద్యోగి షెడ్యూల్ కులాలకుగాని, జాతులకుగాని, వెనుకబడిన తరగతులకు గాని చెందితే ఆవిషయం కూడా మొదటి పేజీలో నమోదు చేయబడుతుంది. ఆ విషయాలన్నిటినీ కార్యాలయాధిపతి ధృవీకరించాలి.

లోపలి పేజీలలో ఉద్యోగంలో ప్రవేశించిన తేదీ, హోదా, గ్రేడు, వేతనంతో ప్రారంభమై అతని ఉద్యోగ జీవితంలోని ప్రతిస్థాయి నమోదు చేయబడుతుంది. అతను పొందిన ఇంక్రిమెంట్లు, బదిలీలు, ప్రమోషన్లు, అతను వాడుకొన్న జాయినింగ్ టైం, అతను తీసుకొన్న శలవులు, అతీర్ణుడైన డిపార్టుమెంటల్ టెస్టులు, స్పెషల్ టెస్టులు, అతను పొందిన శిక్షలు అతని ఉద్యోగ స్థిరీకరణ మొదలైనవన్నీ అందులో నమోదు చేయబడతాయి.

**పుట్టిన తేదీ :** సర్వీసు రిజిష్టర్‌లో పుట్టిన తేదీ జాగ్రత్తగా నమోదు చేయబడాలి. లేకపోతే భవిష్యత్తులో ఉద్యోగి ఇబ్బందులకు గురికావలసి ఉంటుంది. ఒకసారి నమోదు చేయబడిన పుట్టినతేదీ ప్రభుత్వ ఉత్తర్వుతో తప్ప మార్చే అవకాశంలేదు. ఉద్యోగంలో ప్రవేశించి రెండు సంవత్సరాలు పూర్తికాక పూర్వం మాత్రమే ఉద్యోగి తన పుట్టినతేదీ మార్పమని కోరే అర్హత ఉంటుంది. అయితే గుమాస్తాలు చేసిన తప్పు (క్లరికల్ ఎర్రర్)ను సరిచేసేందుకు పుట్టిన తేదీని మార్పించుకొనే అవకాశం ఆ తర్వాతకూడా ఉద్యోగికి ఉంటుంది

**సర్వీసు వెరిఫికేషన్ :** సాధారణంగా ప్రతి సంవత్సరంలో ఏప్రియల్ నెలలో కార్యాలయాధిపతి ప్రతి ఉద్యోగి సర్వీస్ రిజిస్టర్‌ను పరిశీలించాలి. అందులో ఆ సంవత్సరానికి సంబంధించిన ఆ ఉద్యోగి సర్వీసు వివరాలు సరిగా నమోదయిందీ లేందీ ఆఫీస్ రికార్డులో సరిచూడాలి. అలా సరిచూచినట్లు ఒక సర్టిఫికెట్ సర్వీస్ రిజిస్టర్‌లో నమోదు చేయాలి.

ఉద్యోగి సర్వీసులో ఏ రకమైన ఖాళీలు ఉండరాదు. డ్యూటీకి హాజరుగాని ప్రతి కాలానికి ఏదో రకమైన సెలవు మంజూరు చేయబడాలి. ఆ విషయం సర్వీస్ రిజిస్టర్‌లో నమోదు చేయబడాలి. ఇది చాలాముఖ్యం. అలా ఖాళీ ఉంటే ఉద్యోగ కాలంలోను ఉద్యోగానంతరం కూడా ఇబ్బందులు పడాల్సి ఉంటుంది. ఇంక్రిమెంటులురావు. పెన్షన్ రాదు

**సర్వీస్ రిజిస్టర్—వ్యక్తిగత విషయాలు :** సర్వీసు రిజిస్టరులో ఉద్యోగి వివరాలు తప్ప ఉద్యోగి వ్యక్తిగత విషయాలుగాని, అతని శీలం మంచిచెడ్డలుగాని నమోదు చేయబడవు. అంటే సర్వీస్ రిజిస్టర్ ఉద్యోగి ఉద్యోగ దర్పణం మాత్రమే.

**డూప్లికేట్ సర్వీస్ రిజిష్టర్ :** సర్వీస్ రిజిష్టర్ ఏకారణంతో నైనా పాడయిపోయినా లేక మిస్ అయినా ఉద్యోగి చాలా కష్టనష్టాలకు గురికావల్సివుంటుంది. అందువల్ల ప్రతి ఉద్యోగి ఒక డూప్లికేట్ సర్వీసు రిజిష్టర్‌ను తయారు చేసుకొని తనవద్ద వుంచుకోవటం అవసరం.

జి.ఓ. యం.యస్. నెం 216 ఫైనాన్స్ (యఫ్. ఆర్.) డిపార్టుమెంట్ తేదీ 22-6-1964 ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తన ఉద్యోగులందరికి డూప్లికేట్ సర్వీస్ రిజిష్టర్‌లు తయారు చేసికొని తనవద్ద వుంచుకొనేందుకు అనుమతించింది.

అందువల్ల ప్రతిఉద్యోగి సర్వీస్ రిజిష్టర్‌లో నమోదు చేయబడ్డ అన్నివిషయాలను కార్యాలయాధిపతితో ధృవీకరింపచేసుకొని వారి సర్వీస్‌రిజిష్టర్‌తోపాటు దానిని తిరిగితయారుచేసుకొనేందుకు డూప్లికేట్ రిజిష్టర్ ఉపయోగపడుతుంది. అంతేగాని డూప్లికేట్ రిజిష్టర్‌ను అసలు రిజిష్టర్‌కుబదులుగాఉపయోగించుకొనే వీలులేదు.



# పాఠ్యగ్రంథాల తీరుతెన్నులు

## తెలుగు పాఠ్యాంశాలు - ఒక పరిశీలన

—శ్రీ కె. కేశవరెడ్డి, పెదకూరపాడు.

ఏ విద్యావిధానమైనా, దానికి చెందిన ఏ పాఠ్యాంశాలైనా తాము సాధించ దలచిన ఆశయాలకు, చేరుకోదలచిన లక్ష్యాలకు అనుగుణంగా రూపొందించాలి. మన రాజ్యాంగంలో సెక్యులరిజం, సోషలిజం లక్ష్యాలుగా పేర్కొనబడ్డాయి. మనిషిలో ఆత్మవిశ్వాసం కలిగించేయటం, శాస్త్రీయ దృక్పథం అలవరచడం, ఛాందస భావాలకు బూజుపట్టిన విశ్వాసాలకు వ్యతిరేకంగా పోరాడటం, సామాన్యుల్ని సంఘ నిర్మాణంలో భాగస్వామినిచేయటం సోషలిజంలో కనీససామాజిక లక్ష్యాలు. అవి మనపాఠ్యభాగాల్లో, ముఖ్యంగా లక్ష్యప్రధానంగా ఎంచుతున్న నేటిస్థితిలో ఎంతవరకు పాటింపబడుతున్నవో పరిశీలిద్దాం.

ముఖ్యంగా మనసంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే తెలుగు పాఠ్యాంశాలు చూద్దాం. ఒకటో తరగతి నుండి పట్టభద్రుడయ్యేవరకు విద్యార్థి చదివే తెలుగు పాఠ్యాంశాలు గమనించండి.

సీత, సావిత్రి, సుమతి, అనసూయ మొదలైన పతివ్రతల కథలు, శకుంతలోపాఖ్యానం, గజేంద్ర మోక్షం, సీతాస్వయంవరం, రుక్మిణీ కళ్యాణంలాంటి గాథలు సాధారణంగా పాఠ్యభాగాలుగా ప్రతిసంవత్సరం వుంటుంటాయి.

పతివ్రతల కథలు పాఠ్యాంశాలుగాపెట్టి అవిబోధించటం వలన మనం సాధిస్తున్నదేమిటి? అమ్మాయిలూ! మీరుముందు ముందు పెళ్ళిళ్ళు చేసుకొని గృహిణులౌతారు. అప్పుడు మీ భర్తలకు నిరంతరం ఏ మరక సేవలు చేస్తుండండి. వారు మిమ్మల్ని అవమాన పరిచినా హీనంగా చూసినా రోషపడకండి. వారెటువంటి పనికిమాలిన వాళ్ళయినా వారిని భరించటమే మీ విధి! అనికదా ఆ కథలు బోధించేది. మరికాలం చెల్లిన ఈ చచ్చు పుచ్చు కథల్ని బోధించి ఆధునిక యువకుల్ని మనం తయారు చేయగలమా?

అలానే స్వయం వరాలు, రాజ్యం వీర భోజ్యమనీ, ధనరాసులేగాక స్త్రీలు కూడ పురుషుల సొమ్ముగా భావించిన రోజుల్లో ఆ సంప్రదాయాలూ...ఆచారాలూ పుట్టేయి. మరి వాటిని విద్యార్థులకు బోధించి వారి ఆలోచనని, చైతన్యాన్ని ఎలా పెంచగలం!

ఇక గజేంద్రమోక్షం భగవద్గీత లాంటివి 'శక్తికి విలువ లేదు. నీ యత్నం పనికిరాదు. మనం నిమిత్త మాత్రులమ'ని పిరికితనం నూరిపోస్తూ బానిస మనస్తత్వాన్ని రుద్దేవిగావా? చతుర్వర్ణాలూ నేను సృష్టించినవేనని శ్రీ కృష్ణ పరమాత్మతో చెప్పించి కులవ్యవస్థను స్థిరంగా నిలిపే బోధల్ని చేయటం ఇదేం సెక్యులరిజం?

మన ప్రాచీన కవులంతా ఏ పోతనలాంటి వాళ్ళో తప్ప అంతా రాజాశ్రితులే. రాజానుగ్రహం కోసం వారి విలాసమయ జీవితాలను వర్ణించిన వారే. జుగుప్సను కలిగించే అంగాంగ వర్ణనలు, వాళ్ళ రాసక్రీడలు ప్రబంధాలన్నిటా కన్పిస్తాయి. వాటన్నిటిని తెచ్చి పాఠ్యగ్రంథాల్లో ఉంచితే మన యువతీ యువకులు సెక్సు పుస్తకాలవైపు, చెత్తసాహిత్యంవైపు ఎందుకు పరుగులు తీయరు? విశృంఖలత ఎందుకు అలవడదు? ఇది జాతి చైతన్యాన్ని కావాలని అడ్డదారి పట్టించడం కాదా?

ఉన్న సాహిత్యమిదే అయితే పాఠ్యాంశాలను దేని నుండి ఎన్నికచేయాలి? ఇవి పూర్తిగా వదలివేస్తే మన సాహిత్యానికి, సంస్కృతి సాంప్రదాయాలకు అపచారం చేయటం కాదా అనే అనుమానాలు రావచ్చు. నన్నయ్య నుండి అత్యంత నవీనుల వరకు భాషలో, రచనలో ప్రక్రియా వైవిధ్యంలో జరిగిన, జరుగుతున్న మార్పుల్ని విస్మరిస్తే ఎలా? అనే సందేహం కలగవచ్చు.

భాషా వికాసంపై ఆసక్తిగలవారు ఇవి చదవవచ్చు. అంతేగాని నూతన చైతన్యస్ఫూర్తి కల్గించవలసిన పసివాళ్ళపై వీటిని రుద్ది నిష్క్రియాపరుల్నిగా, గిడసబారినవారినిగా తయారు చేయడం జాతి భవిష్యత్తుకే మహాపచారం.

మన ఇతిహాసాలూ, పురాణాలూ, ప్రబంధాలూ, అసంబద్ధాలంటే మనలో చాలామందికి బాధగా వుంటుంది. కాళ్ళ కింద భూమి కంపించినట్లుంటుంది. ఇంతకాలం నుండి ఏదిసత్యమని మనంనమ్మేమో దాన్ని సందేహించటానికి మనమనస్సులు అంగీకరించవు. ఛాందసభావాన్ని పసితనంనుండి నూరిపోయటం వలన మూఢ విశ్వాసాలు మన నరనరాల్లో జీర్ణించుకుపోయి వున్నాయి. మూఢ విశ్వాసాలు ఛాందసాన్ని పెంచి పోషిస్తాయి. శాస్త్రీయమైన ఆలోచనకు ఆటంకంగా నిలుస్తాయి. కాన అటువంటి వాటినిగాక సహేతుకమైన, శాస్త్రీయమైన ఆలోచనా సరళిని విద్యార్థులకు నేర్పవలసిన బృహత్తర కర్తవ్యం ఈనాటి అధ్యాపకులపైన వుంది.

సోషలిస్టు సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించటానికి కావల్సిన చొరవ, చేవ, విజ్ఞానం, వికాసం విద్యార్థుల కందించగల రచనలీనాడు కావాలి. అలాంటి రచనలను ప్రభుత్వం,విద్యావేత్తలు ప్రోత్సహించి పాఠ్యాంశాలుగా చేర్చాలి. అదే యిప్పటి తక్షణ కర్తవ్యం.

## నివేదన

శ్రీ కె. పట్టాభిరామం, ఖండవల్లి

కార్యదీక్షలో పేర్గన్న ఘనుడతండు
మనకు చేయూత నిచ్చిన మహిత గుణుడు
వెన్నుగాచెడి ధీరుడు 'చెన్నుపాటి'
మనదు ఉద్యమ సారథి మరువరాదు




**విశాఖ జిల్లాకు :** యమ్. జయప్రద గ్రేడ్ II హిందీ పండిట్, పి. హెచ్. స్కూలు, మోగల్లు పోస్టు, భీమవరం తాలూకా, ప. గో. జిల్లా.

పార్వతీపురం, బొబ్బిలి, విజయనగరంమునిసిపాలిటీలకు దేనికైనా : వర్సా సుబ్బారావు, సెకండరీగ్రేడ్ కాకినాడ మునిసిపాలిటీ, తూ.గో. జిల్లా)

**ప. గోదావరి జిల్లాకు:** యస్. యస్. ఆర్. ఆంజనేయులు, గ్రేడ్ I తెలుగు పండిట్, జడ్. పి. హైస్కూలు, కుచ్చెళ్ళపాడు, తెనాలి తాలూకా, గుంటూరుజిల్లా

(పెదపాలి సమితికి) టి హనుమంతరావు, స్పెషల్ పి. యస్.యి స్కూలు, గంగదేవులంక, జి. మామిడాడ (యస్.ఓ) కాకినాడ తాలూకా, సామర్లకోట సమితి, తూ.గో. జిల్లా

**కృష్ణాజిల్లాకు:** పి. పూర్ణచంద్రరావు, డ్రాయింగ్ టీచర్, జడ్ పి హైస్కూలు, తళ్ళూరు, గుంటూరుతా॥(జిల్లా)

జి. సామ్రాజ్యం, సెకండరీ గ్రేడ్, పి.యస్.యి స్కూలు, చావాలిపాలెం, తెనాలి సమితి, గుంటూరుజిల్లా.

**గుంటూరు జిల్లాకు:** యం. మస్తాన్, సెకండరీ గ్రేడ్, పి.యస్.యి. స్కూల్, కెకొట్టం పోస్టు, కోటనందూరు (వయా), తుని తాలూకా తూ. గో. జిల్లా

కె సత్యనారాయణ, బి.యస్‌సి.బి.యిడి. (సైన్స్) జడ్. పి. హైస్కూల్ ఊళ్ళపాలెం కందుకూరు తాలూకా, ప్రకాశం జిల్లా.

కె. వీరేశ్వరరావు, గ్రేడ్ II తెలుగు పండిట్, జడ్. పి. హైస్కూలు, పెనుగంచిప్రోలు, కృష్ణాజిల్లా

కె. జనార్దనరావు, సెకండరీగ్రేడ్. పి.యస్. ఎలిమెంటరీ స్కూల్ హరిజనపాలెం ఆఫ్ భీమవరం, ఉలవపాడుసమితి, కందుకూరు తాలూకా ప్రకాశం జిల్లా

బి. మల్లారెడ్డి, బి.యస్‌సి బి.యిడి. (లెఖ్ఖలు) జడ్. పి. హైస్కూలుసిడిగల్లు, బంగారుపేట(వయా)వెంకటగిరితాలూకా నెల్లూరు జిల్లా

జె విమలమ్మ, పి యస్. తిరుమలగిరి నల్గొండ జిల్లా

**ప్రకాశంజిల్లాకు :** జి. గోపాలరెడ్డి, బి.ఎ.బి.యిడి (సైన్స్) జడ్. పి. హైస్కూలు, వరికుంటపాడు, ఉదయగిరి తాలూకా, నెల్లూరు జిల్లా.

కె. పీరాన్, బి ఎ.బి.యిడి, పి.యస్.యు.పి. స్కూలు, వోచలం, దేవరపల్లి (వయా) చోడవరం తాలూకా, వైజాగ్ జిల్లా.

వై.త్యాగరాజు, సైన్స్ బి.యిడి, జడ్.పి. హైస్కూలు, సంగం, కోవూరుతాలూకా, నెల్లూరుజిల్లా.

**నెల్లూరు, ప్రకాశంజిల్లాలకు :** శ్రీమతి కె. ధనమ్మ, సెకండరీ గ్రేడ్, యు. పి. స్కూలు, అవనిగడ్డ, కృష్ణాజిల్లా.

**చిత్తూరుజిల్లాకు :** పి. రాజారెడ్డి, సెకండరీ గ్రేడ్, పి.యస్.యి.స్కూలు, సిడిగల్లు, బంగారుపేట (వయా) వెంకటగిరి తాలూకా, నెల్లూరుజిల్లా.

**వరంగల్లుజిల్లాకు :** పి. సోమా, గ్రేడ్ II హిందీ పండిట్, జడ్ పి. హైస్కూలు, పెద్దగోపతి పోస్టు. చింతకాని (వయా) ఖమ్మంజిల్లా.

**హన్మకొండసమితికి :** పి నరసయ్య, సెకండరీ గ్రేడ్ చేగొమ్మ (వయా) తల్లంపాడు తిరుమలాయపాలెం సమితి, ఖమ్మంజిల్లా.

మహమ్మద్ అబ్దుల్ రహమాన్, సెకండరీ గ్రేడ్ కోటపాడు, మంచుకొండ(వి.ఓ)వయా పాపటపల్లి,తిరుమలాయపాలెం సమితి.

**నల్గొండజిల్లాకు:** బి. రామచంద్రారెడ్డి, బి.ఎస్ సి. బి. యిడి. (బి. జడ్. సి) జడ్. పి. హైస్కూలు, ముచ్చెర్ల, జానికపల్లి పోస్టు, కార్చపల్లి (వయా) ఇల్లెందు తాలూకా, ఖమ్మంజిల్లా.

**హుజూర్‌నగర్‌సమితికి:** డి.సీతంరాజు, సెకండరీ గ్రేడ్, తిరుమలాయపాలెం సమితి, ఖమ్మంజిల్లా

ఎన్. ప్రతాపరెడ్డి, బి.యస్.సి. (యమ్.పి సి.) జడ్. పి. హైస్కూలు, అకుతోటపల్లి, (వయా) కడ్తల మహబూబ్‌నగర్ జిల్లా-509358.

**నల్గొండలేక హైదరాబాద్ జిల్లాలకు :** పి నారాయణశాస్త్రి, గ్రేడ్ II తెలుగు పండిట్, జడ్ పి. హైస్కూలు, ముద్విన్, కల్వకుర్తి తాలూకా, మహబూబ్ నగర్‌జిల్లా.

**ఇల్లెందు సమితికి :** కె. శేషయ్య బి ఏ. చేగొమ్మ పోస్టు, (వయా) తల్లంపాడు 507170, తిరుమలాయపాలెం సమితి ఖమ్మంజిల్లా.

**హైదరాబాద్ జిల్లాకు :** ఎ. భాస్కరరెడ్డి, గ్రేడ్II తెలుగు పండిట్, యు.పి. స్కూలు, పోతంగల్ నిజామాబాద్ సమితి నిజామాబాద్ జిల్లా.

**కరీంనగర్‌జిల్లాకు :** యమ్. వీరారెడ్డి, సెకండరీ గ్రేడ్, గవర్నమెంట్ అప్పర్ ప్రైమరీ స్కూలు, పాత మంచిర్యాల, ఆదిలాబాద్‌జిల్లా 504208

**కర్నూలు జిల్లాకు :** కె. సి. పాల్, (లెఖ్ఖల బి యి. డి.)జడ్.పి. హైస్కూలు, సంగం, కోవూరు తాలూకా నెల్లూరుజిల్లా.

(చాలామంది ఉపాధ్యాయులు కుటుంబాలకు దూరంగా ఇతర జిల్లాలలో సంవత్సరాల తరబడి కష్టనష్టాలకు లోనవుతూ కాలం గడుపుతున్నారు. వారికి తోడ్పడాలనే దృష్టితో ఈశీర్షిక ప్రారంభించాం. వివరాలు పూర్తిచిరునామాతో తెల్పితే ఈశీర్షిక క్రింద ప్రకటించగలం. సం.)




# మశూచి (SMALLPOX)

**కారణములు :** ఇది వైరస్ అను సూక్ష్మ క్రిమి ద్వారా వచ్చును. ఇవి ముఖ్యముగా మూడు క్రిముల ద్వారా వచ్చును.

1. వేరియోలా మేజర్, 2 వేరియోలా మైనర్, 3 వేక్సినియా. ఇందులో మొదటి రకము క్రిములు జబ్బును కల్గించును. ఇందులో మూడవ రకము క్రిములు జంతువులలో వచ్చును. మశూచి టీకాలు వీటినుండే తయారుచేయబడును ఇది అంటు వ్యాధి. వ్యాధి వచ్చిన వారి బట్టల ద్వారా, వాడిన వస్తువుల ద్వారా, గాలిద్వారా ఈ వ్యాధి సంక్రమించును.

**లక్షణములు :—** క్రిములు శరీరములో ప్రవేశించిన 12రోజులకు వ్యాధి లక్షణములు కన్పించును. ఈ వ్యాధి జ్వరం ఒళ్ళునొప్పులు, చలి, తలనొప్పి గొంతనొప్పి నడుము నొప్పి, దగ్గు మొదలగు లక్షణములతో ప్రారంభమగును. రోగి బలహీనముగా నుండును. మూడురోజుల తరువాత జ్వరము ఇతర లక్షణములు తగ్గి వంటినిండా దద్దురులువచ్చును మొదట ఇవి నోటిలోను, గొంతులోను వచ్చును. గొంతునొప్పిగా నుండును ఈ దద్దుర్లు మొదట చర్మముతో సమానముగానుండి తరువాత పైకివచ్చి గట్టిగ నుండును. చర్మంపై ఇవిముందుగా నుదిటిపైన కనిపించును. తర్వాత క్రమంగా చేతులపైన ఛాతీపైన, పొట్టపైన, చివరికి కాళ్ళపైనవచ్చును. చంకలలో ఇవి సామాన్యముగా కన్పించవు ముఖముపైన, చేతులచివర, కాళ్ళచివర ఎక్కువగా నుండును. పొట్టపైన తక్కువగా నుండును. చేతుల ముందు ప్రక్క, కాళ్ళకు వెనకప్రక్క ఎక్కువగా నుండును. ఈ దశ 48 గంటలు వుండును. తర్వాత దద్దురులు నీటిపొక్కులుగా మారును. ఈ మార్పు శరీరమంతటా ఒకేసారి వచ్చును. దద్దురు ప్రారంభమయిన 7,8రోజులలో నీటిపొక్కులు చీము పొక్కులుగా మారును. ఈ మార్పుతో పాటు జ్వరము వచ్చును పొక్కులు గుండ్రముగానుండి మధ్యచొట్ట ఉండును. చర్మముపై కొంచెము వాపు ఉండును ఈ చీముపొక్కులు క్రమంగా ఎండిపోయి పెంకు కట్టును. ఇది 15నుంచి 2 రోజులలో ఊడిపోవును చర్మముపై గుంటలు మిగులును పొక్కు తీవ్రతబట్టి ఈ వ్యాధి 4 రకాలు. 1. విడివిడిగా పొక్కులువచ్చుట 2 పొక్కులుఎక్కువగా నుండి ఒకదానితో ఒకటి కలిసిపోవుట 3 పొక్కులలోనికి రక్తం స్రవించుట 4 కొద్దిపొక్కులు మాత్రమే కనిపించిపోవుట ఈ రకం ముఖ్యంగా టీకాలు వేయించుకున్నవారిలో కనిపించును రెండు, మూడు, రకములు ఎక్కువ ప్రమాదకరమైనవి ముఖ్యంగా 3వరకములో పొక్కులలోనికే గాక చర్మం క్రిందకూడ వున్నప్పుడు రోగి బ్రతుకుట కష్టము.

దద్దుర్లకుముందు జ్వరము తీవ్రముగా వచ్చుట నోటినుండి ఉమ్మి ఎక్కువగా వచ్చుట 9వరోజు చర్మము వాపు రాకుండుట, లేక వాపువచ్చి వెంటనే తగ్గిపోవుట ప్రమాద చిహ్నములు

**చికిత్స :** రోగిని మంచి వెలుతురు, గాలి వచ్చు గదిలో విడిగా ఉంచవలెను. అతనికి సంబంధించిన వస్తువులన్నియు విడిగా వుంచవలెను. తలనొప్పి, వళ్ళనొప్పులు వున్న మొదటి దశలో ఎ.పి.సి మాత్రలు రోజుకు 6 చొప్పున లేక "కాలిజన్" రోజుకు మూడు మాత్రల చొప్పున వాడవచ్చును. నీటిపొక్కులు, చీము పొక్కులుగా మారు దశలో నిద్రలేకపోవుట పిచ్చిగా మాట్లాడుట వున్నపుడు "పధాడిన్" (లక యాంవిల్) ఇవ్వవచ్చును ఈ దశలో వచ్చు జబ్బును ఇతర చెడులక్షణాలను తగ్గించుటకు "పెన్సిలిన్"గాని, "టెట్రాసైక్లిన్" గాని వాడవచ్చును. చర్మమును మంచిగా వుంచుటకు పొటాసియం పర్మాంగనేట్ ద్రవముతో చర్మము తుడవవలెను. నీటి పొక్కులు వచ్చిన తరువాత డెట్టాల్ ద్రవమును నీటిలో కలిపి ఆ నీటితో తుడవవచ్చును మశూచి క్రిమును సంహరించు ప్రత్యేకమైన మందేమియు లేదు.

**నివారణ :** మశూచి టీకాలు వ్యాధి నివారణకు బాగుగా పనిచేయును ఈ టీకాలు వేయించుకొనిన 8 రోజులకు వ్యాధి నిరోధకశక్తి పెరుగును 3 నుండి 5 సంవత్సరాల వరకు ఉండును. టీకాలు వేయించుకొనిన వారిలో మశూచి సామాన్యముగారాదు. వచ్చినను చాలా తక్కువగా వచ్చి త్వరలో తగ్గిపోవును మశూచి క్రిములు సోకిన తరువాతకూడ టీకాలు వేయించుకొనవచ్చును. క్రిములు సోకిన 12 రోజుల తరువాతగాని వ్యాధి లక్షణములు కనిపించవు. కాని 8 రోజులలోనే వ్యాధి నిరోధకశక్తి పెరుగును కనుక వ్యాధి తీవ్రముగా వుండదు. ఈ వ్యాధి ఒకసారి వచ్చిన వారికి మరలారాదు టీకాలు విరివిగా వేయుటవలన ఈ వ్యాధి ప్రపంచములో అనేక దేశములతో పాటు మనదేశములో కూడా నివారింపబడినది.

# ఆటలమ్మ (CHICKEN POX)

**కారణములు:** వెరిసెల్ల అను క్రిములవలన వచ్చును. ఈ వ్యాధి చిన్నపిల్లలలో ఎక్కువగావచ్చును. ఈ క్రిములుగాలి ద్వారాను, జబ్బువచ్చిన వారిదుస్తులు, వస్తువుల ద్వారాను వచ్చును మశూచి టీకాలు దీనికి పనిచేయవు.

**లక్షణములు:** చిన్నపిల్లల్లో ఈ వ్యాధి దద్దురతో ప్రారంభమగును పెద్దపిల్లలకు, పెద్దవారికి వచ్చినప్పుడు జ్వరము, తలనొప్పి, వళ్ళునొప్పులు వుండును. ఈ దద్దురులు గుండ్రముగాను, ఎర్రగాను, చర్మముకంటే ఎత్తుగా కన్పించును. కొద్దిగంటలలో ఇవి నీటిపొక్కులుగా మారును. 1, 2 రోజులలో అవి చీముపొక్కులుగా మారును. త్వరలోనే పెంకు గట్టి 10 14 రోజులలో వూడిపోవును. ఈ వ్యాధిలోని పొక్కులన్నియు ఒకేసారిగారావు. తెరలు,తెరలుగా వచ్చును. అందువలన వివిధ దశలలోనున్న పొక్కులు ఒకేప్రదేశములోకన్పిం

## తుఫాను బాధిత ఉపాధ్యాయుల సహాయ కార్యక్రమాలకు యు.టి.యఫ్. చొరవ

దివి తాలూకా యు. టి యఫ్ ఆధ్వర్యాన అఖిల పక్ష ఉపాధ్యాయ సమావేశం శ్రీ యన్. లక్ష్మీనారాయణగారి అధ్యక్షతన 18-12-77న అవనిగడ్డ, బోర్డు హైస్కూలులో జరిగింది. ఈ సమావేశానికి వివిధ ఉపాధ్యాయ ప్రతినిధులు హాజరయ్యారు. శ్రీ కె. నారాయణరావు (అధ్యక్షులు యు.టి.యఫ్) దానికి హాజరై తుఫాన్ బాధితులకు చేకూర్చవలసిన సహాయ సహకారాల్ని వివరించారు.

తొలుత ఈ తుఫాను ఉప్పెనలకు గురియైయున్న వారికి పంచాయి సానుభూతుల్ని తెల్పారు. పిదప యు. టి. యఫ్. కు చెందిన శ్రీయుతులు పి. సోమయ్య, కె జగన్నాధరావు, ఎ రామకోటరావు యమ్. కృష్ణమూర్తి ఆర్. వెంకటరత్నంగార్లు, ఎ పి టి.యఫ్ కు చెందిన శ్రీ కె. కృష్ణమూర్తి, యన్.టి యు కు చెందిన యన్. లక్ష్మీనారాయణ ప్రభృతులు తుపాను బాధితోపాధ్యాయుల కష్టనష్టాల్ని వారికి సాయపడవలసిన ఆవశ్యకతను రాల్ని సభ్యుల దృష్టికి తెచ్చారు.

కోస్తా ప్రాంతాలలోని పాఠశాలలు పనిచేయటానికి వసతిరానంతగా ధ్వంసమయ్యాయని, ఉప్పెన సోకిన సముద్ర తీర ప్రాంత గ్రామాలలో గల దాదాపు 24 పాఠశాలలు నామ రూపాలు లేకుండా పోయాయని, ఈ పాఠశాలల్లో పంచాయితీ సమితి, ఆర్ సి యం, సి బి.యం యాజమాన్యాలు నడిపేవి ఉన్నాయని వాటికి చెందిన ఉపాధ్యాయులు, విద్యార్థులు పలువురు మరణించారని, ఒక్క మండపాక గ్రామంలోనే 280 మంది విద్యార్థులకు 90 మంది మాత్రమే బ్రతికియుండవచ్చారని. మరో పాఠశాలలో 80 మందికి 20 మంది మిగిలారని, అలాగే 7 గురు టీచర్లు విద్యుక్త ధర్మాల్ని నిర్వహిస్తూ ఉప్పెనకు బలి అయ్యారని, ఇంకా పలువురు పిల్లల్ని, భార్యల్ని, బంధువుల్ని కోల్పోయారని వారు వివరించారు.

అంతేగాక ఈనాడు ఆ గ్రామాలలో మతి స్థిమితంలేని స్థితిలో బాలబాలికలు ఉపాధ్యాయులు కాలంగడుపుతున్నారని పాఠశాలలు నడుపుతున్న యాజమాన్యాలు ఏమి చేయాలో తెలియనిస్థితిలో ఉన్నాయని, కొన్నినెలలవరకు పూర్వస్థితిలోనే అవిచ్చే పరిస్థితి లేదని, కొంచెంగట్టిగావున్న భవనాల్లో కూడా సహాయకార్యక్రమాలు నిర్వహించేవారు నివాసముంటున్నారనీ, కోడూరు నాగాయలంక పాఠశాలల్లో తుపానుబాధితులు తలదాచుకొంటున్నారని, ఈ స్థితిలో చిరకాలం పాఠశాలలు పనిచేయాలని అధికారులు ఆర్డర్లు ఇచ్చారని, చనిపోయినవారు చనిపోగా మిగిలినవారు చిరకాలందాక విపరీత దైన్యస్థితులలో చిక్కుకొన్నారని కళ్ళకు కట్టినట్లు ఆ ప్రాంతంలోగల పరిస్థితిని తేటతెల్లం చేశారు.

పిదప సహాయ కార్యక్రమాలు సాగించేందుకు శ్రీ చంద్రశేఖరరావు (ప్రిన్సిపాల్ అవనిగడ్డ) శ్రీ యన్. లక్ష్మీనారాయణ (హెడ్ పి, కోడూరు) శ్రీ యమ్. కృష్ణమూర్తి (పి యస్ యు పి, అవనిగడ్డ) శ్రీ జి. రాజేశ్వరరావు (ఆర్. సి. యం. యు. పి. స్కూల మండపాకల) శ్రీ వి రాఘవరావు (బోర్డు హైస్కూలు అవనిగడ్డ) గార్లతో అఖిలపక్ష ఉపాధ్యాయ కమిటీ ఎన్నుకోబడినది.

**సహాయక కార్యక్రమాలు:** 21-12-77న బోర్డు హైస్కూలు, అవనిగడ్డలో గుడివాడ అఖిలపక్ష ఉపాధ్యాయుల పక్షాన దివిసీమ బాధితోపాధ్యాయులకు దుప్పట్లు, వంట పాత్రలు (4 వేల ఖరీదైనవి) పంచటం జరిగింది. గుడివాడకు చెందిన శ్రీయుతులు కె. కృష్ణమూర్తి, పి. వెంకటరత్నం, కె పాపారావు మొదలగు ఉపాధ్యాయులు స్వయంగా ఉప్పెన బాధిత ఉపాధ్యాయులకు వాటిని పంచారు. ఉప్పెనలో మరణించిన శ్రీ దోవారి సరస్వతిగారి కుమారునికి (లయోలా కాలేజీ విద్యార్థి) రు. 200 లు రొఖ్ఖం అందించారు. మిగిలిన దుప్పట్లు, వంటపాత్రలు స్థానిక అఖిలపక్ష ఉపాధ్యాయ కమిటీకి అందజేశారు.

లక్ష్మీపురం సెంటర్ క్లాస్, మంగళాపురం జిల్లాపరిషత్ హైస్కూలు టీచర్లు రు 265లు విరాళాలు ప్రోగుచేసి ఉప్పెనలో మరణించిన ఉపాధ్యాయ కుటుంబాలకు, సర్వస్వం కోల్పోయిన కుటుంబాలకు మరొక 50 మందికి శ్రీ పి. సోమయ్యగారి ఆధ్వర్యంలో 10-12-77 న వంటపరికరాలు, వస్త్రాలు పంచటం జరిగింది.

ఇంతేగాక శ్రీ పి సోమయ్య (కృష్ణాజిల్లా యు.టి యఫ్. ఉపాధ్యక్షులు) నాగాయలంక శిబిరంలో ప్రజారక్షణ దళాలకు తోడుగా నుండి రాత్రింబవళ్ళు ఉప్పెన బాధితుల సహాయక చర్యల్లో తోడ్పడి గర్వింపదగిన కార్యక్రమాల్ని నిర్వహించారు.

---

## అశ్రుగీతాలు

**శ్రీ యస్. మనోహర్, నల్గొండజిల్లా**

మీరు దిద్దపెట్టిన అక్షరాలు
ఇంకా చెరిగి పోకముందే
రిజిష్టర్‌లో మీకు చేసిన సంతకాలు
సిరాతడి యింకా ఆరిపోకముందే
మా కళ్ళ మీ బ్రతుకులు నీటిపాలై పోయాయా?
ఈ లోకాన వృద్ధి కాదగిన
ఎన్నెన్నో విద్యల, వజ్రాల ప్రతిమూర్తులు
కాళరాత్రి గర్భాన జలసమాధి అయ్యాయా?
— మీరంతా మా కన్నీటి గీతికలు!
కలకాలం అరని కన్నీటి చారికలు!

---

చును. ఈ పొక్కులు మొదట నోటి వల వచ్చును. చర్మముపై మొదట వీపు మీద, ఛాతిమీదవచ్చి క్రమంగా చర్మమంతటా వ్యాపించును. కాళ్ళచివర, చేతులచివర, ముఖముపైన ఈ దద్దురులు తక్కువగ నుండును. ఈదద్దురులు చంకలో కూడా కన్పించును. క్రిములు సోకిన 15రోజులకు వ్యాధిలక్షణములు కన్పించును వళ్ళంతయు దురదపుట్టును.

**చికిత్స:** మశూచివలెనే దీనికి చికిత్సచేయవలెను. కాని ఇది మశూచివలె ప్రమాదకరమైనదికాదు.

# ఓ సముద్రుడా!

శ్రీ జి. లక్ష్మారెడ్డి, మ. నగర్ జిల్లా

ఓ సముద్రుడా!
అర్భ దరిద్రులమైన మాకు
ఈ దుర్భర ఉపద్రవం లేమిటి?
కరిగిపోయిన జీవితాలూ
మురిగిపోయిన శవాలూ
అమాంతంగా నీ పొక్కను వెళ్ళగక్కి
మమ్ము... మా పిల్లల్ని... మా ఇళ్ళనూ
కొల్లగొట్టుకు పోయావా?
ఓ సముద్రుడా!
ప్రళయ భీకర రుద్రుడా!

---

## ఉప్పెన పిప్పిచేసిన రిటైర్డ్ ఉపాధ్యాయుల ఉదంతాలు

శ్రీ వి. వెంకట్రావు ఆర్. సి. ఎం. మండపాకలో గత జూలైలో రిటైరయ్యారు. అయినా 19-11-77 (ఉప్పెనరోజున) భావదేవరపల్లి సెంటర్ క్లాసులో సన్మానించే కార్యక్రమం నిర్ణయి పబడింది. కాని ఆరోజే లింగారెడ్డి పాలెం స్వగృహంలో ఉప్పెనకు బలిఅయ్యారు (వీరితో మొత్తం ఉప్పెనకు బలియైన వీరు 9 మంది)

శ్రీ ఎం సత్యనారాయణ (పి ఎస్ భావదేవరపల్లి), ఆరోజే వీరికి కూడ సెంటర్ క్లాస్‌లో సన్మానం జరగవలసివుంది. కాని తుపాన్ గాలికి కొట్టుకుపోయి బజారులో స్పృహతప్పి పడిపోయారు. ప్రక్క ఇళ్ళవాళ్ళు ఎలాగో ఇంటికి చేర్చి స్పృహ తెప్పించారు. ఆపైన ఉప్పెనరాగా ఎలాగో చెట్టుకొమ్మ ఆధారంగా బ్రతికి బయటపడ్డారు.

## సాహసోపేతమైన ఓ ఉపాధ్యాయుని ఉదంతం

శ్రీ పెండ్యాల వెంకట కృష్ణారావు ఐ.ఓ.సి. హైస్కూలు కోడూరు పి యు.టి బదిలీగాకు ఎదురుచూస్తూ హైస్కూల్లో నే వేచివుండగా ఉప్పెన ముంచుకు వచ్చింది. కట్టుబట్టలతో తల దాచుకోటానికి స్కూల్లో ప్రవేశించిన 70 మందికి ఆశ్రయమిచ్చి, ఉప్పెన హెచ్చరిక ముందుగా చేసి, వారందరిని బలవంతాన బ్రతిమలాడి, పాతకాల గదులపైగల యాంగులర్స్‌పై నేల బల్లలు చెక్కలు వేసి, అటకలా తయారుచేసి, అందరిని ఎక్కించి చివరికి తనకు స్థలం లేనందువ యాంగులర్స్‌కు చుట్టుకుపోయి అందరిని రక్షించారు.

## ప్రకాశం జిల్లా, ఉలవపాడు సమితిశాఖ ఆదర్శకృషి

యు టి. యఫ్ పిలుపునందుకొని సమితి ఉపాధ్యాయులందరు రు.10లు చొప్పున విరాళమియటం జరిగింది. దాని నుండి రు 5/- చొప్పున ముఖ్యమంత్రి తుపాను నిధికి జమకట్టి మిగిలిన సొమ్ము జిల్లాశాఖ సేకరించిన సొమ్ముతో కలిసి చీరాల తాలూకాలో తుపాను బాధిత టీచర్లకు అందిచటానికి నిర్ణయించుకొన్నారు. దానికి సహకరించిన ఉపాధ్యాయ సోదరులందరికి సమితిశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. కోటయ్య అభినందన లందజేశారు.


Phone No. 78

V. G. S. GOLDEN GUIDES

6th Class to 10th Class Intermediate & all Degree courses for all subjects

7 th Class
All Text papers & Pocket Guides

10 th Class
MINI POCKET GUIDES

Intermediate
All text Papers

6th Class to 10th Class Science, Social studies, English Record Books,

Railway service Commission & public service Commission Guides, General Books, Novels and Dramas.

For Copies
V.G.S. PUBLISHERS
AMALAPURAM-533 201


---

## కాపాడరండి!

శ్రీ పట్టికొండ రామకోటయ్య, ఖమ్మంజిల్లా

చుట్టు శవాలు - గుట్టలూ జంతువులు
తింట కనకూ లేదు - తాగ నీరూ లేదు
కళ్ళు తెరిచి చూలు - కంకాళములె అన్నీ
కదలి రండోయ్ మీరు - కాపాడ రండోయ్!

---

## కర్తవ్యం

శ్రీ సూదా కోటేశ్వరరావు, గుంటూరుజిల్లా

గూడు లేక నీడ లేక
అదలేక అంగ వస్త్రములేక
అప్పుగోప్పులు అంధకారైన
ఆ వన్నులను, అన్నార్తులను
చేరదీసి, సేవదీర్చి, దారి చూపాలి!
వెన్ను నిమిరి, కన్ను తుడిచి
గుండె దిటవు కూర్చాలి!

# ప్రత్యక్ష పోరాటాలు - ఫలితాలు

**నెల్లూరులో:** జిల్లా ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి 7-11-77న జడ్ పి కార్యాలయం ఎదుట 70 మందితో ధర్నా విజయవంతం చేయబడింది.

ఫలితంగా సి. డి వాయిదాల కొరకు 8-11-77న అన్ని సమితుల అధికారులు, జడ్ పి. అకౌంట్స్ ఆఫీసర్ హైదరాబాద్ వెళ్ళి త్వరగా చెక్కులు రావటానికి కృషి చేశారు. ఒంజమూరు సమితికి మొదటి వాయిదా చెక్కు వచ్చింది. 28-11-77న కలెక్టర్‌గారి కార్యాలయంలో జరిగిన జిల్లా సమన్వయ సమావేశంలో ఉపాధ్యాయుల కోర్కెలన్నీ చర్చించబడి అనుకూల నిర్ణయాలు చేయబడ్డాయి. ఈవిధంగా మొదటిసారిగా ప్రత్యక్ష కార్యక్రమాన్ని జయప్రదం చేసిన సంస్థగా యు టి యఫ్. గుర్తింపు పొంది పురోగమిస్తున్నది. పై ధర్నా పోరాటానికి శ్రీ యం. మాధవరావు (యం.యల్.సి) పూర్తిగా సహకరించారు

**కాకినాడలో:** తూ గో జిల్లాశాఖ ఆధ్వర్యాన కాకినాడలో 19-12-77న 300మందితో ఊరేగింపు, ధర్నా జయప్రదంగా జరిగింది. ఆఉదయం జిల్లాయందలి 20 సమితుల నుండి, 9మునిసిపాలిటీల నుండి వచ్చిన 300పైగా ఉన్నఉపాధ్యాయులు దిక్కులు పిక్కటిల్లే నినాదాలతో ఊరేగింపుగా వెళ్ళి డి యి.ఓ., జడ్ పి. కలెక్టర్ ఆఫీసులముందు ధర్నా చేశారు. దానిలో గణనీయ సంఖ్యలో ఉపాధ్యాయినులు కూడాపాల్గొన్నారు.

ఫలితంగా ఆయాఅధికారులు యు టి యఫ్ ప్రతినిధుల్ని పిల్చి సమస్యా పరిష్కారానికి తగు హామీలిచ్చారు. ఉపాధ్యాయ సంఘటితశక్తి దేన్నైనా సాధించగలదని ధర్నా పోరాటం రుజువుచేసింది

**ఖమ్మంలో :** సర్వీసుల క్రమబద్ధీకరణ, ఎయిడెడ్ స్కూళ్ళకు గ్రాంటు రిలీజు, అక్రమ బదిలీల సవరింపు మొదలగు సమస్యల పరిష్కారానికై జిల్లా యు టి.యఫ్ ఇచ్చిన పిలుపు ననుసరించి 28-12-77 న ఖమ్మం డి. యి ఓ ఆఫీసు ముందు 200 మంది ఉపాధ్యాయ, ఉపాధ్యాయినులు ధర్నా చేశారు. మొదట 150 మంది టీచర్లు ప్లకార్డులు, కోర్కెల నినాదాలతో పట్టణ ముఖ్య వీధులగుండా ఊరేగింపు జరిపారు. దానిలో 20 మంది ఉపాధ్యాయినులు కూడా పాల్గొనటం ఒక విశేషం.

ధర్నా శిబిరానికి వివిధ ప్రజా సంఘాల నాయకులు వచ్చి తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఆ సాయంత్రం కలెక్టర్‌గారు చొరవ తీసుకొని డి.యి ఓ, పి ఇ.ఓ.గార్ల సమక్షంలో ఉపాధ్యాయ ప్రతినిధులతో చర్చలు జరిపి సమస్యా పరిష్కారానికి అనుకూల నిర్ణయాలు చేశారు

**మొగల్తూరులో:** సమస్యాపరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం చూపినందున నల్లబ్యాడ్జీలతో నిరసన వారం జరిపి, 14-12-77న సమితి ఆఫీసుముందు నిరవధిక రిలేనిరాహారదీక్ష కొనసాగించబడింది. జిల్లాలో వివిధ సమితి కార్యకర్తలు 100 మందిదాకా శిబిరానికి వచ్చి తమ సంఘీభావాన్ని వెల్లడించారు. 2 రోజుల దీక్షానంతరం బి డి ఓ సమన్వయ సమావేశం జరిపి చాలావరకు సమస్యలు పరిష్కరించారు

అయితే ఆ తర్వాత బి డి ఓ. కక్షసాధింపు చర్యలకు తలపడి నోటీసులు, మెమోలు ఇచ్చారు. సమితి యు.టి.యఫ్ శాఖ అధ్యక్షులు శ్రీ హెచ్. వెంకటశెట్టిగార్ని పెరవలి సమితికి సరెండర్ చేశారు. దానిపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామి శ్రీ డి. శివరామరాజు (యం.యల్ సి)గారితో కలిసి 17-1-78న జడ్ పి. ఛైర్మన్‌ను కలిసి తమ అసమ్మతి తెలియచేయటం జరిగింది విషయం పరిశీలించి పైకక్షాచర్యను సరిదిద్దగలనని వారు హామీ యిచ్చారు.

**గణపవరంలో :** బాపిరాజు ధర్మసంస్థల అధ్యాపకుల ఆమరణ నిరాహారదీక్షకు తోడ్పాటునందిస్తూ 20-12-77న ఆకివీడు, గణపవరం, నల్లజర్ల సమితులకు చెందిన కార్యకర్తలు నిరాహారవ్రతం పూనారు. 21 వ తేదీన దీక్షాపరులకు మద్దతుగా బంద్ జరపబడింది వివిధ సమితులకు చెందిన 50 మంది కార్యకర్తలు ఆ రోజు ఊరేగింపు చేసి, శిబిరం వద్ద జరిగిన సభలో త్యాగాల్ని బలపరుస్తూ ప్రసంగించారు.

★



ఖమ్మంలో ధర్నా దృశ్యం

ఆఫీస్ ఫోన్ : 74726 | రెసిడెంట్ : 61644 | ఆటోనగర్ : 86-328

# శ్రీ సూర్యా మోటార్‌వర్క్స్

బీసెంటు రోడ్, గవర్నరుపేట, విజయవాడ-2

పయనీర్సు ఇన్ ఆటోమొబైలు ఇండస్ట్రీ అన్ని రకములైన ఆటోమొబైల్సు పను కు,
అన్నిరకముల లేత్ వర్క్సుకు ఆధునిక యంత్రములపై, అనుభవముకల పనివారిచే
సకాలంలో రిపేర్సు చేయబడును.

మెట్కో మెటల్ స్ప్రేయింగ్ మా ప్రత్యేకత

---

With the best compliments from :

Grams : AGRICULT

Phones : Office : 74199
Factory : 85-373

# NAVABHARAT AGRICULTURAL & COMMERCIAL CORPORATION

Prakasam Road, Governorpet, P. B. No. 365, VIJAYAWADA-520002

Branch : 11-4-650, Lakdi-ka-pul, HYDERABAD-500004.

Phone : 32848

Dealers :

HARSHA, HINDUSTAN 50 H. P. TRACTORS

Manufacturers :

AGRICULTURAL IMPLEMENTS, TRAILERS AND WATER TANKERS FOR ALL MODELS OF TRACTORS

DEALERS :

All kinds of Tractor Spare parts for all Models of Tractors, Tyres, Tubes, A. D. V. Sets and accessories.

స్థాపితం: 1939 సం॥ ఫోన్లు: 73467, 77052

# లక్ష్మీ జనరల్ స్టోర్సు

బీసెంటురోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2

నాణ్యము, మన్నిక, గ్యారంటీ రంగులుగల అన్నిరకముల వస్త్రములను మాత్రమే సరసమైన ధరలకు సప్లయి చేయుటలో ఆంధ్రదేశమునందు ప్రఖ్యాతి చెందిన ఏకైక సంస్థ.

గ్యారంటీ రంగులు నాణ్యమైన అసలు వెండి బంగారు జరీతో తయారు చేయబడిన డీలక్సు అండ్ స్పెషల్ క్వాలిటీ కంచి, ధర్మవరం, బెంగుళూరు, బెనారస్, అరణి పట్టుచీరలు, 100% టెరిలిన్, టెరికాటన్ దిగ్విజయ ఉలెన్ మిల్సు టెరీన్, టెరిఫూల్ షర్టింగులు, కోటింగులు సప్లయి మా ప్రత్యేకత ఒ. సి. యం. మిల్సు.

తక్కువ ధరలను చూచి నకిలీ రకములనుకొని మోసపోకండి. నేత చీరెలు రంగు పోయినచో వాపసు

## లక్ష్మీ డిపార్టుమెంటు స్టోరు ఫోన్ : 75033

బీసెంటురోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2

అత్యుత్తమమైన అహారపదార్థములను సేకరించి పరిశుభ్రముగాబాగుచేయించి ప్రజానీకమునకు సప్లయిచేయవలెననే మహదాశయముతో ప్రారంభింపబడి ప్రజల మన్ననలను పొందుతూ దిగ్విజయంగా నిర్వహించబడుచున్న ఆంధ్రదేశమునందలి మొట్టమొదటి డిపార్టుమెంటుస్టోర్.

నాణ్యమైన వస్త్రములు, పట్టుచీరెలు, టెరిలిన్స్ టాయిలెట్లు, ఫ్యాన్సీ సామానులు వగైరా లభించును.

నాణ్యతకు, నమ్మికకు, శుభ్రతకు ప్రఖ్యాతి చెందినది. విజయవాడ వచ్చినప్పుడు తప్పక మా షాపునకు దయచేయండి.

## లక్ష్మీ షో రూమ్ ఫోన్ : 77055

బీసెంటురోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2

ఆంధ్రదేశములో మిక్కిలి పెద్దదైన ప్రత్యేక అధునిక బిన్నీ బట్టల షాపు

నాణ్యములో, మన్నికలో, రంగుల గ్యారంటీలో ధర సరసత్వములో ప్రపంచ ప్రఖ్యాతి చెందిన అన్ని రకముల బిన్నీ వస్త్రములు మావద్ద కోకొల్లలుగా మిల్లువారి చేతను, ప్రభుత్వమువారి చేతను నిర్ణయింపబడిన కంట్రోలు ధరలకు లభించును.

స్కూలు పిల్లల యూనిఫారములకు కావలసిన అన్ని రకముల వస్త్రములును లభించును.

కాకిడ్రిల్లు, ఖాకీడ్రిల్లు తెలుపుడ్రిల్లు రకముల స్టాఫ్ యూనిఫారముల నిమిత్తము పెద్ద మొత్తములు సప్లయి చేయగలము.

## లక్ష్మీ సిల్కు హౌస్

రామచంద్రరావురోడ్డు, సూర్యారావుపేట, విజయవాడ.

విజయవాడ గవర్నరుపేట తూర్పు ప్రాంతవాసులకు అందుబాటులో వుండుటకే భారీ ఎత్తున నూతనముగా ప్రారంభింపబడిన అధునిక ఫాషన్ వస్త్రవములషాపు, అన్నిరకముల నాణ్యమైన, గ్యారంటీ కల మిల్లు చేనేత, సిల్కు, టెరిలిన్, పోలియస్టర్, వులెన్, టెరిఫూల్ వస్త్రములు రిటైలుగాను, హెూల్ సేల్ గాను సరసమైన ధరలకులభించును.

## M/s. శిష్టా లక్ష్మీపతి శాస్త్రి (ఫరం) ఫోన్ : 77052 Extn.

లక్ష్మీ జనరల్ స్టోర్సు మేడమీద 2 వ అంతస్థులో

బ్రాంచి: కాంగ్రెసు ఆఫీసురోడ్డు, విజయవాడ-2

మా వద్ద స్త్రీల డ్రెస్ మెటీరియల్ రకములు, రూబియా లాన్స్, ప్రింటు లాన్సు, చికిన్ ఫుల్ వాయిల్స్ సెల్ఫ్ డిజైనులుగల చికెన్ లాన్సు, పిల్లల రెడీమేడ్ గౌన్లు, ఫ్రాకులు, బాబా సూట్లు, గ్లాస్కో మల్లులు—గ్యారంటీ రంగులు కలవి సరసమైన ధరలకు లభించును.

పిల్లల స్కూలు యూనిఫారము బట్టలు అన్ని స్కూళ్ళవి విరివిగా లభించును.

24

# యు. టి. యఫ్. రాష్ట్ర వ్యాప్త ఆందోళనా కార్యక్రమం

## 78 ఫిబ్రవరి 13న కలెక్టర్ ఆఫీసుల ముందు ధర్నా రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశ నిర్ణయం

ఉపాధ్యాయులకు లోగడగల అనేక సౌకర్యాలు కోల్పోవటం, విద్యాభివృద్ధికి భంగకరంగా ఉన్న అదనపు బాధ్యతల్ని విద్యారంగంపై మోపటం, ప్రభుత్వ హామీలు అమలు జరగకపోవడం మొదలగు ఉపాధ్యాయుల సమస్యలపై దశలవారీ రాష్ట్ర వ్యాప్త ఆందోళనా కార్యక్రమం చేపట్టాలని ప్రథమ దశగా ఫిబ్రవరి 13 న రాష్ట్రంలోగల అన్ని కలెక్టర్ ఆఫీసుల ముందు ధర్నా నిర్వహించాలని విజయవాడలో 1978 జనవరి 10, 11 తేదీలలో శ్రీ కె. నారాయణరావు అధ్యక్షతన జరిగిన యు.టి.యఫ్. జనరల్ కౌన్సిల్ తీర్మానించింది.

ఈ జనరల్ కౌన్సిల్‌కు 18 జిల్లాలనుండి కొంతమందికి పైగా సభ్యులు హాజరయ్యారు. ఉద్యమం కరవేగంతో ఉవ్వెత్తున ముందుకు పురోగమిస్తున్న సందర్భంగా వేలాది ఉపాధ్యాయులు విస్ఫోటిత నయనాలతో యు.టి.యఫ్. వైపు ఆశాజీవంగా వీక్షిస్తున్న సమయంలో జరిగిన యీ సమావేశానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది.

శ్రీ గంగిశెట్టిగారి జాతీయ గీత గానంతో సమావేశం ప్రారంభమయింది. తుఫాను ఉప్పెన ప్రమాదంలో మరణించిన వారికి సమావేశం ముందుగా తమ గాఢ సంతాప సానుభూతుల్ని తెల్పింది.

అధ్యక్షులు తమ తొలిపలుకులలో పాలకులు విద్యారంగంపై చూపుతున్న నిర్లక్ష్యం, ప్రణాళికల కేటాయింపులో విద్యకు జరుగుతున్న అన్యాయం తాము వెలకొల్పిన కమిటీ రిపోర్టుల్ని తామే ఉల్లంఘించుకున్నతీరు సోదాహరణంగా వివరించారు.

ప్రధాన ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామి సంఘ కార్యకలాపాల నివేదిక ప్రవేశ పెట్టేరు. దేశరాజకీయ పరిస్థితులు, దేశవ్యాప్తంగా జరుగుతున్న ఉద్యోగుల పోరాటాలు, వాటికి యు.టి.యఫ్. అందిస్తున్న అండదండలు, విద్యారంగంపై రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, సమితులలో జిల్లాలలో యు.టి.యఫ్. శాఖలు నిర్వహించిన ప్రత్యక్ష పోరాట కార్యక్రమాలు, సంఘం తరపున నడిపిన రాయబారాలు, పరిష్కరించిన సమస్యలు తుఫాను బాధితుల వివరాలు, సహాయ కార్యక్రమాలు సాగుతున్న తీరు, సంఘపత్రిక విషయమై చేసిన కృషి. కృష్ణాజిల్లా శాఖ ఉపాధ్యక్షుడు శ్రీ పి. సోమయ్య చేస్తున్న అపూర్వ కృషి సభ్యుల ముందుంచారు.

శ్రీ యం. నరహరి (హైదరాబాద్. బ్రాంచి కార్యాలయ కార్యదర్శి) తననివేదికలో బ్రాంచి కార్యాలయం సాగించిన కరస్పాండెన్స్, రాయబారాలలో, రాజధానిలో జరిగిన పోరాటాల్లో తమ భాగస్వామ్యం వివరించారు.

తరువాత శ్రీ మైనేని వెంకటరత్నం పత్రికా నివేదిక సమర్పిస్తూ ఉద్యమ వాణిగా పత్రిక పురోగమిస్తున్న తీరు ఉపాధ్యాయుల ఆదరణ, పత్రికా జనరల్ క్యాంపెయిన్ దిగ్విజయం చేయాల్సిన అవసరం తెలపరిచారు.

ఏడవ శ్రీ వి. రాజు (శ్రీకాకుళం) శ్రీ వి సూర్యనారాయణ రాజు (తూ. గో) శ్రీ ఎన్ ఆర్ పాలిశెట్టి (ప గో) శ్రీ కం. వేసురత్నం (కృష్ణా) శ్రీ కె. అంజిరెడ్డి (గుంటూరు) శ్రీ డి. రామిరెడ్డి (ప్రకాశం) శ్రీ టి. కొండాచారి (నెల్లూరు) శ్రీ టి. కృష్ణనాయుడు (చిత్తూరు) శ్రీ బి. గురుస్వామి (కర్నూలు) శ్రీ డి. రామచంద్రయ్య (ఖమ్మం) శ్రీ ఐ. మల్లయ్య (వరంగల్) శ్రీ వి. సత్యనారాయణ (నల్గొండ) శ్రీ వి సుబ్బారావు (అదిలాబాద్) శ్రీ కె హనుమంతరెడ్డి (మ. నగర్) శ్రీ యం. నరహరి హైదరాబాద్ ఆయా జిల్లాల రిపోర్టుల్ని ప్రవేశ పెట్టారు.

చర్చలలో శ్రీయుతులు వి. విశ్వనాథం, యం. కోటయ్య, వి శ్రీరాములు, కె. బ్రహ్మాజీరావు, యం రామన్న సి. హెచ్ రాజారావు వి. కృష్ణమూర్తి, యం. పోతురాజు. ఆర్ విశ్వనాథరాజు, యి. సత్యనారాయణమూర్తి, యి. అప్పారావు సి హెచ్ గోపాలరాజు, ఎ. వెంకటేశ్వర్లు డి. సుబ్బారావు, కె గంగిసెట్టి, వై. ఎల్ నారాయణ, రామగోపాల్, మొదలగు వారు పాల్గొన్నారు.

చర్చలకు ప్రధాన కార్యదర్శి ప్రధాన సంపాదకుడు జవాబిచ్చిన తర్వాత నివేదికలు ఏకగ్రీవంగా ఆమోదింపబడినాయి.

## విద్యా గోష్ఠి

మధ్యాహ్నం జరిగిన విద్యాగోష్ఠిలో శ్రీ కె. నారాయణ రావు ప్రసంగిస్తూ 'విద్యను ఉమ్మడి జాబితానుండి తొలగించి రాష్ట్ర జాబితాలో చేర్చవలసిన ఆవశ్యకత, వివరించారు.

వివిధ జాతుల, భాషల సంస్కృతి సంప్రదాయాలతో గూడిన మనదేశంలో ఆయా జాతుల, భాషల వికాసానికి విద్యను రాష్ట్ర జాబితాలోనే ఉంచాలని, ఇప్పటికే రాష్ట్రాల హక్కులు హరింపబడి నామమాత్రావశిష్టంగా తయారైనవన్న వాదన బలంగా ఉండగా, ఏవేవో సాకులు చూపి విద్యను ఉమ్మడి జాబితాలోనే కొనసాగించమనటం అవివేకమనీ, రాష్ట్రాలు బలంగా ఉంటేనే కేంద్రం బలంగా ఉటుందని వివరిస్తూ ఇలా అన్నారు.

ఫెడరల్ రాజ్యాంగ పరిభాషలో 'ఉమ్మడి' అనేపదానికి స్థానంలేదని ఉంటే కేంద్రాధికారం లేకపోతే రాష్ట్రాధికారం ఉండాలని రాజ్యాంగ నిపుణులు వాదిస్తూ ఉన్నదశలో పశ్చిమ బెంగాల్ వామపక్ష ప్రభుత్వం రాష్ట్రాల హక్కులు యింకా పెంచాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్న స్థితిలో 'ఉమ్మడి' అనేపదానికి తావేలేదని ఉద్ఘాటించారు.

## అపసవ్య వాదనలు

విద్య ఉమ్మడి జాబితాలో ఉంటే కేంద్ర నిధులు తేలిగ్గా లభిస్తాయని పరీక్షల కండిషను బాగు టాయని. దేశమంతా ఒకే విధానమే గౌరవాయని దేశ సమైక్యత సిద్ధిస్తుందని ఉపాధ్యాయుల్లో కొందరు భ్రమలు రేకెత్తిస్తున్నారు. పోరాడనిదే ఏ కార్యక్రమ

వేరువేరని స్థితివుండగా, దానికి సిద్ధం చేయటానికి బదులు అలా క్రమంల్లో ముంచటం అన్యాయమని ఒక్కొక్క అంశం వివరిస్తూ ఇలాఅన్నారు.

## కేంద్ర విధులు

42 వ రాజ్యాంగ సవరణద్వారా ఉమ్మడి జాబితాలో చేర్చిన విద్య, వ్యవసాయం, అడవులు మొదలైన వాటికి అది అమలులోకి వచ్చిన రెండేళ్ళలో న్యాయమైన కేంద్ర నిధులు రాష్ట్రాలకు లభించలేదు. పక్షపాతయుతమైన కేటాయింపులే జరుగుతున్నాయి. అసలు విద్యాభివృద్ధిమీద కేంద్రానికి ఆసక్తే లేదు 5వ పంచవర్ష ప్రణాళికలో మొదట విద్యకు 3360 కోట్లు కేటాయించి చివరికి అవద్దు 1200 కోట్లకు దిగజార్చబడింది. మొత్తం బడ్జెట్‌లో విద్యకు 10 శాతం కేటాయించబడాలనే కోఠారి కమిటీ సిఫార్సు గంగలో కలపబడింది. ఆయా రాష్ట్రాలు ఎక్సైజు మొదలగు వాటిల్లో ఎక్కువ కోటాకు డిమాండు చేయటం ద్వారా అధిక వనరులు పెంపొందించుకొని, ఆ రూపంలో రాష్ట్రాల హక్కుల్ని కాపాడుకొంటూ, అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించటం తప్ప మార్గాంతరంలేదు.

## సర్వీస్ కండిషన్లు, స్కేళ్లు

42 వ రాజ్యాంగ సవరణ ద్వారా విద్యను ఉమ్మడి జాబితాలో చేర్చిన తర్వాత సర్వీస్ కండిషన్లు, స్కేళ్ళు ఏమాత్రం పెరిగాయో ఒక్కసారి పర్యాలోచిస్తే ఉన్నహక్కులు ఊడటం లేదా భారం మోపబడటం తప్ప జరిగిందేమీ లేదు. ఏమైనా సాధించుకొంటే అవి సంఘటిత శక్తితో పోరాడి సాధించుకొన్నవే! ఎక్కడవున్నా పోరాడందే ఎవరూ ఏమీ పొందలేదు. కనీస సౌకర్యాల కోసం కేంద్రోద్యోగులు ఇప్పటికీ పోరాడుతున్నారు.

అలాగే కేంద్రం కంటే మెరుగైన స్కేళ్లు కర్నాటక, అస్సాం, నాగాలాండ్ మున్నగు రాష్ట్రాల్లో వున్నాయి. ఏ రాష్ట్రానికా రాష్ట్రం నిలదొక్కుకొని పోరాడి సాధించుకున్న సౌకర్యాలవి. పశ్చిమ బెంగాల్ మున్నగు రాష్ట్రాల్లో రిటైర్‌మెంట్ వయస్సు 62 సం॥లుగా వుంది. రాష్ట్రాలు తమ వనరులను అభివృద్ధి చేసుకోవటం ద్వారా ఆ సదుపాయాలు సాధ్యం అయ్యాయి. ప్రజా వాంఛకు అనుగుణంగా ప్రజలతో కలిసి మనం పోరాడినప్పుడే ఏ కోర్కెలైనా నెరవేరతాయిగాని ఒంటెత్తు పోకడల వలన సాధ్యంగావు.

ఇప్పటికీ కేంద్రాధీనంలోగల అండమాను, నికోబారు, మణిపూరు మొదలగు కేంద్రపాలిత ప్రాంతాలు అన్నివిధాల వెనుకబడే ఉన్నాయి. విద్యపై అనాసక్తిగల కేంద్రం ఉమ్మడి జాబితాలో ఉన్నంత మాత్రాన ఏదో జరగబెడుతుందనే వాదన అర్థంలేనిది.

అదీగాక ఉమ్మడి జాబితాలో ఉన్నవాటిపై అంతిమ నిర్ణయం కేంద్రానికే వుంటుంది. ఆవిధంగా అన్యాయం చేయబడిన ఘట్టాల్ని అనేకం చూస్తున్నాం. హిందీభాష బలవంతంగా ఆయా రాష్ట్రాలపై రుద్దాలనే కేంద్ర మంత్రుల ప్రకటనలను పత్రికలలో మనం చూస్తూనే వున్నాం. ఉమ్మడిజాబితా పేరతో ఇటువంటి ప్రజాస్వామ్య వ్యతిరేక విధానాలు రాష్ట్రాలపైరుద్దబడటానికి గ్యారంటీ ఏమీలేదు. కాన ఈవాదనలన్ని అవకాశవాదంతో కూడిన, పోరాట పటిమ ఉడిగిన, జవం జీవం లేని వాదనల తప్ప మరొకటికావు. ప. బెంగాల్ కేరళ మొదలైన రాష్ట్రాల్లో లక్షలాది సభ్యత్వంగల, పోరాట పటిమగల ఉపాధ్యాయ సంఘాలు విద్య రాష్ట్రాల జాబితాలోనే ఉండాలని అంటూనే డిమాండ్ చేస్తున్నయ్. యు. టి. యఫ్ ఆశయంకూడా అదే ఏ కోర్కె అయినా మనచైతన్యం, మన పోరాట పటిమమీద ఆధారపడి ఉంటుందనేది అనుభవ పూర్వక సత్యం.

**దేశసమైక్యత:** భాషారాష్ట్రాలు ఆయాజాతుల అభివృద్ధికి, భాషాభివృద్ధికి ప్రజాస్వామిక హక్కుగా మనంపోరాడి సాధించుకొన్నవి మాతృభాషకు ప్రాధాన్యమీయటంద్వారా ప్రజలందర్నీ విద్యావంతుల్ని చేయవచ్చనేది మనదృక్పథం. సోషలిస్టు దేశాల్లో, పెట్టుబడిదారీ దేశాల్లో విద్యాభివృద్ధి అలాగే కొనసాగింపబడింది. తద్వారా దేశసమైక్యత సాధింపబడింది.

కాని దేశసమైక్యతకోసం విద్య ఉమ్మడి జాబితాలో కొనసాగాలనే వాదించే కొందరు రాష్ట్రసమైక్యతకు ఎసరు పెట్టిన ప్రాంతీయ ఉద్యమాలలో కొట్టుకుపోయిన సంగతి తెలిసిందే. అత్యవసర పరిస్థితిలో ఇరవై పాయింట్లనీ దాసోహమనటం అవగతమే. ఇప్పుడు తగుదునమ్మా అంటూ దేశసమైక్యతా సూత్రం వల్లిస్తున్నారు. మరి యీ అవకాశవాదానికి ఇంకా అంతెక్కడ? ఈ వాదనలవల్ల వారి నిజాయితీనే శంకించే పరిస్థితి ఏర్పడుతుందితప్ప, ఉపాధ్యాయ వర్గానికి ఉపయోగించేదిమాత్రం శూన్యం

## అబద్ధాలతోనా ఉద్యమం నిర్మించేది?

ఉమ్మడి జాబితాలో విద్యను చేర్చటాన్ని యు టి యఫ్ నిరాకరించినందువల్లనే రిటైర్‌మెంట్ వయసు పెరగలేదనీ, స్కేళ్ళ పెరుగుదల ఆగిపోయిందని కొందరు నీచ ప్రచారం చేస్తున్నారు. రెండు సంవత్సరాలుగా విద్య ఉమ్మడిజాబితాలో ఉన్నా ఏమీ ఒరిగిపడలేదనే సత్యాన్ని దాస్తున్న దగాకోరులే ఇలా వక్రీకరించటం జరుగుతున్నది పైగా వారు భాషా రాష్ట్రాల స్థాపనకూడా పనికిమాలినదనే అభివృద్ధి నిరోధక వాదం దాకా వెళ్తున్నారు. అనేక సోషలిస్టుదేశాల్లో, పెట్టుబడిదారీ దేశాల్లో విద్య రాష్ట్రాలజాబితాలోనేవుండి ఏ రాష్ట్రానికా రాష్ట్రం వనరులు పెంపొందించుకోవటంద్వారా అభివృద్ధిచెందుతున్న సంగతి వారు దాస్తున్నారు. మాతృభాషాభివృద్ధికి తద్వారా ప్రజలంతా విద్యావంతులుకావటానికి, ప్రజాస్వామికహక్కుల్ని సాధించుకోవటానికి పోరాటపటిమద్వారా మాత్రమే మెరుగైన స్కేళ్ళను సర్వీసు కండిషన్లను సాధించుకోటానికి వీలవుతుందని యు టి యఫ్ దృఢ విశ్వాసం. దానికే యు.టి.యఫ్. అంకితమై ఉన్నదంటూ సుదీర్ఘ ప్రసంగం చేశారు.

విద్యాగోష్ఠి చర్చల్లో పాతికమంది దాకా పాల్గొన్నారు. యు.టి.యఫ్. ఆశయాల్ని ముందుకు తీసుకుపోవాలనీ వ్యతిరేకుల విష ప్రచారాల్ని ఎక్కడికక్కడ ఎదుర్కోవాలని తమ అభిప్రాయాల్ని వెల్లడించారు.

## క్యాంపెయిన్ల జయప్రదానికిదీక్ష

రెండవరోజు కార్యక్రమంలో శ్రీ కె. భద్రయ్య (ఉపా

ధ్యక్షుల) సభ్యత్వ క్యాంపెయిన్ నివేదిక ప్రవేశ పెట్టేరు. సభ్యత్వకోటా 30 వేలు ఫిబ్రవరి నెలాఖరులోగా పూర్తిచేయాలని, రాష్ట్రవ్యాప్తంగా వున్న వాతావరణాన్ని వివరిస్తూ నివేదిక ప్రవేశ పెట్టేరు శ్రీ యం. నరహరి (కార్యదర్శి) పత్రిక జనరల్ క్యాంపెయిన్‌పై నివేదిక ప్రవేశపెట్టి ఇప్పటికే అత్యధిక సర్క్యులేషన్‌గల పత్రికను మరింత ముందుకు తీసుకుపోవాలని ఫిబ్రవరి నెలాఖరులోగా కోటాల్ని అధిగమించాలని ఉద్బోధించారు.

శ్రీ కె. తిరుపాలు (కార్యదర్శి) 50 వేల చెన్నుపాటి భవననిధి క్యాంపెయిన్ ప్రవేశపెడుతూ చెన్నుపాటి వారి సత్కారానికి నిదర్శనగా త్వరలో ఆయన పేర భవనం ఏర్పాటు చేయాలని చెప్పుతూ చెప్పుకొని కాయకష్టం చేసే కొందరు ఆ భవనానికి ఆయన పేరు పెట్టిన పత్రికపై వర్ధంతి సమయంలోనైనా ఆయన ఫొటో వేయక ఆయన ఆశయాలకే ద్రోహంచేసి సచ్చీలత వాదాన్ని నిరూపించుకొన్నారని, శ్రీ చెన్నుపాటి పేర యు. టి. యఫ్. తలపెట్టిన భవన నిర్మాణానికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ ఎ. వెంకటస్వామి (ప్రధాన కార్యదర్శి) సెంటర్ శాఖల నిర్మాణం సమితి, పట్టణ మహాసభలు మార్చి నెలాఖరులోపు పూర్తిచేయాలని జిల్లా మహాసభలు మార్చి నెలాఖరులోపుగా, రాష్ట్ర నూతన కౌన్సిల్ మే నెలలో జరపాలని, నిర్మాణం పట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని నివేదిక ప్రవేశ పెట్టారు.

శ్రీ టి లక్ష్మయ్య (ఉపాధ్యక్షులు) తెలంగాణా ఉపాధ్యాయ నియోజకవర్గంలోని పూర్వాపర పరిస్థితుల్ని సమీక్షించింది, తెలంగాణా తూర్పు నియోజకవర్గంలో యు.టి.యఫ్. పోటీ చేస్తుందని, పశ్చిమంలో సరియైన ఉద్యమ అభ్యర్థిని బలపరుస్తుందని నివేదిక ప్రవేశపెట్టారు.

—పై నివేదికలు సుదీర్ఘ చర్చల పిదప ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డాయి.

పిదప శ్రీ డి రామిరెడ్డి (కార్యదర్శి) సి. డి., ఇతర సమస్యలు జి. ఓ. లు వివరించి, వాటి అమలులో ఎదురౌతున్న ఇబ్బందుల్ని సభ్యుల ముందుంచారు. అలాగే పే రివిజన్ కమిటీకి అనామలీస్ రివిజన్, డి. ఎ. మెర్జర్‌లపై నివేదికలు యివ్వవలసిన పద్ధతులు, ఇటీవల పూర్వాపరాలు వివరించారు.

**భవిష్యత్ కార్యక్రమం :** అనేక ప్రభుత్వ హామీలు అమలు జరుపక, ఇంకా గడువున్న అనేక సౌకర్యాలు ఉడబెంకిన పరిస్థితిలో వాటిసాధనకై సంఘ నిర్ణాన ప్రత్యక్ష చర్య తలపెట్టాలని, 78 ఫిబ్రవరి 18న రాష్ట్రవ్యాపంగా కలెక్టరు ఆఫీసుల ముందు ధర్నా చేయాలని జనరల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది.

శ్రీ వి. సత్యనారాయణ తీర్మానాలు ప్రవేశపెట్టగా వాటిని చర్చించి ఆమోదించారు. శ్రీ పి వి. సుబ్బరాజుగారి వందన సమర్పణతో కౌన్సిల్ సమావేశం జయప్రదంగా ముగిసింది.

(తీర్మానాల వివరాలు తర్వాత సంచికలో ప్రకటించ గలము. —సం.)



# రాజధానిలో రాయబారాలు

యు. టి. యఫ్. నిర్ణాన హైదరాబాద్‌లో డిశంబరు 29, 30, 31 తేదీలలో ఉపాధ్యాయుల సమస్యలపై వివిధ అధికారులతో రాయబారాలు జరపటం జరిగింది.

**విద్యా మంత్రి, పునరావాస మంత్రి :–** శ్రీ యం. వి. కృష్ణారావును కలసి తుఫాను ప్రాంతాలలోని ఉపాధ్యాయుల్ని ఆదుకోటాన్ని గురించి వివరించడం జరిగింది. సమితి ఉపాధ్యాయులు ముగ్గురు చనిపోగా వారిలో ఒకరు మాత్రమే కుటుంబ సంక్షేమనిధికి అర్హులని, అలాగే ఎయిడెడ్ టీచర్లు చనిపోగా వారికి ఆ స్కీము వర్తించదని, అలా వర్తించని వారందరికి పదివేల చొప్పున సాయం అందించాలని, కుటుంబ సభ్యులను కోల్పోయిన 18 మందిని కూడా ఆదుకోవాలని, నిరాశ్రయులైన 50 మందికి ఆర్థిక సహకారం అందించాలని, పాఠశాలల మరమ్మతు త్వరగా చేయాలని, పిల్లలకు బట్టలు, పుస్తకాలు, ఫీజుల మినహాయింపు త్వరలో అందించాలని, పి. యఫ్. లోన్లు నాన్ రికవరబుల్ పద్ధతిలో వారందరికి శాంక్షన్ చేయాలని, ప్రతిగ్రామంలో గట్టి పాఠశాల భవనం నిర్మించాలని వివరించగా చనిపోయిన ఉపాధ్యాయుల కుటుంబాలకు ఉపాధ్యాయ సంక్షేమనిధిను డి ఇదర సొమ్ము చెల్లించ గలమని, ఇతర అన్ని విషయాలు పరిశీలించి అమలు జరపగలమని అంగీకరించటం జరిగింది.

**ఆర్థిక శాఖామంత్రి:** శ్రీ చల్లా సుబ్బారాయుడు గారిని కలిసి సి. సి. మొత్తాలు తుపాను బాధితులకు చెల్లించమనే ఉత్తర్వులున్నా. పే నే. సి మొత్తాలు అంతవరకు దరఖాస్తులు తీసుకొనలేదని. అందువలన గడువు కాలాన్ని జనవరి నెలాఖరువరకు పొడిగించాలని కోరగా మంత్రిగారు దానికి అంగీకరిస్తూ కేంద్ర ప్రభుత్వానికి వ్రాసి అనుమతి పొందుతామని ఈలోగా అప్లై చేసుకోండని అన్నారు. (మన ప్రయత్న ఫలితంగా గడువు పొడిగించబడినట్లు దరఖాస్తులు తీసుకొంటున్నట్లు హైదరాబాద్ నుండి వార్తవచ్చింది. —సం.)

**లోకల్ ఫండ్ ఎగ్జామినర్:** సి. డి. సొమ్ము వెంటనే చెల్లించాలని మేనేజిమెంటుకు ఖచ్చితమైన సూచన లిచ్చి కాలవిలంబన అరికట్టాలని కోరగా అట్లే ఉత్తర్వులిచ్చామని, సి. డి వెంటనే చెల్లిస్తామని చెప్పిరి. అట్లే రీజినల్ ప్రావిడెంట్ ఫండ్ కమీషనర్‌గారితో కూడా చర్చలు జరిగింది.

**పంచాయత్ రాజ్ కమీషనర్:** కర్నూలుజిల్లా యు. టి. యఫ్. శాఖ అధ్యక్షుడు శ్రీ కె. నర్రెడ్డి గారిని అత్యవసర పరిస్థితిలో అరెస్టుచేసిన కాలానికి యీనాటికి జీతం

ఇవ్వాలని పోస్టుల గురించి మెమోరాండం ఇవ్వగా 'వెంటనే జీతం యిచ్చి' బ్రేక్ పీరియడ్‌ను కండోన్ చేయవలసినదిగా ఉత్తర్వు లిచ్చారు శ్రీ కె. డేనియల్ భాగ్య అంగ వైకల్యం చెంది కంటిచూపు సరిగాలేకపోతున్నా కారణంగా ఆయన్ని అశ్వారం సమితిలో కంచికచర్ల సమితికి బదిలీ చేయాలని కోరగా వెంటనే చేస్తామని చెప్పారు

అకౌంటెంట్ జనరల్: పెన్షన్‌దార్లకు గ్రాట్యుటీ వెంటనే చెల్లించాలని, రు. 45 ల మినిమం పెన్షన్ పెంచిన ఎ.డి.ఎ.తో పాటు ఇవ్వాలని కోరగా డి.యి.ఓ. ల నుండి పెన్షన్ సర్టిఫికెట్లు రానికారణంగా 800 మందికి గ్రాట్యుటీ ఆగిపోయి దని, రు. 45 ల మినిమం పెన్షన్ 61 పూర్వపు వారికిచ్చామని. 61-73 మధ్యవారికి పెన్షన్ విషయమై ప్రభుత్వానికి వ్రాశామని, వివరణరాగానే యిస్తామని, ఎ.డి.ఎ. కూడా ప్రభుత్వ వివరణ రాగానే ఇవ్వగలమని చెప్పేరు.

పోస్టుమాష్టర్ జనరల్ : ప్రభుత్వం ఉపాధ్యాయుల్ని స్వగ్రామములలో ఉంచుటకు నిర్ణయించిన దృష్ట్యా బి.పి.ఎం.లుగా పని చేస్తున్న టీచర్లను కంటిన్యూ చేయాలని కోరగా, ఆ విషయమై రాష్ట్ర ప్రభుత్వానికి వ్రాశామని, త్వరలో సముచిత నిర్ణయం తీసుకొంటామని తెల్పిరి.

పరీక్షల కమిషనర్ : యస్.యస్.యల్.సి. పరీక్షలకు మరో రెండు అవకాశాలివ్వాలని మార్కుల కన్సెషన్ 77 ప్రైవేటు అభ్యర్థులకే గాక అంతకు పూర్వం వారికి అమలు జరపాలని కోరగా వాటిని గురించి కూడా ప్రభుత్వానికి వ్రాశామని, రాగానే తగుచర్యలు తీసుకొంటామని అన్నారు

విద్యాశాఖ కార్యదర్శి, పాఠశాల విద్యా డైరెక్టరు : ఈ క్రింది విషయాలు ఇద్దరిని కలిసి మహజర్లు ఇవ్వటం జరిగింది.

(1) సెమినార్ క్లాసులకు హాజరైనవారికి టి.ఎ.డి.ఏ.లు ఇవ్వాలి (2) ఇ.యల్.టి.సి. ట్రయినింగ్ అలవెన్సులు పెంచాలి. (3) అడల్ట్ ట్రయినింగ్ అలవెన్సులు పెంచాలి. (4) సోషల్ వెల్ఫేర్ టీచర్లకు కేర్ టేకర్ అలవెన్సులు ఇవ్వాలి. (5) పరీక్షా ఫలితాలపై టీచర్లపై నిర్ణయం తొలగించాలి. (6) చిత్తూరు జిల్లాలో సెకండరీ టీచర్లను 1-1-76 నుండి అప్‌గ్రేడ్ చెయ్యాలి. (7) ఖమ్మం పట్టణంలోను, ఇతర ప్రాంతాలలోను వున్న ఎయిడెడ్ టీచర్ల గ్రాంటు సక్రమంగా రిలీజ్ చేయాలి. (8) ఖమ్మం జిల్లాకు సైన్స్, మేథ్స్ పోస్టులు కేటాయించాలి. (9) అన్‌ట్రయిండ్ గ్రాడ్యుయేట్లు శిక్షణకు ప్రత్యేక కోటాను ఇవ్వాలి (10) శ్రీ కె. సూర్యనారాయణ, కాకినాడ డి.యి.ఓ. శిక్షణను కనీసం శలవుగా గుర్తించాలి. (11) జె. భాస్కరరావు, ఏయ్యేరు. గ్యాప్ పీరియడ్ డ్యూటీగా గుర్తించాలి (12) శ్రీ ఖాన్ అలీఖాన్, మధిర, రికవరీ నిలుపుదల చేసి స్పెషల్ టీచర్ గ్రేడ్ స్కేలు నిర్ణయించాలి. (13) శ్రీ ఎ. రాధాకృష్ణమూర్తి. తణికెళ్ళ సి. హెచ్. సత్యనారాయణ, పెదుకూరు ట్రయినింగు కాలాలకు జీతాలు యివ్వాలి. (14) ఎయిడెడ్ ఉపాధ్యాయులకు అడ్వాన్స్ గ్రాంటు రిలీజ్ చేయాలి (15) ప్రభుత్వ జూనియర్ కాలేజీ సెకండరీ షెక్షన్‌ను ప్రభుత్వ సర్వీసులోనికి వెంటనే విలీనం చేయాలి.

అలాగే ప్రభుత్వ, ఇతర ఉద్యోగులకున్న సౌకర్యాలు అందరు ఉపాధ్యాయులకు అమలు జరపాలని కోరుట జరిగింది. అవి (1) పెన్షన్‌కు 25 సం||లు, 30 సం||లుగ పరిగణన (2 పండుగ అడ్వాన్సులు (3) సరెండర్ లీవు (4) కుటుంబ సంక్షేమ పథకం (5) ఎయిడెడ్ టీచర్లకు రీ ఫిక్సేషన్ (6 నిల్వ పన్ను కు జీతం (7) ఆత్మహత్యలకు ఆర్థికసాయం (8) పంచాయితీ ఆఫీసు వేర్వేరుకు స్పెషల్ కమ్యులు (9) ఒక నియంతణ ఇంక్రిమెంట్లు 20-8 76 నుండి అమలు జరుపుట (10) ఏజెన్సీ టీచర్లకు ఏ.డి.ఎ. చెల్లింపు (11) 1969 నుండి లిబరలైజ్డ్ పెన్షన్ (12) పిల్లల చదువులకు ఎడ్యుకేషన్ కన్సెషన్లు (13) ఆదాయ పరిమితి రు. 6 వేలు అందరికి అమలు.

ఎయిడెడ్ వారికి అడ్వాన్సు గ్రాంటు రిలీజు చేశామని, డి.ఇ.ఓ.ల నుండి రికార్డులు సక్రమంగా వచ్చిన జూనియర్ కాలేజీ సెకండరీ షెక్షన్‌ను ప్రభుత్వ సర్వీసులోకి విలీనం చేశామని, సెమినార్ క్లాసులు ఇతర సెంటర్ల అలవెన్సులు పెంచే విషయంలో వెంటనే నిర్ణయం తీసుకొంటామని, కేర్ టేకర్ అలవెన్సు రిలీజు చేశామని, చిత్తూరు జిల్లా పరిషత్తుకు వ్రాసి స్కూలు సెకండరీ టీచర్లందరికి 1-1-76 నుండి అప్‌గ్రేడ్ అయ్యేట్లు చూస్తామని, అన్‌ట్రయిన్డ్ టీచర్లకు ప్రత్యేక శిక్షణ ఏర్పాట్లు చూస్తామని. మిగిలిన విషయాలు పరిశీలించి తగు చర్యలు గైకొంటామని హామీలివ్వటం జరిగింది.

పై రాయబార వర్గంలో శ్రీయుతుల కె. నారాయణరావు, ఎ. వెంకటస్వామి, యం నరహరి, యం కోటయ్య సుబ్బరాజు మొదలగువారు పాల్గొన్నారు. కార్యవర్గ మండలి సభ్యులు శ్రీ యం జె. సుబ్రహ్మణ్యేశ్వరరావు, శ్రీ యం. మాధవరావు గార్లు రాయబారాలకు సహకరించటం జరిగింది

## నెల్లూరుజిల్లా యు. టి. యఫ్ శాఖ అపూర్వకృషి

జిల్లాలో ఇందుకూరుపేట, వెంకటగిరి, కోవూరు మొదలగు సమితులకు క్రొత్తగా ఉద్యమాన్ని వ్యాపింపజేసి వేలాది సభ్యత్వం చేర్పించటమేగాక ఉదయగిరి బుచ్చి, కోవూరు సమితులలో 150 పత్రికలు, ఇందుకూరుపేట అల్లూరు విడవలూరు సమితులలో 160 పత్రికలు మొత్తం 310 పత్రికలు ఒకేసారి రాష్ట్ర కౌన్సిల్‌లో జమకట్టి జనరల్ క్యాంపెయిన్‌లో అగ్రభాగాన రావటం జరిగింది. జిల్లావ్యాప్తంగా 90 శాతం ఉపాధ్యాయులను ఉద్యమంలో ఇముడ్చుకొని పత్రికను ఇబ్బడి యిబ్బడిగా ముందుకుపోవాలని దృఢ దీక్ష ప్రదర్శిస్తున్నారు

పెందుర్తి సమితిశాఖ: విశాఖజిల్లా, పెందుర్తి సమితి యు.టి.యఫ్ శాఖ మ్యూచువల్ బదిలీలు సాధించటం, సి.డి. రెండవ వాయిదా, డిసెంబరు జీతం ఆ నెల 27వ తేదికే బట్వాడా చేయించటం, ఎ.పి.ఎన్.జి.ఓ.లో న్లైసోదరోపాధ్యాయులకు పండుగకు బట్టలు ఇప్పించటం, అనారోగ్యంతో బాధపడుతూ ఇబ్బందులలో చిక్కుకొన్న శ్రీ కె. వెంకటేశ్వర్లుగారికి మెడికల్ లీవు శాంక్షన్ చేయించి జీతం బట్వాడా చేయించటం ఇలా వివిధ సమస్యల పరిష్కారానికి పాటుబడుతూ ఉపాధ్యాయుల ఆదరాభిమానాన్ని పొందుతున్నది ఈకృషిలో జిల్లా యు.టి.యఫ్. ఉపాధ్యక్షులు శ్రీ హెచ్. అచ్యుత రామయ్య, సమితి అధ్యక్షు,

ప్రధాన కార్యదర్శులు శ్రీ వై. ఆనందరావు, వి.యమ్. రామ కృష్ణారావు, రాష్ట్రకౌన్సిలర్ శ్రీ వై. పద్మనాభరావు రాత్రి పగలు తిరిగి సాధించటం జరిగింది.

**నెల్లిమర్ల సమితిశాఖ:** విశాఖజిల్లా నెల్లిమర్ల సమితిలో శ్రీ కె. ప్రసాదరావు అధ్యక్షులుగా శ్రీ వి. గోపాలకృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శిగా యు. టి. యఫ్ శాఖ ఏర్పడింది. కృతి సెలవులు ఎన్ని మోకాళ్ళు అడ్డ పెట్టి, నిరంకుశ ధోరణిని వ్యవహరించినా ఉపాధ్యాయుల సౌకర్యం కొరకు జిల్లాశాఖ అండతో సారిపల్లిలో సెంటర్ కాను ప్రారంభించు కొనుటకు 7-1-78న అధికారులనుండి ఆర్డరు పొందటం జరిగింది.

**గుంటూరు జిల్లాశాఖ:** 4-12-77న జిల్లా యు.టి. యఫ్. కార్యవర్గ సమావేశం తెనాలిలో శ్రీ యస్ వి.బసవయ్య గారి అధ్యక్షతన జరిగింది. శ్రీ టి. అంజిరెడ్డి శ్రీ మైనేని జిల్లా. రాష్ట్రశాఖ పిలుపునిచ్చిన అర్యాత, వివిధ క్యాంపెన్ల జయప్రదానికి పని విభజన చేసుకొన్నారు.

**గవర్నరుకు మెమోరాండం:** రాష్ట్రగవర్నరు శ్రీమతి శారదా ముఖర్జీ గుంటూరు వచ్చిన సందర్భాన జిల్లా యు.టి యఫ్. శాఖ పక్షాన శ్రీయుతులు టి అంజిరెడ్డి, డి.ఎస్. మల్లిఖార్జునరావు, బి. వెంకటేశ్వరరావు, జి. లోకనాధం గారు తుఫాను బాధిత ఉపాధ్యాయుల సమస్యలకు చెందిన మెమోరాండం ఇచ్చారు

**త్యాళ్ళూరు సమితిశాఖ:** భావాతీతధ్యానప్రచారం ఇటీవల పాఠశాలల్లో కళాశాలల్లో జరుగుతున్నదనీ, అది రాజ్యాంగ నిర్దిష్టమైన సెక్యులర్ విధానానికి విరుద్ధమనీ, విద్యార్థుల్లో మూఢాచారాన్ని పెంచే ఆ ప్రచారాన్ని వెంటనే అరికట్టాలనికోరుతూ 13-11-77న పెదకూరపాడులో సమావేశమైన త్యాళ్ళూరు సమితి కార్యవర్గం కోరింది

**ఈమని సమితి శాఖ:** గుంటూరు జిల్లా, ఈమని సమితి కార్యాలయంలో 30-11-77న జరిగిన సమన్వయ సమావేశంలో యు. టి యఫ్ తరఫున వివిధ సమస్యలు అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారకృషి సాగించటం జరిగింది 1 ఓకల్ లిస్టులు వ్రాసినవారు తహసీల్దారు సర్టిఫికెట్ తో దరఖాస్తు పెట్టుకొంటే ఎరడ్ లీవ్ క్రెడిట్ చేస్తామని 2 ప్రొబేషన్ పీరియడ్ డిక్లేర్ కానివారు దరఖాస్తు పెట్టుకొంటే సగం జీతం సేంక్షన్ చేసి దాన్ని పూర్తిచేస్తామని 3 జి ఓ ననుసరించి సీనియర్ ఇంక్రిమెంట్ తేదీలకు సరిచేస్తామని 4. 1971 పంచాయితీ ఎన్నికలలో పనిచేసిన టీచర్లు ఎరండ్ లీవు 15 రోజులుగా 3 రోజులుగా సవరించి అన్యాయాన్ని సరిదిద్దుతామని 5 యఫ్. బి యఫ్ కార్డులు కొందరికి వచ్చాయని వాటిని సెంటర్ హెడ్ కార్యదర్శులద్వారా అందిస్తామని వ్యక్తిగత సమస్యలన్నీ పరిశీలించి పరిష్కరిస్తా మన్నారు. ఈ సమావేశంలో సమితి శాఖ అధ్యక్షప్రధాన కార్యదర్శులు శ్రీ పి. ఏసుపాదం, యి. అప్పారావు గార్లు పాల్గొన్నారు.

### గుంటూరు డి. ఇ. ఓ కార్యాలయ వైఖరి

ప్రభుత్వజూనియర్ కాలేజీలకుచెందిన సెకండరీ స్టేఫ్ను ప్రభుత్వ సర్వీసులోనికి అబ్జార్బు చేసుకోవటానికి ప్రభుత్వం అంగీకరించి స్టేఫ్ వివరాలు పంపమని 4 నెలల క్రితం ఆయా డి.యి.ఓ లను కోరటం జరిగింది. దాదాపు రాష్ట్రంలోని అన్ని జిల్లాల డి. యి. ఓ. లు ఆ వివరాలు పంపినా గుంటూరు జిల్లా డి. యి. ఓ. మాత్రం యిటీవలి దాకా ఆ పని పూర్తి చేయటం జరగలేదు. ఆ విషయాన్ని 28-12-77న జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ టి. అంజిరెడ్డి ఐక్య ఉపాధ్యాయ ప్రధాన సంపాదకుడు శ్రీ మైనేని డి.యి.ఓ గార్కి రిప్రజెంట్ చేసి 'యీ కాలాతీతం లెక్చరర్ల టీచర్లకు అన్యాయం జరుగుతున్నదని, వెంటనే పర్టిక్యులర్స్ పంపకపోయిన ఆందోళనా కార్యక్రమం చేపట్టాల్సివస్తుందని చెప్పటం జరిగింది. ఆ విషయంపై శ్రీ ఎం జె. మాణిక్యాలరావు తీవ్రకృషి చేస్తున్నా డి.యి.ఓ గారి కార్యాలయ వైఖరి వలన అది వాయిదాపడటం జరుగుతున్నది.

## బాపట్ల సమితికి
## యు. టి. యఫ్. వ్యాప్తి

గుంటూరు జిల్లా బాపట్ల సమితి ఉపాధ్యాయ కార్యకర్తల సమావేశం శ్రీ పి.ఉమామహేశ్వరరావు (హెడ్మాస్టరు, ఎస్. సి. ఎ. హైస్కూలు నరసాయపాలెం) గారి అధ్యక్షతన 1-1-78 న బాపట్ల ఎ.బి.ఎం. హైస్కూలులో జరిగింది బాపట్ల మునిసిపాలిటీ, సమితులకు చెందిన కార్యకర్తలు 25 మంది ఆ సమావేశానికి వచ్చారు. శ్రీ యుతులు మైనేని వెంకటరత్నం (ఎడిటర్, ఐక్య ఉపాధ్యాయ), టి. అంజిరెడ్డి (జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి) దానికి హాజరై యు టి యఫ్. ఆశయాల్ని, కార్యక్రమాల్ని వివరించారు. పలువురు చర్చల్లో పాల్గొని సమితిలో యు టి యఫ్. వ్యాప్తికి కృతదీక్ష వహించి పని విభజన చేసుకొన్నారు.

పిదప శ్రీసి. హెచ్ జ్ఞానసుందరం కన్వీనరుగా శ్రీయుతులు పి. రామకోటేశ్వరరావు, జి. శాంతారావు. పి. సత్యానందం, పి. అంకమ్మ, టి. శ్రీనివాసరావు, ఎన్. వెంకటయ్య, టి. హేమావతి, సి. హెచ్. నాగిరెడ్డిగార్లతో కన్వీనింగ్ కమిటీ ఎన్నుకో బడింది.

**ప్రకాశంజిల్లాశాఖ:** జిల్లాలోని చీరాల తాలూకా తుఫాను బాధిత ఉపాధ్యాయులకు సహాయపడుటకై జిల్లాశాఖ చొరవ తీసుకొని విరాళాలు వసూలుచేసి 12-1-78న ఆ ఉపాధ్యాయులకు పంపిణీ చేసింది. విరాళాల వివరాలు : మార్కాపురం(కాలక) ఉన్నతపాఠశాల టీచర్లు రు 200లు ఈతముక్కల హైస్కూలు ఉపాధ్యాయులు రు. 100 లు ఈతముక్కల ఎయిడెడ్ యు.పి. స్కూలు ఉపాధ్యాయులు రు 25 లు ఉలవపాడు సమితి ప్రాథమికోపాధ్యాయులు రు. 470 లు మొత్తం రు.795లు పంపకం చేయటం జరిగింది. అద్దంకి ఐడ్.పి హైస్కూలు టీచర్లు రు. 180 లు మిడనూరు ప్రాథమికోపాధ్యాయులు రు. 20 లు మొత్తం రు. 200 లు 20-1-78న పంపకం చేయటం జరిగింది.

### జిల్లాలో యు.టి.యఫ్. పురోగతి

ఈ సంవత్సరం నూతనంగా వెలిగండ్ల పెనబారిపేట, మార్కాపురం, తర్లుపాడు వేటపాలెం సమితులలో యు.టి.యఫ్. శాఖలు విస్తరించాయి.

**వెలిగండ్ల సమితి:** 11-12-77న ప్రకాశం జిల్లా వెలిగండ్ల సమితిశాఖ జనరల్ బాడీ సమావేశం కనిగిరిలో శ్రీ లక్ష్మయ్య (యల్. యం. కె. హైస్కూలు, హెడ్మాష్టరు) గారి అధ్యక్షతన జరిగింది రాష్ట్రనాయకులు శ్రీ కె.తిరుపాలు, డి. రామిరెడ్డి ఆ సభలోపాల్గొని సందేశాలిచ్చారు. ఆ తర్వాత జరిగిన విద్యాగోష్ఠికి కనిగిరి జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ త్రియంబకరావుగారు అధ్యక్షత వహించారు. సమితిలో 90 శాతం ఉపాధ్యాయులు సంఘ సభ్యత్వం స్వీకరించారు. శ్రీ జి. కృష్ణమూర్తి అధ్యక్షులుగా, శ్రీ డి. లక్ష్మిరెడ్డి ప్రధాన కార్యదర్శిగా అడ్‌హాక్ బాడి ఆ సమావేశంలో ఎన్నుకోబడింది.

**ఉలవపాడు సమితి:** 18-12-77న శ్రీ యమ్. డి. ఇస్మాయిల్ అధ్యక్షతన సమితి కౌన్సిల్ సమావేశం జరిగింది. ప్రధాన కార్యదర్శి రిపోర్టులు చర్చానంతరం ఆమోదించ బడ్డాయి శ్రీ డి.రామిరెడ్డి జిల్లాసంఘం తరపున హాజరై సందేశ మిచ్చారు.

**ఇందుకూరుపేట సమితి:** నెల్లూరు జిల్లా ఇందుకూరుపేట సమితిశాఖ కౌన్సిల్ సమావేశం నెల్లూరులో 21-10-77న శ్రీ సేతు రామిరెడ్డి అధ్యక్షతన జరిగింది. రాష్ట్ర కార్యదర్శి శ్రీ కె. తిరుపాలు పర్యవేక్షణలో శ్రీ బి. బలరామి రెడ్డి అధ్యక్షులుగా సర్వశ్రీ కె రామచంద్రరావు, యన్. నారాయణరెడ్డి, యం. పెంచలయ్య ఉపాధ్యక్షులుగా శ్రీ వి. వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శిగా, సర్వశ్రీ కె ఆదిశేషయ్య, షేక్ ఇబ్రహీం, టి. వి. సుబ్బారావు కార్యదర్శులుగా మరి 9మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

**గణపవరంసమితిశాఖ:** 18-12-1977 న శ్రీ కె. సన్యాసి అధ్యక్షతన గణపవరంలో చెన్నుపాటి వర్ధంతి సభ జరిగింది. జిల్లా సంఘ సహాయకార్యదర్శి శ్రీ బి.ఎన్. గోపాలం గారు చెన్నుపాటి పటాన్ని ఆవిష్కరించారు. వివిధ సమితులకు చెందిన పలువురు కార్యకర్తలు చెన్నుపాటిసేవల్ని ప్రస్తుతించారు.

**పెనుమంట్ర సమితి:** 10-12-77న సమితి కార్యవర్గ సమావేశం, ఆలమూరులో శ్రీ వి. నారాయణస్వామిగారి అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వెంకటావు సమర్పించిన నివేదికపై చర్చల్లో పాల్గొంటూ వివిధ సెంటర్ల కార్యదర్శులు ఇచ్చిన రిపోర్టు ప్రకారం సమితిలో ఇప్పటికి 450 సభ్యత్వం 40 పత్రిక చందాలు భవననిధి రు. 116 లు పూర్తి చేసినట్లు తెలిసింది. క్యాంపెయిన్ను దిగ్విజయం చేయటానికి కార్యకర్తలు పనివిభజన చేసుకొన్నారు.

**చిత్తూరుసమితిశాఖ:** చిత్తూరుసమితి యు.టి.ఎఫ్ శాఖ కార్యవర్గం 20-11-1977 న సమావేశమై సి. డి. రెండవ వాయిదా సొమ్ము వెంటనే ఇవ్వాలని, 50శాతం డి.ఏ. మినహాయింపును పి. యఫ్. లో జమచేయాలని, సీనియర్ టీచర ఇంక్రిమెంట్ల తేదీలను జి. ఓ. ప్రకారం సవరించాలని, 1976 జనరల్ ట్రాన్స్‌ఫర్ల సమయంలో పై ఉత్తర్వు మేరకు స్పెషల్ ఆఫీసర్‌గారి ఆర్డరననుసరించి డ్యూటీలో చేరకుండిన టీచర్లకు ఆ కాలందూ్యటీగా మంజూరు చేయాలని, వివిధ తీర్మానాలు ఆమోదించారు.

**పత్తికొండ సమితిశాఖ:** కర్నూలుజిల్లా పత్తికొండ సమితి కార్యాలయంలో 18-11-77న సమన్వయ సమావేశం జరిగింది. దానిలో సమితిశాఖ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ జి. రాజశేఖామణి శ్రీ యమ్. వర్సప్ప పాల్గొని వివిధ సమస్యల్ని అధికారుల దృష్టికి తెచ్చి పరిష్కారకృషిసాగించారు.

**కూసవరం సమితి శాఖ :** ఖమ్మం జిల్లా కూనవరం సమితి కార్యవర్గ సమావేశం 28-11-77 న శ్రీ ఆర్. దానయ్యగారి అధ్యక్షతన జరిగింది. పిదప ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. హనుమంతరావు సమర్పించిన కృషి రిపోర్టు చర్చించి ఆమోదించారు. పిదప సి.డి. వెంటనే చెల్లించాలని, ట్రైబల్ అలవెన్సు అరియర్స్ ఇవ్వాలని, ఎయిడెడ్ టీచర్లకు మొదటి వారంలో జీతాలివ్వాలని వివిధ తీర్మానాలు చేశారు.

## ఆదిలాబాద్ జిల్లాలో యు. టి. యఫ్. నాయకుల పర్యటన:

రాష్ట్రసంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు శ్రీ కె. నారాయణరావు, జి లక్ష్మయ్యగార్లు నవంబరు 27నుండి 30 వరకు స్థానిక కార్యకర్తలతో కలిసి ఆదిలాబాద్ జిల్లాలో మంచిర్యాల, లక్షెట్టిపేట, బెల్లంపల్లి సిర్పూర్‌కాగజ్ నగర్ పర్యటించి ఆయా సభల్లో యు.టి.యఫ్. లక్ష్యాల్ని, సమస్యలపై కృషిని పటిష్ఠ సమైక్య ఉద్యమ అవసరాన్ని, ప్రబోధించారు.

**ఇస్గావ్:** ఆదిలాబాద్ జిల్లా ఇస్గాన్ రాహాబిలిటేషన్ సెంటర్ శాఖ శ్రీ డి. రామారావు అధ్యక్షతన సమావేశమై అధ్యక్షులుగా శ్రీ మర్చండ్ శర్మన్ ఉపాధ్యక్షులుగా శ్రీ యుకులు మనోరంజన్‌రాయ్ సుధీర్ కుమార్ సర్దార్, హరికృష్ణ సర్కార్ గార్లకు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కుల్ కుమార్ వైరాన్ను కార్యదర్శులుగా శ్రీ యుకులు నారాయణ చంద్ర మండల్ ప్రఫుల్ల కుమార మండల్, అమల కుమార్ బాణియాగార్లను జిల్లాకౌన్సిలరుగా శ్రీ కె. మాధవరావుగారిని ఎన్నుకొన్నారు.

**నల్లగొండజిల్లా శాఖ:** 25-12-77న నల్గొండజిల్లా కార్యవర్గము శ్రీ పి కృష్ణమూర్తి అధ్యక్షతన అకపాములలో జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణ కృషి రిపోర్టు ఇచ్చారు. చర్చలలో 10 మంది పాల్గొన్నారు తర్వాత భవననిధి, పత్రికా, సభ్యత్వం కాంపెయిన్లు జయప్రదం చేయాలని, నిర్ణయాలు గైకొనబడ్డాయి.

**రాయబారాలు:** అధ్యక్షులు శ్రీ పి. కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణ జనవరి 6, 7 తేదీలలో జిల్లా అధికారులను కల్సుకొని. వివిధ సమస్యలపై రాయబారాలు జరిపి చర్చించటం జరిగింది.

**నల్గొండ సమితి:** 15-12-77న సమితి సమన్వయ సమావేశ శ్రీ బి.డి.ఓ. అధ్యక్షతన జరిగింది. దానిలో యు. టి. యఫ్. తరపున శ్రీ వి.ఏకనాథం హాజరై 8 అంశాలతో కూడిన ఎజెండా చర్చించటం జరిగింది. అధికారులు అనుకూల చర్యలు తీసుకొన్నారు.

## సభ్యత్వ, పత్రిక, భవన నిధికి సహకరించండి!

సమరశీల పోరాట సంస్థ యు.టి.యఫ్.

సభ్యత్వం రుసుం రు.2/-లు. 1978 ఫిబ్రవరిలోగా సభ్యులుగా చేరండి!

* * *

ఉజ్జ్వల ఉద్యమ మాసపత్రిక 'ఐక్య ఉపాధ్యాయ' సంవత్సరచందా రు. 10/-లు. జీవితచందా రు. 116/-లు

* * *

ఉద్యమ నిర్మాత, అమరజీవి చెన్నుపాటి భవన నిధికి విరివిగా విరాళాలిచ్చి సహకరించండి!

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్,
అకులవారి వీధి, విజయవాడ-2



*Subscribe to*

## CHINESE PERIODICALS

| | 1 YEAR | 3 YEARS |
|---|---|---|
| PEKING REVIEW (Weekly in English) | Rs. 12-00 | Rs. 24-00 |
| CHINA RECONSTRUCTS (Monthly in English) | 7-50 | 15-00 |
| CHINA PICTORIAL (Monthly in Eng, Hindi, Urdu) | 10-00 | 20-00 |
| CHINESE MEDICAL JOURNAL (Bi-Monthly in English) | 55-00 | 165-00 |
| CHINA'S FOREIGN TRADE (Quarterly in English) | 12-80 | 25-60 |
| CHINESE LITERATURE (Monthly in English) | 10-00 | 20-00 |

Send Bank Draft, M.O, I.P.O. to:

**PRAJASAKTI BOOK HOUSE,**
ELURU ROAD, VIJAYAWADA-2.


**మోత్కూరు సమితి :** నల్లగొండజిల్లా మోత్కూరు సమితి యు.టి.యఫ్. ప్రధాన కార్యదర్శి శ్రీ సి. హెచ్. పిచ్చిరెడ్డి 20-12-77 న వివిధ సమస్యలపై బి.డి.ఓ.గార్కి మెమొరాండం ఇచ్చి చర్చించడం జరిగింది. ఆ సమస్యల్ని పరిశీలించి త్వరలో న్యాయం కలుగజేస్తామని బి. డి. ఓ. గారు హామీ ఇచ్చారు.

**వరంగల్ జిల్లా శాఖ:** 18-12-77న జిల్లా కార్యవర్గ విస్తృత సమావేశం శ్రీ యం. భూమయ్యగారి అధ్యక్షతన వరంగల్లులో జరిగింది. ప్రధాన కార్యదర్శి ప్రవేశపెట్టిన కృషి, ఆర్థిక నివేదికపై 15 మంది చర్చల్లో పాల్గొన్నారు. చర్చానంతరం నివేదికలు ఆమోదించబడ్డాయి.

పిదప వివిధ క్యాంపెయిన్లు దిగ్విజయం చేయటానికి పనివిభజన జరిగింది. సమితి, జిల్లాస్థాయిలకు చెందిన సమస్యలు జిల్లాపరిషత్తులోను, అట్లే ప్రభుత్వ టీచర్లకు చెందిన సమస్యలు డి.యి.ఓ. ఆఫీసులోను పేరుకొనిపోయి వున్నాయని వాటి పరిష్కారానికి ఆందోళనా కార్యక్రమం నిర్వహించాలని, ప్రత్యక్ష చర్యకై నోటీసు ఇవ్వాలని నిర్ణయించి పైకార్యక్రమం కొనసాగించుటకు ఒకసబ్ కమిటీని నియమించటం జరిగింది.

**మహబూబాబాద్ సమితి:** 22-11-77న శ్రీ ఎం. సుదర్శన్ గారి అధ్యక్షతన వరంగల్ జిల్లా, మహబూబాబాద్లో ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. దానికి జిల్లా యు.టి.ఎఫ్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వల్లయ్య హాజరై సంఘ కృషిని వివరించారు. పిదప యీ క్రింది అడ్హాక్ బాడీ ఎన్నుకోబడింది. అధ్యక్షులు: శ్రీమతి యం. శకుంతల, ఉపాధ్యక్షులు శ్రీ పి. కామేశ్వరరావు శ్రీ కె. మధుసూదనరావు, ప్రధాన కార్యదర్శి శ్రీ యం. సుదర్శన్, కార్యదర్శులు: శ్రీ ఎ. రాములు, శ్రీ టి. కృష్ణమూర్తి.

**మహబూబ్ నగర్ జిల్లాశాఖ:** కొల్లాపూర్ సమితి ఉపాధ్యాయుల సమస్యలపై జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ విజయకుమార్, శ్రీ రాంరెడ్డి, శ్రీ జి. అంజయ్యగార్లు 15-11-77న జడ్ పి సెక్రటరీగారిని కలిసి చర్చించటం జరిగింది అలాగే జిల్లాకలెక్టర్ గార్ని కలిసి విద్యా సదస్సుల ఏర్పాట్లు విషయం చర్చించారు. అధికారులు సమస్యల్ని సావధానంగా విని అన్నింటినీ త్వరలో పరిష్కరింపజేయగలమని చెప్పారు.

**కొల్లాపూర్ సమితి :** మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్ సమితి కార్యాలయంలో 29-11-77న యు.టి. యఫ్ తరపున ప్రధానకార్యదర్శి శ్రీ వెంకటరెడ్డి, కార్యదర్శి శ్రీ జి. అంజయ్య, జిల్లా కౌన్సిలర్ శ్రీ యల్. నాగిరెడ్డి శ్రీ రామిరెడ్డిగార్లు క్రొత్తగా వచ్చిన బి.డి.ఓ గారి దృష్టికి వివిధ సమస్యల్ని తెచ్చి పరిష్కరింపవలసిందిగా కోరారు. వాటిని 15 రోజుల లోపల పూర్తి చేయింపగలనని శ్రీ బి.డి.ఓ వాగ్దానం చేశారు. 2-12-77న జరిగిన సమన్వయ సమావేశంలో శ్రీమదన్ మోహన్తో కలిసి పై కార్యకర్తలు పాల్గొన్నారు.

సమితిలోని అనేక సమస్యల పరిష్కారానికై యు. టి. యఫ్. తరపున శ్రీ యల్. నాగిరెడ్డి ఆర్. రాంరెడ్డి, అంజయ్యగార్లు 25-12-77న సమితి బి. డి. ఓ గారిని కలియగా వారు ప్రాతినిధ్యం చేసిన సమస్యలన్నిటిని త్వరంగా పరిష్కరిస్తామని హామీయిచ్చారు.

**కార్యవర్గసమావేశం:** 17-12-77న కొల్లాపూర్లో శ్రీ యల్. నాగిరెడ్డిగారి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం జరిగింది. కార్యదర్శి నివేదిక ఆమోదించిన పిదప వివిధ క్యాంపెయిన్లను దిగ్విజయం చేయటానికి నిర్ణయాలు తీసుకోవటం



# చెన్నుపాటి భవననిధి

| | |
|---|---|
| గత నెల వరకు | 26 120-00 |
| శ్రీ కె. గోపీచంద్, జడ్.పి. హైస్కూలు, కొలకలూరు, గుంటూరు జిల్లా | 50-00 |
| శ్రీ సి. హెచ్. లక్ష్మీనారాయణ, తూర్పు కంభంపాడు, నెల్లూరు జిల్లా | 116-00 |
| శ్రీ పి. మస్తాన్‌రెడ్డి, ఎల్లాయపాలెం, నెల్లూరు జిల్లా | 25-00 |
| శ్రీ యం. రామకోటేశ్వరరావు, విఠలవారిపాలెం, గుంటూరు జిల్లా | 58-00 |
| సెక్రటరీ స్టాఫ్ అసోసియేషన్ ఎస్.వి.ఎస్. హైస్కూలు, ప్రాసాశ్రమం చిత్తూరు జిల్లా | 45-00 |
| డా. జి. తాతాచారి, రాజమండ్రి, తూ.గో. జిల్లా | 10-00 |
| శ్రీ బి. మామిళ్ళశాస్త్రి, ,, | 10-00 |
| ఆర్గనైజర్, యు.టి.యఫ్. ఎగ్జామినేషన్ సెంటర్, అమలాపురం, తూ.గో. జిల్లా | 116-00 |
| శ్రీ వి. సూర్యనారాయణ రాజు, ప్రధాన కార్యదర్శి యు.టి.యఫ్. తూ.గో. జిల్లా | 116-00 |
| స్టాఫ్ వెల్ఫేర్ అసోసియేషన్, ఎస్.వి.సి. హైస్కూలు, మలక్ పేట, హైదరాబాద్ | 25-00 |
| శ్రీ జయంత్ సింగ్, ఎస్.వి.సి. హైస్కూలు, మలక్ పేట, హైదరాబాద్ | 5-00 |
| కొల్లూరు, టి. ఎ. సెంటర్ ద్వారా గుంటూరుజిల్లా | 62-00 |
| చిరంజీవి చెన్నుపాటి నందిత (చెన్నుపాటిలక్ష్మయ్య గారి మనుమరాలు) | 16-00 |
| అనంతవరం ఉపాధ్యాయులు గుంటూరుజిల్లా | 40-00 |
| బ్యాంకు వడ్డీ | 107-20 |
| మొత్తం | 26,921-20 |

జరిగింది. ఆ సందర్భంలోనే చెన్నుపాటి వర్ధంతి కూడా జరుప బడింది.

**అచ్చంపేట సమితి:** మ. నగర్ జిల్లా, అచ్చంపేట సమితి ఉపాధ్యాయులు లింగాల పరిషత్ హైస్కూలులో జిల్లా శాఖ అధ్యక్షుడు శ్రీ కె. రాంరెడ్డిగారి అధ్యక్షతన సమావేశ మయ్యారు. శ్రీ యాదగిరిరాచార్యులు యు.టి.యఫ్. ఆశయా లను వివరించారు. పిదప కన్వీనర్‌గా శ్రీ పి. వెంకటరెడ్డి, కమిటీ సభ్యులుగా శ్రీయుతులు వి. కాశీశ్వరయ్య, ఎ. చంద్ర మౌళి, యం. నాసర్‌రెడ్డి, ఆర్. శివన్న, రామస్వామి, యన్. కృష్ణయ్య ఎన్నికయ్యారు.

**కల్వకుర్తి సమితి శాఖ :** 4-6-77 న మ.నగర్ జిల్లా కల్వకుర్తి సమితి యు.టి.యఫ్. శాఖ కార్యవర్గ సమా వేశం శ్రీ టి. రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ జి. లక్ష్మారెడ్డి సమర్పించిన కృషి నివేదికపై చర్చలు జరిపి ఆమోదించారు. తరువాత అదనపు ఇంక్రిమెంట్లు, సర్వీసు రెగ్యులరైజేషన్, ఎల్.ఐ.సి, జి.పి.యఫ్. మొదలగు సమస్యలపై వివిధ తీర్మానాలు చేయడం జరిగింది.

## రాజమండ్రి యు.టి.యఫ్. ఘన విజయం

రాజమండ్రిలోని రైల్వేకాలనీ ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాల మేనేజర్, కరస్పాండెంటు అగు శ్రీమతి ఎ. లిడియమ్మ పట్టణ యు.టి.యఫ్. ప్రధానకార్యదర్శి శ్రీ కె.యస్. సాల్మన్ రాజుపై పరువు నష్టందావా వేయటం జరిగింది.

1975 అక్టోబరు ఐక్య ఉపాధ్యాయలో "ఉపాధ్యాయిని లేకుండా 14 నెలల జీతం స్వాహా" అన్న శీర్షిక క్రింద పై మేనేజర్ చేసిన అక్రమాలను ప్రకటిస్తూ ఉపాధ్యాయులకు రక్షణ కల్పించ వలసిందిగా లేఖద్వారా అధికారుల్ని కోరటం జరిగింది.

